# పెద్దకథ ప్రారంభం!




## గురుద్యోగాంబోధ

వేళ్లపల్లి వెంకటలక్ష్మీనారాయణ

పెరిగిపోయిన ఫైళ్ళు, విరిగిపోతున్న కుర్చీలు, అరిగిపోయిన పెన్సిళ్ళు యిలా ఎన్నో వస్తువులు అది ఒక ఆఫీసు అన్నదానికి సాక్ష్యం యిస్తున్నయ్ 'వీటన్నిటికీ సొంతదారులం, దారులు తెలియని వాళ్లం మేం' అంటున్నట్టు ఒకళ్లమీదొకళ్లు కూర్చున్నట్టు కూర్చున్న గుమాస్తాల వీళ్ల కొంచెం దూరంలో మధ్యే చిన్న అడ్డు పెట్టుకొని ఒక్కడూ గా కూర్చున్నాడో వ్యక్తి టేబిలు మీద రెండో మూడో ఫైళున్నయ్ అంతకుమించి లేవు కానీ అతగాడిబుర్రలోమాత్రం బోల్డు పెద్దవున్న యితగాడో గురుద్యోగి నెలకా అయిదా రొందలొస్తయ్ కానీ ఆ వచ్చేదాని కయిదింతలు పని; అంతకంటె ఎక్కువ బాధ్యత

అతగాడి పక్కనేవున్న 'ఫోన్' మోగింది యీ పిలుపు గురుద్యోగి పైనుండే గురుద్యోగి దగ్గర్నుంచొచ్చింది యీ గురుద్యోగి ఏదో ఫోన్లో చెపుతున్నాడు ఆ పై వాడికి యితగాడి మొహంలో రంగులు మారినయ్ కొంచెం ఎర్రబడింది, మరి కొంచెం నావిందికూడాను ఆ పైగురుద్యోగి ఫోన్లో మొహంవాచేటట్లు చివాట్లు పెట్టాడు

ఆ పై వాడెప్పుడూ అంతే అందుకో యిందుకో ఫోన్చేస్తాడు గురుద్యోగి ఫోనందుకుని అన్నీ వేళాకప్పిపినా వినిపించుకోకుండా పిసుక్కుంటాడు కాస్సేపు కసురుకుంటాడు కూడాను అసలు ఫోన్లో మాట్లాడే మొదటిమాటె విసురుగా మొదలెడ్తాడు అందుకే గురుద్యోగి ఫోన్తీసుకుంటూనే రుమాల్తీస్తాడు జేబులోంచి పెరుకునేందుకూ, చెమట తుడుచుకునేందుకు పనికొస్తుందని

'మనం గవర్నమెంటు సొమ్ము తింటున్నాం అందుకని ఏవి జాగర్తగా చెయ్యటం నా కలవాటు' అంటాడు, అది నీ కలవాట్లేదనే అర్థంలో.


'యస్ సర్' అంటాడు గుమాస్తా మనస్సులో మాత్రం 'మువ్వ గవర్న మెంటు సొమ్ము తింటావేం ఖర్మ మింగుతున్నావ్, అంతేగాదు యిట్ల ప్రజల సొమ్ము కూడా మింగుతున్నావ్' అనుకుంటాడు మిగతా గుమాస్తాల్తో పోల్చి చూస్తే యీ గుమాస్తాయే ఎక్కువగా పన్చేస్తూ వుంటాడు చేయిస్తూ వుంటాడు యితగాడు రెప్ప వాల్చకుండా పన్చేస్తాడు మిగతావాళ్ళు తలుపుకి బోల్టు పెట్టి, కళ్ళజోడు డ్రాయర్లో పెట్టి, కాళ్ళు టేబిలుమీద పెట్టి మూడింటిదాక నిద్దరోయి, అప్పుడు లేచి అరాళ వెళ్ళాల్సిన కాగితాలమీద సంతకాలు గీసి, వాట్నవతల గిరాటేసి కొంత చికాకు పోతారు కాని ఈ గుమాస్తా మాత్రం అప్పి ప్పయంగా చూసుకుంటూ, కిందున్న చిరుద్యోగులు చిరునవ్వుతో పలకరిస్తూ మందిగా పన్చేయించుకొస్తున్నాడు యితగాడ్తో వచ్చిన చిక్కల్లా పక్క టేబిల్ మీద ట్పెంచే యింగాడికి తన దోవన తను పోవటం అలవాటు చదువుకునే రోజుల్లో రోడ్డు పక్కన స్పేస్‌గా ఓ దోవేసుకుని దానిమీద నడిచేవాళ్ళు ఇప్పుడు ఆఫీసులో కొచ్చాక్కూడా అదే ఎన్నేస్తున్నాడు తన సెక్షన్ ఏది చూసుకోటం, అది చేసుకోటం, పైకెళ్ళాల్సిన కాగితాల రంగుమారక పూర్వమే ఏ రోజుకా రోజు పైకి పంపించేస్తూంటాడు అయినా పై ఆఫీసరు 'దసరురు' లాడ్తాడు ఏదో సంపాయిస్తున్నట్టు 'మీ సెక్షన్ కొంచెం యింప్రూవ్ చెయ్యాలి' అంటాడెప్పుడూ మిగతా సెక్షన్లలో యింతవరకూ ఇండి యీ రిపబ్లిక్ అయిన తర్వాతొచ్చిన కాగితాల్లో ఫైళ్ళదా ఆఫీసర్లు వాళ్ళిప్పటికీ 'మొన్ననేగా మనకి స్వతంత్రం వచ్చింది స్వతంత్రం వచ్చిన రద్దీలో మా సెక్షనుకి బోల్డు కరస్పాండెన్సొచ్చి పడింది అదింకా వదల్లేదు అంటారు ఆ సెక్షన్లో వున్న ఓ గుమాస్తా మొన్న ఎన్నికలప్పుడో నాయకుడి మీటింగుకెళ్ళొచ్చాక ఆ నాయకుడు అరవై నిమిషాల వుపన్యాసంలోనూ ఒక దెబ్బ కొట్టి— 'స్వాతంత్ర్యం వచ్చి యిరవై ఏళ్ళవుతోంది మనం ఏం సాధించాం అని గనక ప్రశ్న వేసుకుంటే సమాధానంగా వచ్చేది బీహార్లో కరువు మాత్రమే అరకొ మనం ఏం సాధించలేదని ఋజువై పోతోంది కాబట్టి యీ అమూల్యమైన ' అంటూ మాట్లాడాడు

'ఏవండీ! నిజంగానా?' అన్నాట్ట యీ గుమాస్తా పక్కవాణ్ణి కుదుపుతూ

'వీళ్ళ మొహం అండీ ప్రతివాడికి యిదో అలవాటు 'మనం యింత కాలం ఏం చేస్తున్నాం? భోంచేస్తున్నాం అందుకే తిండిగింజలు నిండుకున్నయ్' యిట్లా అంటం సరదా ఏం చేశావో చెయ్యొస్తుంది రేపు మా మీటింగుకి రండి మనం ఏం సాధించక పోవటం ఏమిటండీ? మనం ఏం సాధించలేదు చెప్పండి కావాలిస్తే నాగార్జున సాగర్ తీసుకోండి, ఉక్కు కర్మాగారాల్ని తీసుకోండి, అందులో ఉక్కు మనుషుల్లా వున్న కార్మికుల్ని తీసుకోండి లేదా మరింకేదైనా మంచిది తీసుకోండి యివన్నీ మనం సాధించినవి కావుటండీ యిక ఏతే,' అంటూ చెప్పుకుపోతున్నాడా నేటి పౌరుడు భావినాయకుడు యితగాడు 'అవి తీసుకోండి, యివి తీసుకోండి' అని చివరికి 'మాకే ఓటేసుకోండి' అంటాడు అట్టా చెప్పుకుపోతున్న అతగాణ్ణాపి

'అది కాదు నాయకుడుగారూ మనకి స్వతంత్రం వచ్చి యిరవయ్యేళ్ళయిందా? మరి మా ఆఫీసులో మేం యింకా 'విత్ రిఫరెన్సు యువర్ లెటర్ డేటెడ్ 1947' అనే రాస్తున్నాం అందుకని మాకేం తెలియటల్లేదు' అన్నాడు గుమాస్తా

'పోనీ మీరొచ్చిన యీ సంగతి తీసుకోండి. యిట్లా మెల్లగా వేసుకొచ్చేసుకోవటం ఓ పెద్ద ఘనకార్యం కాదూ? తెల్లవాడుండగా యిలా మెల్లగా ఎసులేసుకునే స్వతంత్రం వుండేదా మనకి?...' అంటూ చెపుతున్నతన్ని వదిలించుకుని తన స్నేహితుల్తో 'మనకి స్వతంత్రం వచ్చి యిరవయేళ్ళయిందన్న సంగతి చెప్పటానికి బయల్దేరాడు చిరుద్యోగి



అలాంటి సెక్షన్ల కాదిపత్యం వహించిన గుమాస్తాల్నేమీ అనేవాడు కాదు పై ఆఫీసరు గుమాస్తా సెక్షన్నే దృష్టిలో పెట్టుకుని యితగాణ్ణి తిట్టేవాడు. పక్క సెక్షన్ల గుమాస్తాల్లో చంచయ్యనే వాడొకడున్నాడు చంచయ్య లంచాలు మింగుతాడు కొన్నాళ్ళ క్రితం వరకూ ఆ సంగతి పుకారుగానే వుండిపోయింది యీ పుకారేమిటో తెల్సుకుందామని పై ఆఫీసు నుంచొక పెద్దాఫీసరొచ్చా డొకసారి అతగాడికి తెల్సున్నోకతన్ని చంచయ్య దగ్గరికి పంపి అతగాడ్చేత 'అయ్యా! చంచయ్యగారూ! నా అప్లికేషన్ సంగతేమిటి? అదెక్కడుంది? ఎట్లా వుంది? ఎన్నేళ్ళయిందో గదా నేను దాన్ని చూసి యిన్నేళ్ళ నుంచీ దాని మొహం చూశారా మీరు? దాన్సంగతేమిటి? ఎన్నాళ్ళలో పంపిస్తారు?' అని అడిగించాడు. చంచయ్య విలాసంగా నవ్వి—

'నువ్వన్న దేమిటి' 'ఎన్నాళ్ళనా?'

'ఎన్నేళ్ళనా' అన్నాడు ఆ వచ్చినతను

'ఎన్నేళ్ళేమిటండీ? యిప్పటికే ఎన్నేళ్ళయింది' అన్నాడు ఏడుస్తూ అతగాడేడుస్తుంటే చంచయ్య నవ్వి—

'భలేవాడివేలే! ఎన్నాళ్ళంటున్నావా?' యిదేమన్నా రోజుల్లో అయ్యేపనా? వాటి బాజా దుంపటానికే కొన్ని నెల్లు పడుతుంది ఈ రోజుల్లో రోజుల్లో అవుతయ్యా పన్లు చూద్దాం'అని మెల్లగా లంచం పుచ్చుకునే చేతిని ముందుకు చాచి 'ఏది? అదేది?' అన్నాడు ఆ వచ్చినతను

'అయ్యా దాన్ని ఆ అప్లికేషన్ని అయిదేళ్ళ క్రితమే పంపించానండి' అన్నాడు చంచయ్య మటుమటలాడుతూ 'నువ్వీ సంగతే అయిదేళ్ళనించీ చెపుతున్నావ్ అందుకనే నీపనట్లా లగాడింది ఆ కాగితం నానాటికి అడుక్కిపోతోంది అక్కడ వుక్కిరిబిక్కిరై అసలు అయిపు లేకుండా పోయినా పోవచ్చు దాన్ని అయిదు

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL 327 TEL

# గురుద్యోగ పర్వం

కాళ్ళు తొక్కిపెడుతున్నయ్ వాటిల్లో రెండుబూట్సుకాళ్ళు, మూడుచెప్పులకాళ్ళు వున్నయ్ నువ్వే చెప్పు? నువ్వు చేతు లూగించుకుంటూ, జేబులో చెయ్యిపెట్ట కుండా పన్చేయించుకోవాలంటె ఎట్లా? నీకూ నాకూ నేస్తంవుంది కాబట్టి నా బాటుకొల చెప్తొన్నాననుకో, కానీ మిగతా కాళ్ళ సంగతేవిటి? వాళ్ళ సంగతవ్వొ చూడొద్దూ? ఊరికే చెయ్యాలంటే కొన్నిలక్షల ఫైళ్ళున్నయ్ అవన్నీ వొదిలేసి నీదెట్లా చూసేది? నీకో సంగతి చెప్తాను మనిద్దరి మధ్యే వుంచు ఈ ఆఫీసులో ఈ ఆఫీసులో ఏవిటి, ప్రతి ఆఫీసులోనూ జరుగుతుంది ప్రతివాడూ తనకొచ్చిన పనికి పోడు కాని పనంటే ఏవిటో తెల్సా? కానీ రానిపనల్లా కాసిపడే కాస్ అన్నా రాకపోతే ఆ పనికాదు అతె తెల్సిందా? ఊఁ ఏది? ఛెట్ట?' అన్నాడు చంచయ్య మళ్ళీ ఆ వచ్చినతనికి జ్ఞానోదయం అయిపోయింది అది వాయిలోగా


'అయ్యా! అదా దానర్థం 'ఛేది'' అంటే అర్థం అర్థంకాని ఉద్యోగంలోకా యింతకాలం యీ పరమార్థం తెలుసుకో లేక పోయానుగదా! ఎంత సెట్టు మూకేవి ఇప్పుడు తెచుకొలేదు ఏదో ముట్టచెపుతాను పట్టుకోండి' అంటూ అతగాడ్చేతిలో నోట్లకట్ట పెట్టాడు చంచయ్య మొహం కొంచెం విప్పారి మరి కొంచెం వ్యాకోచించింది సంకోచించకుండా ఆ కట్ట లెక్కేట్టుకుంటుంటె అప్పైనుంచొచ్చిన ఆఫీసరు పక్కగావచ్చి చేతిలోవున్న కెమెరా 'క్లిక్' అనిపించాడు గుట్టు బట్టబయలయింది దాన్ని పట్టుకున్నారని పసిగట్టిన చంచయ్య నోట్లన్నీ నోట్లో పెట్టుకుని గుటుక్కున మింగాడు ఆ వచ్చినాఫీసరు చంచయ్యని పట్టుకుని గవర్నమెంటాస్పత్రికి లాక్కెళ్ళి 'లంచం మింగాడు ఆపరేషన్ చెయ్యమ'ని చెయించాడు. ఆ కేసులోంచెట్లాగో బయట పడ్డాడు చంచయ్య అప్పట్నించి చంచయ్య లంచాలు మింగుతాడనందరికీ తెల్సింది యిందు కతగాడు విచారించాల్సింది పోయి సంతోషపడ్డాడు పైగా 'ఇంతవరకూ వచ్చిన





ప్రతివాడిని 'డబ్బు తెచ్చావా?' అని అడగాల్సొచ్చేది అవానింపి అట్టా అడగక్కర్లేదు ఈ కేసుతో ఆ సంగతి అందరికీ తెల్సిపోయింది డబ్బు సంగతి అడగాల్సిన బాధ, బాధ్యత నేను తీసుకో అక్కర్లేదు దబుల్తెచ్చుకోవటవేనావని. 'ఏం జరిగినా మన మంచికే' అంటా రందుకేగావట్లు' అని చంచయ్య సంతోషించాడు కాని అప్పట్నించి చంచయ్య లంచం ఎక్కట విధానంలో ఓ కొత్త పద్ధతి ప్రవేశపెట్టాడు ఇప్పుడు 'క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్' కావాల్ట అందుకని టేబిలు క్లీనుగా వుంచుకుని యిచ్చిపుచ్చుకోవటాలు టేబిలుమీద కాకుండా టేబిలు కింద జరిగేందుకు వీలుగా చిన్న సొరుగు చెయించాడు ఎవరన్నా ఏకాగ్రతావ్సే వెతుక్కుంటూ వచ్చినప్పుడు యీ సొరుగుని వాడి జేబుదగ్గర కెళ్ళాగా తోసేవాడు ఆ వచ్చినవాడు ఇచ్చుకోవాలనుకున్న డబ్బుని కవర్లో పెట్టి దాంటో వడేసేవాడు అప్పుడు దాన్ని తనముందుకి లాక్కుని లెక్కెట్టుకుని సరిపోతే—

'సరే పోతే మీ పనొకటి కాలేదన్నారు గదూ? రేపు రండి' అంటాడు తక్కువయితే—

'ఏవిటోనండి ఇప్పుడు బోల్డు పనొత్తిడిగా వుంది రెండు మూణ్ణెల్ల తర్వాత రండి' అంటాడు దాంతో ఆ వచ్చినతను 'అయ్య బాబోయ్..



వేసవి
కాలములో
చర్మ
బాధలను పొందకుండుటకు
!




సల్ఫర్
టాయిలెట్ సోపు
మొటిమలు, చెమట పొక్కులు, స్వల్పమైన యితర చర్మ బాధలను పోగొట్టి సుఖము నిచ్చును
BENGAL CHEMICAL
CALCUTTA-BOMBAY-KANPUR

చెంచయ్యగారూ! అట్లా అనకండి రెండు మూళ్ళు కాదు రెండ్రోజుల్లో కావాలి అని యింకో కవరు సొరుగులో పడేస్తాడు'

యిట్లా టేబిలుకింద 'హుండీ' కట్టి ప్రతిరోజు సాయంకాలం లెక్కపెట్టి, రొంట్లో కొంత వేరెపెట్టి మిగతాది పట్టుకుని పై ఆఫీసర్దగ్గర కెళ్ళి—

'అయ్యా యిది యీ రోజు భక్షించింది 'రక్షణ నిధికి' అంటె మన రహస్యాన్ని రక్షించేందుకు చిరుద్యోగులకిచ్చింది —పైన యిది యివాళ్టికి తమ కిచ్చుకునే దక్షిణ' అంటూ అటూ యిటూ చూసి టేబిలుమీదున్న ఒక ఫైల్లో పెడ్తాడు పై ఆఫీసరు డబ్బుని టేబిలుమీద పెట్టంగానే ముట్టుకోడు యిచ్చిన వాడెగ్గడా దాన్సంగతి చూడ్డు దాన్సంగతి చూడకపోవటమే కాకుండా దాన్సంగతేమీ పట్టనట్టు, పట్టినా ముట్టుకోనట్టు పేపర్లో చూస్తూ

'యిక్కడెక్కడో బాంకుని దోచేసుకున్నార్ట చూశారా?' అంటాడు యిట్టా పట్టించుకోనట్టు కూర్చుని అతగాడటు బయట కెళ్ళంగానే ఫైలుతీసి నోట్ని లెక్కెట్టుకుని మడుచుకుని మొహం మొచ్చుకుంటాడు

'ఏవిటలా చేశావ్' అంటాడు మర్నాడతగాణ్ణి పిల్చి

'ఏం చేసేది? ఏవిటో యిస్తానికి వస్తున్నారు మరెను అందులో ఎలక్షన్లొస్తున్నయ్ కదా? మరి మండిపడ్తున్నారు, మాల్నిలా ఎండకడ్తున్నారు యీ ఎలక్షన్ల సీజన్లో యింతేనండి పెద్దగాళ్ళేవ్ మనమేదో యీ పన్లన్నీ పూరికె చేస్తానికి కూర్చున్నట్టు చూస్తారు' అంటాడు కానీ ఆ పై ఆఫీసరు విసుక్కోటం మానడు

'ఏవిటో? ఏదేమీ నాకు నచ్చలేదు యింకొంచెం జాగ్రత్తచేసి పట్టుకోండి కట్టుకోక చస్తారా? ఎంత ఎలక్షన్ల సీజనయినా కలెక్షన్లు యింత అధ్వాన్నమా?' అని పంపించేవాడు ఆ పై ఆఫీసరుకి 'దాహం' జాస్తి చిన్నప్పుడు మంచి నీళ్ళు తెగతాగేవాడు యిప్పుడు పచ్చ నోట్లుకూడా అట్లానే లాగుతాడు యీ పైకొచ్చేముందు కింద సెక్షన్లన్నింటిలోనూ పనిచేశాడు ఏ సెక్షన్లో ఎంత మందిని పట్టుకోవచ్చు, ఎంత రాబట్టుకోవచ్చో అతగాడికి కంఠతా వొచ్చు


'ఫలానా సెక్షన్లోకి అతగాడొచ్చాడా? అదృష్టవంతుడు బాగా రాలే సెక్షనే అది' అంటాడు అందుకే తన కిందున్న సెక్షన్లన్నిటిలోనూ తనకు పాటివాళ్ళనీ, తనలాటివాళ్ళనీ, తనకు వాటా యిచ్చెవాళ్ళనీ వేసుకున్నాడు వీళ్ళందర్నీ విడివిడిగా వారానికోసారి కల్సుకుని ఆ సెక్షన్ల యొక్క డబ్బు రాబట్టే పొటెన్షియాలిటీ గురించి, అవెంత వెనకబడున్నదీ మొదలైన సంగతులన్నీ చెప్పేవాడు మరో రెండువారాల్లో బాగుపడాలనేవాడు కానీ యీ గురుద్యోగిని సెక్షనుకి పై వాళ్ళు పంపించారు గురుద్యోగి పద్ధతేదీ యితగాడికి నచ్చలేదు యిలాటి చిక్కులొచ్చి తనకి డబ్బులేమీ చిక్కవనే అనుమానంతో గురుద్యోగితో మొదట్లోనే యిలా అన్నాడు

'మీకీ ఆఫీసులో వున్న ఆఫీసర్లందరం పూర్తి సహకారం యిస్తాం మీరు కూడా అలానే చెయ్యండి' యిలా అని షేక్ హాండిచ్చి 'మనం యిలా చేతులిచ్చి పుచ్చుకోవటాలు చాలాసార్లు చేద్దాం' అన్నాడు మళ్లీ యిట్లా అన్నాడు

'పనిలో ఏదన్నా సహాయం కావాలంటె ఫలానా చెంచయ్యగార్దగ్గర కెళ్ళండి లేదా లోకేశ్వర్రావుగార్దగ్గరి కెళ్ళండి'

లోకేశ్వర్రావిదే ఆఫీసులో యింకో సెక్షనుకు ఆఫీసరు లోకేశ్వర్రావు లోకం తిరిగినవాడు, లోకజ్ఞానం బోల్డుంది కార్యసాధన ముఖ్యలక్షణం ఘన కార్యాలుకూడా సాధించాడు ప్రపంచ పరిస్థితులు చిన్నప్పుడే అవగాహం చేసుకున్నాడు చిన్నప్పుడు యింటర్మీడియట్ చదివి రెండు తడవలు తప్పాడు రెండోతడవ తప్పటంతో తండ్రి చింత బెత్తం పుచ్చుకున్నాడు దాంతో లోకేశ్వర్రావు వూరొదిలిపెట్టి లోకంమీద పడ్డాడు యితగాడు తిరగనిచోట్లేదు రెండేళ్ళు తిరిగాడు యీ రెండేళ్లలో యితగాడి తండ్రి రెండుమూడ్సార్లు పేపర్లలో ప్రకటనల్చేశాడు

'నాయనా లోకం! లోకం మంచిదికాదు. మీ అమ్మ శోకంలో వుంది నువ్వెక్కడున్నావు? ఎక్కడున్నాసరే వెంటనే వచ్చెయ్యి. నువ్వు పరీక్ష పేసవ్వనక్కర్లేదు అసలు పరీక్షకే వెళ్ళనక్కర్లేదు పరీక్ష పేసయి మి అన్నయ్యేంచేస్తున్నాడు గనక? వాడూ వూరూర వుద్యోగాలకోసం తిరుగుతున్నాడు యిద్దరూ వూళ్ళమీదుంటె ఎట్లా? నువ్వొచ్చెయ్యి యింకోసంగతి చింత బెత్తం ఎప్పుడో పారేశాను చింతచెట్టు కూడా కొట్టించేశాను' అని ప్రకటనల్చేసినా లోకేశ్వర్రావు రాలేదు యీ రెండేళ్లల్లో ఎంతో మందిని చూశాడు వాళ్లల్లో ఓ పెద్ద బిజినెస్ మెన్ని పట్టుకున్నాడు ఏవో స్టేషన్లలో రెండు మూడ్తడవలతగాడి పెట్టె బెడ్డింగు మోశాడు



మూడో తడవా వచ్చేసినప్పుడు ఆ బిజినెస్‌మన్ గుర్తుపట్టి 'నా కింత పూర్వం కూడా నువ్వెక్కడో కనిపించావ్ కదూ?' అని అన్ని విషయాలు అడిగి మొదటిగా క్లర్కుగా చేర్చుకుని రెండేళ్ల తర్వాత అతగాడి మద్రాసు బ్రాంచికి యితగాణ్ని మేనేజరు చేశాడు కొన్నాళ్లకా బిజినెస్‌మన్ చచ్చిపోటంతో ఆ బిజినెస్ దివాలా తీసింది యీలోపలే లోకేశ్వర్రావు బి ఎ అయిందనిపించి ఓ గవర్నమెంటాఫీసులో చేరాడు లోకం జ్ఞానం వున్న లోకేశ్వర్రావు యీ ఆఫీసులో చేరి ఎంతటి వాణ్ణయినా యిట్టే ఆకట్టుకునేవాడు పై ఆఫీసర్లు కొందరు విదిలించుకునేవాళ్లు అయినా యితగాడు జిడ్డులా వదిలేవాడుకాదు అక్కణ్నించి కదిలేవాడుకాదు కొన్నాళ్లకా ఆఫీసర్లే యితగాణ్ని 'నీకు కార్యదీక్షుంది లక్షణంగా పైకొస్తావ్' అని మెచ్చుకొని యితగాడ్దగ్గర వుచ్చుకునేవాళ్లు ఇలా విదిలించుకున్నా వదలకపోవటం యితగాడికి చిన్నప్పణ్నించే అలవాటు ఇతగాడికో వేలు విడిచిన మేనమావుండేవాడు అతగాణ్ని లోకంలో వంటరివాణ్ణిచేసి అతగాడి పెళ్లాం వెళ్లిపోయింది లోకేశ్వర్రావతగాడ్దగ్గిరికెళ్లి 'వేసున్నాగా' అనే వాట్ట చిన్నప్పుడే. వేలువిడిచిన మేనమామ వేలుచ్చుకుని తిరిగేవాట్ట ఆ మేనమామ వేలు వదలించుకుని పోయేవాట్ట అయినా యితగాడతగాడివేలు విడిచి పెట్టలేదు చివరికావేలు విడిచిన మేనమామ కొన్ని వేలితగాడిపేర రాసి యితగాడివేళ్లు, చేతులు పట్టుకుని విడవకుండా చచ్చిపోయాడు యితగాణ్నెవరయినా కసిరికొట్టినా, విసిరికొట్టినా కూడా. వాళ్ల వంటిపెట్టుకునే తిరిగేవాడు

'తల్లో నాలికలా వుంటాడు' అని అనేవాళ్లు పైవాళ్లంతా తల్లో నాలికలా వున్నాడో లేదోగాని వాళ్ల చెవిలో మాత్రం ఎప్పుడూ నాలికుంచేవాడు వాళ్లమీద, వీళ్లమీదనాలుగుచెప్పేవాడు 'తనాఫీసర్లకి దగ్గరగా రావాలంటే తన్దగ్గిరగా వస్తే సరిపోదు మిగతావాళ్లని దూరం చెయ్యాలి' అన్నదే అతగాడి సిద్ధాంతం పై వాళ్లని ఏపుగా మేపుతాడు అంతకంత కిందవాళ్ల దగ్గర్నుంచి లాగుతాడు అలా లాగటంలో లోకేశ్వర్రావుకో స్పెషల్ పద్ధతుంది నెల

# గురుద్యోగ పర్వం

కోసారి ఏదో వ్రతం వుందని అందర్నీ పిలుస్తాడు ముఖ్యంగా కిందున్న వాళ్లని పేరు పేర్నా పిలుస్తాడు తప్పకుండా రావాలంటాడు ఓ చిన్న ఆహ్వానపత్రిక ఆఫీసులో టైపు చేయిస్తాడు దానికింద 'ప్రజెంట్సేవీ తీసుకురావద్ద'ని ఎర్రక్షరాల్తో టైపు చేయిస్తాడు ఆ ఎర్రక్షరాల ప్రకారంచేస్తే లోకేశ్వర్రావు కళ్లెర్రబడ్తయ్యని ఆఫీసులో అందరికీ తెల్సు అలా రాయటంలో వుద్దేశ్యం ప్రజెంట్లు తప్పకుండా తెమ్మనమని చెప్పటమే. కొన్నాళ్ల క్రితం యిలాంటాహ్వానం కిందున్న ఓ చిరుద్యోగికొచ్చింది చిరుద్యోగి చిన్నవాడు కాలేజీలోంచి బయటకొచ్చాడప్పుడే ప్రపంచంలోని మనుష్యులందరూ కాలేజీ లెక్చెరర్లమాదిరి అమాయకులనే అతగాడుద్దేశ్యం ఒక మాట కొకర్థమే వుంటుందని అతగాడి నమ్మకం

'వేదవాయ్ ప్రతీమాటకీ నానా అర్థాలుంటయ్. అని అప్పచెప్పు' అని వ్యాకరణం చెప్పేటప్పుడు తెలుగుమాష్టారెన్నిసార్లు చెప్పినా యితగాడికి తెల్సేది కాదు అందుకనే ఆహ్వానంలోవున్న ఎర్రక్షరాలు ఏభై తడవలచదువుకుని ఎర్ర సిరాతో అండర్‌లైన్ చేసుకున్నాడు యితగాడిలా అండర్లయిన్చేసుకుంటుంటె తోటి చిరుద్యోగి చూసి 'నాయనా చిన్నబ్బాయ్! ప్రతి విషయం 'ఫేస్‌వేల్యూ'లో తీసుకోగూడదు 'కేస్ వేల్యూ' అని యింకోటుంది ప్రతికేసులోనూ దానర్థం వకటే కాదు మారుతుంది యీ లోకేశ్వర్రావు కేసులో మరీను' అన్నాడు అయినా చిరుద్యోగికదేం అర్థం కాలేదు చేతు లూపుకుంటూ ఆ వ్రతానికి లోకేశ్వర్రావింటి కెళ్లాడు లోకేశ్వర్రావు పెళ్లాంతో సహా పీటలమీద కూర్చున్నాడు ఓ కన్ను వాకిలివేపు, అందులోంచొచ్చే మనుష్యులవేపూ వుంచి యింకో కన్ను వాళ్ల చేతులవేపూ వుంచాడు వ్రతం వేపు వొక్క కన్ను కూడా వుంచలేదు చేతులు మాత్రం అక్కడుంచాడు ఆ చేతులు పట్టుకుని పురోహితుడే అన్నీ చేసుకుంటున్నాడు వ్రతం పూర్తయ్యి చదివింపుల సమయం వచ్చింది అదొచ్చే



ముందే ఎందరు పనుందని వెళ్లిపోతుంటే లోకేశ్వర్రావు కోప్పడి 'కూర్చోండయ్యా. యిచ్చుకోకుండను, ప్రసాదం పుచ్చుకోకుండాను ఎక్కడికి పోతారు' అన్నాడు నవ్వుతూ 'చదివింపులు' లని వ్రతం చేసే ఆయన పెద్దపెట్టున అరిచాడు. యితగాడు మంత్రాలన్నీ 'వుసూరు' మంటూ చదివి 'చదివింపులు' అన్నప్పుడె మాత్రం విసుగ్గా అంటాడు యీ అరుపులని కొత్తగా వచ్చిన చిరుద్యోగికి చెయి చెమటలు పట్టినయ్ వచ్చిన వాళ్లంతా తెచ్చుకున్న పొట్లాలు విప్పి యిచ్చుకుంటున్నారు పురోహితుడు యిచ్చే వాళ్ల పేర్లు బిగ్గరగా చదువుతుంటే లోకేశ్వర్రావు ఎప్పుడే వున్న పొట్టి చేతుల చొక్కా పెద్దమనిషి వాళ్లపేర్లూ, వాళ్లిచ్చినవీ షోక్కుగా హిందులో రాసుకుంటున్నాడు పొట్టిచేతుల పెద్దమనిషి లోకేశ్వర్రావాఫీసులో ప్యూనో యితగాణ్ని పని కెప్పుడూ వినియోగించుకుంటాడు లోకేశ్వర్రావు

'యిలా రాసుకుని మళ్లీ వాళ్లిళ్లల్లో కార్యాలొస్తే యింతకింత తిర్గదుద్దటంకి. అందుకని గుర్తుకోసం రాసుకోవటం' అంటాడు లోకేశ్వర్రావు కానీ అదెందుకు రాస్తాడో లోకేశ్వర్రావుకీ, ఆఫీసులో అందరికీ తెల్సు ఆ లిస్టులో పేరు లేకపోతే ఏం జరుగుతుందో పేర్లేని వాడికే తెలుస్తుంది

అందరూ అలా చదివిస్తుంటె కొత్త చిరుద్యోగి చెమటలు తుడ్చుకుంటూ కూర్చున్నాడు. చదివింపులన్నీ అయ్యాక

(శ్రీత ప్రసాదం పెట్టేస్తూ లోకేశ్వర్రావు చిరుద్యోగి దగ్గరికొచ్చి 'నువ్వు మొన్ననే కొత్తగా చేరావు కదూ?' అన్నాడు పరామర్శిస్తున్నాడనుకొని చిరుద్యోగి 'అవునండీ' అన్నాడతి వినయంగా

'మరి తొందరగా అన్నీ నేర్చుకో' అని వెళ్ళిపోయాడు లోకేశ్వర్రావు తోటి చిరుద్యోగొచ్చి 'అన్ని నేర్చుకోమంటున్నాడు. విన్నావా? తొందరగా నేర్చుకోమంటున్నాడు అంటె మళ్ళీ వొచ్చే వ్రతం లోపలన్న మాట! తెల్సిందా' అని నవ్వాడు అతగాడెందుకన్నాడో యితగాడెందుకు నవ్వాడో చిరుద్యోగి కర్థం కాలేదు

మర్రోజాఫీసులో కొత్త చిరుద్యోగిని లోకేశ్వర్రావు పిల్చి 'నువ్వు కిందటి వారం వచ్చిన కాగితం సంగతి చూస్తున్నావ్‌టగా ఎందుకంత తొందరగా చూస్తున్నావ్? ఏవన్నా యింటరెస్టెడ్ కేసా?' అన్నాడు

'అప్పుడే వారం అయిందిగదా అని చూస్తున్నాను అయినా యిక్కడున్న కాగితాలన్నీ మనవ్వాలనివీ మనం చూడాల్సినవీ గదండీ' అన్నాడు చిరుద్యోగి

'ఎప్పుడేం చెయ్యాలో నా దగ్గర నువ్వు నేర్చుకో నువ్వు నాకు చెప్పక్కర్లేదు అదుగో క్రితం వచ్చిన కాగితాలు బోల్డున్నాయ్ ఏభై అయిదులో వచ్చిన కాగితాల్లో ఓ లెటరుంది 'దాని మీద ఏం ఏక్షన్ తీసుకున్నార'ని పై వాళ్ళడుగుతున్నారు ఆ లెటర్ తీసుకుని చూడు. దాంట్లో ఎక్కడన్నా కొంత మొత్తం రూపాయలు, అణాల్లో రాసుంటాడు ఆ ఎమౌంటుని నయాపైసాల్లో రాసి తిరిగి దరఖాస్తు పెట్టుకోమని ఓ లెటర్ రాయి' అని రాశాక పైవాళ్ళకి ఆ లెటర్ మీద తగిన చర్య తీసుకుంటున్నాం అని ఓ లెటర్ రాయి' అని అరిచాడు లోకేశ్వర్రావు


'యస్, సర్ కానీ నా దగ్గర 'నయాపైసల మారక పట్టీ' వుంది నేనే ఆ ఎమౌంటుని మారుస్తాను' అన్నాడు చిరుద్యోగి

లోకేశ్వర్రావు ఉగ్రుడయ్యాడు 'ఉద్ధరించావ్‌గానీ నా కెదుర్చెప్పక చెప్పినట్టు చెయ్యి అంతేకాదు మళ్ళీ వాడు నయాపైసాల్లో రాసి పంపిస్తే దాన్ని తిప్పి పంపించి ఆ 'నయా పైసల్లో' 'నయా' అన్నది కొట్టేసి మళ్ళీ పంపించమను యిప్పుడు 'నయా పైసల' నగాడ్డు, పైసలనాలి తెల్సా?' అన్నాడు లోకేశ్వర్రావు.

'యస్ సర్ కానీ 'నయా' అన్న సంగతి రాయకూడదని యీ లెటర్లోనే రాసేస్తాను' అంటున్న చిరుద్యోగిని కొట్టొచ్చేట్టు చూసి,

'నా కెదుర్చెప్పక చెప్పినట్టు చెయ్. 'ఫో' అని అరిచాడు లోకేశ్వర్రావు చిరుద్యోగి బయటకొచ్చాడు తోటి చిరుద్యోగొచ్చిలా అన్నాడు 'నాకు తెల్సినట్టు జరుగుతుందని మొన్న వ్రతానికి చేతులు జేబులో పెట్టుకొనొచ్చావ్ యిప్పుడ్చేతులు నెత్తిమీదెట్టుకో. నెలకోసారి లోకేశ్వర్రావు వ్రతం ఎందుకు చేస్తున్నాడు? భక్తి కోసవా? అదేం కాదు యిదో వ్యాపారం చదివింపులకొచ్చే వెండి సామానంతా వెండి కొట్లోకి పంపిస్తాడు యితగాడికి తెల్సిన ఓ వెండి కొట్టుందిలే వాడవి తీసుకుని లోకేశ్వర్రావుకి డబ్బులిస్తాడు ఓ రెండొందలు ఖర్చుపెట్టే ఓ ఆరొందలు లాభం మిగుల్చుకుంటాడు యిది యితగాడికొచ్చే పైరాబడి అంతేకాదు, దీంతో యితగాడి పలుకుబడి కూడా పెరుగుతోంది 'ఆహా! లోకేశ్వర్రావెంత భక్తుడు!' అని అంతా—మెచ్చుకోవటవే. కాబట్టి నువ్వు చేసిన యీ అపరాధానికి వచ్చే నెల్లో ఎడ్డీతో సహా చెల్లించుకో అప్పడ్దాకా అతగాడ్చేత చివాట్లు తప్పవ్ పన్చేస్తే చివాట్లు తప్పవ తియ్యనకోకు అట్నాడు

కల్యాణరావేం చేస్తున్నాడో? అతగాడు ఏణ్ణాళ్ళ క్రితమే పెళ్ళి చేసుకున్నాడు. యిపుడు పెళ్ళాన్ని కారొవెల వెళ్ళిచూడు; అతగాడి డ్రాయర్లో అతగాడి పెళ్ళాం ఫోటో ఉంటదోయ్ ఆ టేబిలుమీద పెట్టుకున్నాడే ఫైలు—దాంట్లో పెళ్ళాం రాసిన పుత్తరాలుంటయ్ పెళ్ళాన్ని పుట్టింటికి పంపించాడు రోజూ పుత్తరాలు చదువుకుంటూ గడుపుతున్నాడు రోజూ వచ్చే ఫైళ్ళన్నీ కింద పేరుస్తున్నాడు పెళ్ళాం కడుపుతో వుంటె ఎవడైనా గెడ్డం పెంచుతాడు కానీ యితగాడు ఫైళ్ళని పెంచుతున్నాడు 'కల్యాణ్రావ్? పోనీ నీ పెళ్ళాం పుట్టింటి కెళ్ళిందిగదా నువ్వు అత్తారింటికెళ్ళి ఆవిణ్ణి చూసొచ్చి యీ ఫైళ్ళ సంగతి చూడ్రాదూ?' అంటే ఆ పనీ చెయ్యడు దాని వెనకాలో కథుందిలే ఆ కథ కల్యాణ్రావుకి పెళ్ళయిన కొత్తలో జరిగింది ఓసారి పెళ్ళాన్ని చూసేందుకు కల్యాణ్రావు అత్తారింటికెళ్ళి ఓ రెండ్రోజులున్నాడు అప్పటికే అతగాడి పెళ్ళాం అత్తారింట్లో మూడ్రోజులకంటె వుండకూడదని 'అత్తారింట్లో మూణ్ణిద్దర్లు మించి చెయ్యకూడదు అందుకే పెళ్ళవ్వంగానె మూణ్ణిద్దర్లు చేయించి నాలుగోనాడు నాలుగిచ్చి పంపిస్తారు దానర్థం ఎప్పుడైనా సరే అత్తారింట్లో మూణ్ణిద్దర్లు మించి చెయ్యకూడ'దని స్నేహితుల్చెప్పారు అందుకని కల్యాణ్రావు లెక్కేసుకుంటూనే వున్నాడు. రెండ్రోజు



# గురుద్యోగ పర్వం

అయ్యాక 'యింకొక్కరోజే వుండేది' అన్నాడు పెళ్ళాంతో ఆమాటత్తగారు విని కత్తిపీట వంటింట్లోంచి పుచ్చుకొచ్చి—

'యింకో రోజేంటి? భలేవాడివేగానీ బయటికి పదు' అంది.

'అదేంటి? రెట్టిద్దర్లేగా చేసెంది. యింకో నిద్దరుంది' అని మొగుడూ పెళ్ళాం యిద్దరూ అన్నారు

'రెండు నిద్దర్లేంటి? నిన్న మధ్యాహ్నం భోంచేసి కుంభకర్ణుళ్లా పొయింకాలంవరకూ నిద్దరోయావుగా? దాంతో కలిపి మూడు నిద్దర్లయినయ్ యిహ నర్దుకో' అని పెట్టె, పన్నెండు పైసలూ తీసుకొచ్చి బయట పారేసింది' అని ఆగాడు తోటి చిరుద్యోగి

'అదేంటి? పన్నెండు పైసలెందుకు?' అన్నాడు చిరుద్యోగి

'పన్నెండు పైసలు పారేసిందంటే పన్నెండు పైసల్నీ బయట పారెయ్యలేదు ఆవిడ పన్నెండుపైసలు కాదుగందా ఒక్క పైసా కూడా పారెయ్యదు 'పెట్టె—పన్నెండుపైసలూ' అంటే ఏవిటంటే 'పెట్టె—బేడా' అన్న సామెతని మార్చానన్న మాట

వయాపైపోలొచ్చి ఎన్నేళ్ళయింది? యింకా 'పెట్టె—బేడా' అంటూ కూర్చుంటె నవ్వుతారని భయంకాదు నవ్వు రేమోనని అనుమానం అదీ కల్యాణరావు కథ అందుకని అత్తారింటికే పెళ్ళడు పెళ్ళానికి పురుడొచ్చి ఆవిడికక్కడికొచ్చేదాకా ఆ పళ్ళని కదిలించనని, వదిలించనని చెప్పేశాడు కానీ నెలనెలా లోకేశ్వరావింట్లో వ్రతానికెళ్ళి, హాజరేయించుకుని, ఓ వెండిగ్లాసు సమర్పించుకుంటాడు కాబట్టి నువ్వు చేసిన తప్పిప్పటికయినా తెల్సిందా' అన్నాడు

'ఊఁ' అన్నాడు చిరుద్యోగి, తప్పొప్పుకున్నానన్నాడు ఆ నెలరోజులు చివాట్లు తింటూ, లోకేశ్వరరావు చేసే వ్రతాన్ని గురించి కలలుకంటూ, ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తూ గడిపాడు చివరికెలాగయితేనేం పాప విముక్తి కలిగించే ఆ రోజొచ్చింది చిరుద్యోగావాడు శుభ్రంగా అభ్యంగనస్నానంచేసి, కొత్తబట్టలు కట్టుకుని ఓ వెండిగ్లాసు, ఓ వెండి అత్తరుబుడ్డి పట్టుకుని, అత్తరుబుడ్డిలో అత్తరు పోయించుకుని లోకేశ్వరావింటి కెళ్ళాడు చదివింపులప్పుడు వెండిగ్లాసు లోకేశ్వరరావు చేతిలో పెట్టి, అత్తరుబుడ్డీకూడా లోకేశ్వరరావందుకొబోతుంటె వెనక్కి లాక్కుని, దాంట్లో వున్న అత్తరతగాడిమీద చల్లాడు లోకేశ్వరరావు చల్లబడ్డాడు అత్తరు బుడ్డీ కూడా లోకేశ్వరరావు చేతిలో పెట్టాడు ప్రసాదం పెడ్తూ లోకేశ్వరరావ్ 'చిరుద్యోగీ! భోంచేసిపోగూడదూ?' అన్నాడు వికసించిన వదనంతో చిరుద్యోగి నమస్కారం పెట్టి ఈ ప్రసాదం చాలు మీ అనుగ్రహం కల్గింది! ఇదే పదివేలు అది చాలు యింకా నాకు భోజనమెందుకు? ఇవ్వాళింటికెళ్ళి కూడా భోంచెయ్యను, ఆకలిగా లేదు' అన్నాడు

.. అల్లా ఆ లోకేశ్వరావూ, చంచయ్య కిందివాళ్లని కొల్లగొట్టి పైవాడికి వెల్లగట్తూ వుంటారు

ఇలాంటి లోకేశ్వరావులూ, చంచయ్యలూ వున్న ఆ ఆఫీసులో నూటిగా పోయే గురుద్యోగంటె పై ఆఫీసరుకి పడదు అందుకే చీటికి మాటికి చీటీ రాసి పిలిపించో, ఫోన్లో పిల్చో మాటి మాటికీ చివాట్లు పెడ్తూవుంటాడు గురుద్యోగిది సున్నితమైన హృదయం ఒకళ్లచేత ఏవిధమైన సూచనలు చేయించుకునే మనస్తత్వంకాదు అందుకనే ఎప్పుడూ బాధపడ్తుంటాడు తనక్రిందున్న వుద్యోగుల మంచి చెడులు విచారిస్తాడు వాళ్ళకి చెడు జరిగితే విచారిస్తాడు ఇతగాడి మంచితనం కనిపెట్టి చిరుద్యోగులు కూడా తోకలు ఝాడించటం మొదలెట్టారు ఇంట్లో ఎవరికో జబ్బుగా వుందని పనెగ్గొట్టేపోయేవాళ్లు యింటికెళ్లి వాళ్ల పన్లు వాళ్లు చూసుకుంటుంటే ఆఫీసులో వాళ్ళ పని కూడా గురుద్యోగే చూసుకునేవాడు సెక్షన్ యిన్స్పెక్షన్ సమయం వచ్చేవేళ్టికి చిరుద్యోగులందరూ లీవు పెట్టేసేవాళ్లు ఆ పనన్నీ రాత్రింబగళ్లు కూర్చుని తనే చేసుకునేవాడు గురుద్యోగి ఇలా పైవాళ్ళకీ, కిందివాళ్ళకి మధ్య గురుద్యోగి నలిగిపోతున్నాడు

గురుద్యోగి ఆఫీసు వదిలి బయట కొచ్చి రిక్షా ఎక్కి కూర్చుని 'ఉస్సు' రన్నాడు ఆవేళ్టికే పైన వెడ్తున్న పరమేశ్వరుడ్తో పార్వతిలా అంది

'ఇతగాడు చూస్తానికి గురుద్యోగిలా వున్నాడు రిక్షాలో కూడా యెక్కాడు. అయినా యిలా నిట్టూర్పుస్తాడెం ఖర్మ'

'పార్వతీ! యిప్పటికే నీకు బోల్డుసార్లు చెప్పాను పెళ్ళాం ఎప్పుడూ మొగుడిపైనే ఆధారపడకూడదు భూలోకంలో పెళ్ళాలెట్లా వున్నారో చూశావుగా? అందుకని యితగాడి కథ నువ్వే కనుక్కో లేదా ఆ కొట్లో వున్న పత్రిక కొనుక్కో' అన్నాడు పరమేశ్వరుడు పార్వతితగాడి కథ పత్రిక కొనుక్కొని కనుక్కొంది.

'పాపం పోనీ యితగాడికి విముక్తి ఎప్పుడు?' అంది


పరమేశ్వరుడు నవ్వి 'అదిగో విముక్తి కలిగించేవాడు కాకాసుర వంశంలో పుట్టి, కొందర్ని పట్టుకుని, మరికొందర్ని కట్టుకుని, అందర్నీ కొట్టుకుతింటూ పెరిగి పెద్దవాడప్పుడో అయ్యాడు అతగాడికి బోల్డు యుక్తులెత్తుల్సు గురుద్యోగికి విముక్తి మార్గం చూపించాల్సింది అతగాడే పేరు ముక్తేశ్వరావ్' అని ఆగాడు పరమేశ్వరుడు

'పాపం గురుద్యోగి చాలా బాధ పడ్తున్నాడు గురుద్యోగిదగ్గరికి అతగాణ్ణి తొందరగా పంపిద్దురూ' అంది పార్వతి

'పార్వతీ! తొందరపడితే ఎట్లా? కాలం రావాలి కాలం రావటంనే కాకుండా కాలం అదృష్టంతో కల్సిరావాలి గురుద్యోగింకా కొంతకాలం బాధపడాలి అంచేకే ముక్తేశ్వరావ్ మూడో కథలో వస్తున్నాడు సరే, మనం యిహ వెడదామా?' అంటూ పరమేశ్వరుడు నడక వేగం హెచ్చించాడు

'అయ్యో ముక్తేశ్వరా వచ్చేది మూడో కథలోనా?. మరి రెండో కథ ఏవిటి?' అన్న పార్వతి మాటలు పరమేశ్వరుడికి వినిపించలేదు

(ఇంకా వుంది)




# గురుద్యోగపర్వం

వేళ్ళపల్లి వెంకటలక్ష్మీనారాయణ...

## 2

నిరుద్యోగి నంచీ అరుగుమీద పెట్టి పక్కనే వున్న కుర్చీమీద కూర్చున్నాడు. 'అన్నయ్యొచ్చాడు' అంటూ చెల్లెలు లోపలికి పరిగెత్తింది. ఆ అరుపు విన్న తల్లి తండ్రి చేటంత మొహాల్చేసుకుని బయట కొచ్చారు. నిరుద్యోగి మొహం చూడగానే వాటంతటవే ముడుచుకు పోయినయ్. 'మంచినీళ్ళ కావాలిట్రా' అంది తల్లి. 'వద్ద'ని తలాడించాడు. కానీ ఏం మాట్లాళ్లేదు. నిరుద్యోగికి మాట్లాట్టానికూడా మొహం చెల్లటల్లేదు.

'ఏవోయ్ ... యీ మాటు కూడా యింటర్వ్యూ తగలేసొచ్చావా?' అన్నాడు ముసలాయన. నిరుద్యోగి కాలి బొటనవ్రేలో వేలని ... దాకా చూస్తూ కూర్చున్నాడు. నిరుద్యోగి తండ్రికి కోపం జాస్తి – ఇంటర్వ్యూకి ఖర్చెట్టి వెళ్ళి వచ్చి నప్పుడల్లా తండ్రిచేత యిట్టా పడటం నిరుద్యోగి కలవాటే. అందుకనే ఏం మాట్లాడ్డు.

'ఎందుకలా అరుస్తారు? వాడుమాత్రం ఏం చేస్తాడు? చదివేప్పుడన్ని పరీక్షల్లో ఫస్టుగా పేసవ్వలేదూ? ...అసలీ ఉద్యోగం పరీక్షల్లో సిఫార్సులేని వాళ్ళందర్నీ తప్పించేస్తార్ట. ఆమధ్యోకాయన దీన్ని గురించి రాశాడు. మీరూ చదివారుగా... యింకేం ... వీణ్ణంటె ఎట్లా' అంది తల్లి.

'ఆ...చెప్పావ్లే ... అనల్నేను వీణ్ణి కాలేజీలో చేర్పించకుండా ఓ కొట్లొ పెట్టేస్తానంటె విన్నావ్? యీ పాటికా కొట్టుమీ దెంత డబ్బొచ్చేదో! 'కాదు, కాద'ని పై చదువులికి పైసాలన్నీ ఖర్చు పెట్టించావ్ ... యిప్పుడా పెట్టుబడిమీద వడ్డీకూడా రావటల్లేదు' అని నిప్పు తొక్కిన కోతిలా లేచాడు.

'యింకోమాటు యింటర్వ్యూ అవ్వేవు తాను.. యిప్పటికే చదువుకు పెట్టేనంత ఖర్చు నీ దరఖాస్తులకీ, యింటర్వ్యూలకీ పెట్టాను యిహ ఛస్తే పైసాయివ్వను...' అన్నాడు. యితగాడికి పైసాలంటె డబ్బు అని అర్థం. హైదరాబాదులో వుండేవాడు కొన్నాళ్ళు. అప్పణ్ణించి డబ్బు అని వాడే చోటల్లా పైసా అంటాడు. ఆ మధ్యెప్పుడో ఓ పెళ్ళి కెళ్ళి ఎవరో 'పెళ్ళికొడుకు తండ్రిగా రేడి?' అంటె ఏదో జోకేస్తున్నాననుకుని డబ్బులెక్కెట్టు కుంటున్నాడని చెప్పటానికి 'పైసా లెక్కెట్టు కుంటున్నాడేమో!' అని తన తెలివికి తనే నవ్వు కున్నాట్ట.

'పైసాలేఁవిటోయ్! మాయింటో పైసాలు కుక్కలుకూడా ముట్టవ్'అంటూ లేచాట్ట పెళ్ళికొడుకు తండ్రి. అయినా యిప్పటికి పైసాలంటూనే వుంటాడు... తండ్రి మళ్ళి మొదలెట్టాడు.

'అసలా బి.కాం అవ్వంగానే ఎం.కాం వొద్దు; ఎల్లెల్బీ చదివిద్దాఁవంటె వామాటెవరన్నా వింటేనా? చదివే నీకే యిష్టంలేకపోయె...ఏం? ఆ సుబ్బయ్య

కొడుకు కిష్టిగాడు టక్కుగా లా పేస్సై ప్రాక్టీసు వెలగబెట్టటల్లా?' అన్నాడు.

'ఆ...అతగాడి ప్రాక్టీసు వెలిగిపోవటం వేంఖర్మ? తగలడిపోతోంది ... అయ్యో రామ! అతగాడి ప్రాక్టీస్సంగతి, వావంట సంగతిచెప్పుకోవాల్సిందే. తెల్ల లాగూవిూద నల్లకోటేసుకుని బయల్దేరంగానే ప్రాక్టీ సున్నట్టా లెక్కేవిటి?' అంది నిరుద్యోగి తల్లి.

కిష్టిగాడు అన్న వ్యవహారిక నామంగల వ్యక్తి అసలు పేరు, అతగాడు పిలిపించు కోవాలని యిష్టపడేపేరు కృష్ణమూర్తి. కానీ అతగాణ్ణి అతగాడి తరం వాళ్ళుతప్ప అతగాడి తండ్రి తరం వాళ్ళంతా కిష్టిగా డనే పిలుస్తారు...అతగాడు ఎల్లెల్బీ దండ యాత్రలుకొట్టి దండిగా అనుభవం సంపా దించి, ఓ సుముహూర్తాన ఎల్లెల్బీ పేసయ్యాడు. 'అతగాడి రాశిఫలం ఆ ఏడాది బాగుండి పేసయ్యాడుగానీ లాపి పేసవ్వలే' దన్నారందరూ. ఓజ్యోతిష్కుడు 'పేసయితే యీ ఏడాది పేసవ్వాలిగాని, లేకపోతే యితగాడి చదువురేఖ చాలాదీర్ఘంగా వుంద' న్నాడు. ఎలా అయితేనేం కృష్ణమూర్తి 'లా' పేసయ్యాననిపించాడు అతగాడి తల్లి యీవార్త వూళ్ళోవేగాక, వూరూరా వినిపిం చింది. అతగాడి తండ్రి—

'ఏం వుంది...రెండేళ్ళల్లో జిల్లాకోర్టు జడ్జి అవుతాడు. తర్వాత అయిదేళ్ళకి హైకోర్టు జడ్జి, తర్వాతక్కడే చీఫ్ జస్టిస్ అవుతాడు...తర్వాత సుప్రీంకోర్టు జడ్జి అవుతాడు...తర్వాత...' అంటూ చెప్పుకు పోతూండేవా డెవడన్నా గడపలోకొస్తే అతగాడితో. యివన్నీ లోపల్నుంచి వింటున్న కృష్ణమూర్తి బయటకొచ్చి—

'నాన్నా!...సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ అయితే దేశానికి ప్రెసిడెంటు కూడా అవ్వొచ్చు' అనేవాడు తలకాయపైకెత్తి. దాంతో తండ్రికెక్కడ్లేని వుత్సాహం వొచ్చేసి పక్కనున్నాయనతో 'చూశారాండీ... విన్నారా' అని ఆ సంతోషంలో 'ఒరేయ్, నాన్నా! యీ వొంద పుచ్చుకుని గవర్నరు పేటెళ్ళి, టెర్లిన్ పాంటు, షర్టుకి గుడ్డ తెచ్చుకో......తొందరగా వెళ్ళు. మళ్ళీ రేపు పార్టీలొస్తే తీరికుండదు' అని పంపించేవాడు. యిహ యితగాడి తల్లి సంగతి చెప్పక్కర్లేదు. యీవిడకి కాస్త వళ్ళు బద్ధకం: యిల్లెప్పుడూ శుభ్రంగా వుంచుకోక పోవటంవే కాకుండా యిల్లు శుభ్రంగా ఎప్పుడూ వుంచదు. ఎవరన్నా వాకిట్లోంచి ముందు హాల్లో కెడితే అక్కడా వాకిట్లో వున్నట్టేవుండేది. అది కప్పిపెట్టుకుంటానికీవిడ—

'అబ్బ...మావాడి ప్రాక్టీసు పెట్టాక యీ పార్టీ లొస్తూ పోతూవుండటంతో యిది బాగుచేయించటానికి తీరటల్లేదు. ఎప్పుడూ విరామంలేకుండా పార్టీలు వస్తూపోతూనే వుంటారు' అనేది. ఆవిడ చెప్పిందాంట్లో ఒక్కటి నిజంకాదన కూడదు. ఒకటి మాత్రం నిజం. రెండో దబద్ధం. పార్టీలొస్తూనే వుండేవాళ్ళు. అదొక్కటీ నిజం. కానీ వాళ్ళు లోపలి కొచ్చేవాళ్ళు కాదు. ఆ పక్కవీధిలో వున్న ప్లీడరుగారిల్లు కనుక్కోలేక యితగాడి బోర్డుచూసి 'యితడు కూడా ఆ గూటి పక్షే కదా!...ఆ ప్లీడరుగారి గూడెక్కడో చెప్పగల్డ'ని వాళ్ళింటిముందాగి 'ప్లీడరు గారూ' అని కేకేసేవాళ్ళు. ఆ కేక పడీయకోవటమే ఎదురుచూస్తున్న యితగాడి తల్లి తలుపు గడియతీసి బయటకొచ్చి 'ఎవరుకావాలి?' అనేది.

'యీనావిడ ఆడది. యీనావిడకి తెలియదే మోనని వాళ్ళు 'ప్లీడరుగా రున్నారాండీ' అని అనేవాళ్ళు. ఆ వెనకాల రూంలో కాళ్ళు టేబిలుమీదపెట్టి ఏదో నవల చదువుకుంటున్న కృష్ణమూర్తి లేచి నాలుగు బారాటి తెల్లకాగితాల్ని నిలువుగా మడిచి, కోర్టుకాగితాలు చూసుకుంటు న్నట్టు వాటిల్లోకి చూస్తూ —వరండాలో కొచ్చి, వచ్చినవాళ్ళొంకచూడకుండా కాగితా ల్లోకే చూస్తూ—

'ఏవిటి? ఏం కావాలి?... ఏంకేసు? సివిలా? క్రిమినలా?' అనేవాడు. ఆ వొచ్చిన వాళ్ళు—

'అయ్యా! కేసుకాదండి, ఫలానా ప్లీడరుగారు...పేరు శాస్త్రిగారు...ఆయన యిల్లెక్కడో చెపుతారా?' అనేవాళ్ళు. కృష్ణమూర్తి తల్లి నిరాశంతా మొహం మీదికే తెచ్చుకుని 'యిందుకా పని పెట్టు కొచ్చి మరీ తలుపు కొట్టారు. బాగానే వుంది వరస' అనేది. కృష్ణమూర్తి మాత్రం కోపాన్ని, నిస్పృహని లోపలే అణచేసుకుని పైకి మాత్రం—

'శాస్త్రియిల్లా? ఆ...పక్కబజార్లోనే, పొండి' అనేవాడు. 'పొండి' అనేటప్పుడు, 'ఏం' అందరూ శాస్త్రిగార్నే పట్టుకోక పోతే వెంకోనలుగురు...పోనీ పలుగురు



# గురుద్యోగ పర్వం

కాకపోతే ఒక్కళ్ళు...నెలకొక్కళ్ళెక్కడికి చావరాదూ?' అనే ఏడుపువాళ్ళమ్మకీ, ఆ పక్కింట్లో వున్నవాళ్ళకీ వినిపించేది: యితగాడింత తిప్పలు పడుతున్నా వాళ్ళమ్మ మాత్రం అతగాడి కొచ్చే కేసుల్సంగతీ, అతగాడి పార్టీలు సినిమాలకిచ్చే ప్యాసుల్సంగతీ అన్నీచెప్పేది పైగా వే చెప్పే వన్నీ మావాడి కొచ్చే వాటిల్లో కొన్నే సుమా! యింకెన్నో వస్తయ్' అనేది ఎప్పుడన్నా మొగుడు ఓడజను బత్తాయి లెచ్చి టేబులుమీద పెడితే, పక్కావిడ కాకుండా ఏ పక్క బజార్లో ఆవిడో ఆ వేళ్ళి కొంస్తే—

'యీ బత్తాయిల కాలం వచ్చిందంటె యింటినిండా బత్తాయిలే.. యీ డజనూ ఎవరో పార్టీ వచ్చి యిచ్చి పోయాడు...నే నవి చచ్చినా ముట్టుకోను. తినితినీ జబ్బు చేస్తోంది' అనేది. యిలా కొడుకు ప్రాక్టీసు గురించిన, తప్పుడు ప్రచారం వూరంతా చేస్తుంది.

'మీ అబ్బాయేం చేస్తున్నాడు?' అని ఎవరన్నా అడిగితే—

'అయ్యో! మీకు తెలీదూ? యీ వూళ్లో అందరికీ తెల్సు. ఎల్లెల్బీ పాసై బోర్డుకట్టి ప్రాక్టీసు పెట్టాడు' అనేది. ఎల్లెల్బీ అన్నచోట నొక్కి దీర్ఘంతీస్తూ చెప్పేది పక్కనున్నవాళ్లు 'ఆవిడ ఎల్లెల్బీ అన్నప్పు డెంత దీర్ఘం తీస్తుందో అన్నే ళ్ళతగాడా డిగ్రీకోసం చదివాడు' అనేవాళ్ళు. యింతకూ యీ కృష్ణమూర్తి చేసేపని, యీ మూడేళ్లనుంచీ చేసినపనీ ఏమిటంటె ఆ వూళ్లో వున్న జిల్లా కోర్టుముందో చెట్టునాటి దాన్ని పెంచాడు అతగాడు మొదటిగా కేసుల్లేకపోయినా కోటేసుకుని కోర్టుకెళ్లినప్పుడు అంతకు పూర్వమే అక్కడున్న చెట్లన్నీ ఆక్రమించుక్కూర్చున్న ప్లీడర్లు 'అబ్బాయీ... కొత్తవాడివిలా వున్నావ్. కొత్తల్లో చాలా ఏళ్లిట్లాగే చెట్లకింద కూర్చోవాలి. యిక్కడ చెట్లు ఖాళీగాలేవు. అందుకని నువ్వో చెట్టు పాతుకో' అన్నారు. కృష్ణమూర్తట్లానే చేశాడు...

యిట్లా మూడేళ్లు గడిపాక చివరికిట్లాకాదని వాళ్ళనాన్న ఆ ఫలానాకి శాస్త్రిగారితో మాట్లాడి 'మావాడింకా కొన్నాళ్లు జూనియర్‌గా వుంటాడు మీ కింద' అని చేర్పించాడు. శాస్త్రిగారు నెలకో నలభై రూపాయలిచ్చి చేర్చుకున్నాడు. 'యిప్పుడప్పుడపుడూ శాస్త్రిగారి వెంట వెడుతూ, ఆయన ఫైళ్లు పట్టుకెడుతూ కోర్టుబయటే కాకుండా కోర్టులోపల కూడా ఎట్లావుంటుందో తెల్సుకున్నాడు. మొదటిగా కోర్టులోపలి కెళ్లి వచ్చిన రోజున సంతోషంతో యిల్లంతా తిరిగాడు.

'ఏమిరా? యీ వేళప్పుడు బజార్ల వెంట తిరిగేవాడివి ... యివ్వాళింట్లోనే అఘోరించావేం' అన్నాడు తండ్రి కొంచెం కోపంగా.

'వూరుకోండి...అయిందానికీ కాందానికీ అన్నిటికీ ఎప్పుడూ విసుక్కోవటమే ... కారణం తెలుసుకోకుండా అట్లా విసుక్కుంటారేం?... వాడివ్వాళ కోర్టులోపలికెళ్ళాట్ట. యింకా బయటకేం వెడతాడు? అయినా అబ్బాయ్! బయటికెళ్లి నలుగుర్తో యీ సంగతి చెప్పి రారాదూ ? ... నువ్వెందుకులే. దిష్టి తగుల్తుంది. నేనే చెప్తాను' అంటూ ఆవిడ వూరిమీదికి బయల్దేరింది. తల్లటు తరలి వెళ్లంగానే కృష్ణమూర్తి మొదలెట్టాడు.

'నాన్నా! యివ్వాళ కోర్టు లోపలికెళ్లిపోయాను' అన్నాడు అతగాడి వుత్సాహానికి పట్టపగ్గాల్లేకుండా వుంది అభిమన్యుడు పద్మవ్యూహంలోకి వెళ్లినప్పుడు కూడా యింత సంబర పడుండడు.

'అలానా అభిమన్యూ! ... ఆ విశేషాలేమిటి?' అన్నాడు తండ్రి.

ఏముంది?...కోర్టంతా అచ్చు సినిమాలో చూపించినట్టుగానే వుంది. యిదిగో యిట్లా వుంటుంది కోర్టు ... నువ్వు జడ్జీవనుకో.. నేను ... అంటూ చెప్పకుపోతున్న కొడుకడ్డొచ్చి —

'నేను జడ్జీనేమిట్రా?.. నువ్వు జడ్జీవి కావాలి' అన్నాడు తండ్రి...'సరే...యిదంతా ఎందుగ్గానీ నేన్నీతో రేపు కోర్టు కొస్తాను నువ్వెట్లా వాదిస్తున్నావో చూసి ఆనందిస్తాను' అన్నాడు తండ్రి.

'లాభంలేదు నాన్నా రేపు నేనెళ్ళను, రేపు శాస్త్రిగారి ఫైళ్లు యింకోడు తీసికెడ్తున్నాడు' అన్నాడు కృష్ణమూర్తి.

'పోనీ నువ్వెప్పుడెడ్తావ్ మళ్లీ' అన్నాడు తండ్రి.

'యిప్పుడు చెప్పలేను...ఓ రెణ్ణెల్లయ్యాక నేనే చెపుతాలే' అన్నాడు కృష్ణమూర్తి.

ఓ నాలుగు నెలలయ్యాక 'నే నివ్వాళ కోర్టుకెడుతన్నాను వచ్చేవాళ్లు రావచ్చు' అని యింట్లో ఎనౌన్సుచేశాడు. ముసలాయన కొడుకు వెనకాల కోర్టుకు బయల్దేరాడు...

కృష్ణమూర్తి కోర్టులో కాగితాలు పుచ్చుకుని నిలబడ్డాడు నిలబడి తండ్రి వంక చూశాడు చూసి ఒకచెయ్యి పాంటు జేబులో పెట్టాడు. రెండోచెయ్యి దాంట్లో వున్న కాగితాల్ని పైకెత్తాడు. ఏదో మాట్లాడాడు. కాని అవి ముసలాయనకి వినపళ్లేదు, అంతేకాదు; అవి కృష్ణమూర్తికే వినపళ్లేదు. జడ్జీకసలే వినపళ్లేదు. 'ఏమిటి మీ కారణేది?' అన్నాడు జడ్జి ... కృష్ణమూర్తి రెండు నిమిషాలు మొహం తుడ్చుకుని కాగితం తీసి చదివాడు. అర్జంటు కేసేదో రావటంతో శాస్త్రిగారు ఢిల్లీ వెళ్ళారు. అందుకని వాయిదా కోరమని అదెట్లా అడగాలో మూడుమాటల్లో రాసి నాలుగుసార్లు చదివించి వెళ్లాడు శాస్త్రిగారు. యితగాడింత హంగామా చేసి చదివాడు.

జడ్జిగారు నవ్వుకుని 'శాస్త్రిగారు ఊళ్లో లేరా ఏమిటి?' అని యింకో కేసు తీసుకున్నారు.

కృష్ణమూర్తికి చిన్నప్పుడు ఎప్పుడూ ఏదో రోగం వచ్చేది. 'వీడు బతికి బట్టకట్టేంతవరకూ నమ్మకం లేద'నే వాళ్లప్పుడు. ఇప్పుడు 'యితగాడు బల్లకట్టి బతగ్గలిగినప్పు డ్సంగతి కదా?' అంటున్నారు...

...అలాంటి కృష్ణమూర్తిలాగా 'లా' చేసినా బాగుండేదన్నాడు నిరుద్యోగి తండ్రి.



అవీ యివీ కేకలేసి చివరికి 'పోనీ...ఈ బజారు చివరో గురుద్యోగున్నాడు. అట్టా బజార్లొంట బలాదూర్ తిరక్కపోతే అతగాడి చుట్టూ తిరిగి అతగాణ్ని పట్టుకోరాదూ ... ఆ పనన్నా చెయ్యి' అంటూ బయటకెళ్ళాడు.

నిరుద్యోగి తండ్రి చెప్పిన గురుద్యోగి ఆ బజార్లోనే కొత్తగా యిల్లు కట్టుకొన్నాడు. మొన్నీ మధ్యనే వొచ్చి చేరాడా యింట్లోకి. అతగాడేదో ప్రయివేటు కంపెనీలో మేనేజరుగా వుంటున్నాడు. నెల కో ఎనిమిదొందలొద్దాకా వొస్తయ్. ఆ పై వొచ్చేవి కలిపితే యింకా అవుతుందని ప్రతీతి. అతగాడి కయిదారుగురు కూతుళ్ళున్నారు. అంతా బాగా వుంటారు. ఖులాసాగా కూడా వుంటారు. నిరుద్యోగి ఆ యింటి చుట్టూ రెండు తడవలు తిరిగాడు. రెండోతడవ ఆ యింటిముందు తిరుగుతూండగా వరండాలో ఓ అమ్మాయి కనిపించింది. ఆ అమ్మాయి బారుగా, అందంగా వుంది. 'ఆహా ... బాపు బొమ్మలా వుంది కదా' అనుకున్నాడు నిరుద్యోగి. ఆ అమ్మాయి నవ్వింది. నిరుద్యోగి ఎదురు నవ్వుదా మనుకున్నాడు కానీ తను నిరుద్యోగినని గుర్తుకొచ్చి మానేశాడు. అలా రెండుమూడు తడవలు తిరిగినా అమ్మాయి కనిపించింది కానీ అమ్మాయి తండ్రి కనిపించలేదు...

యిలా తిరుగుతూండగా యితగాడి కో చిరుద్యోగి కనిపించాడు. చిరుద్యోగి నిరుద్యోగికి క్లాసుమేటు. కాలేజీ చదువయ్యాక చిరుద్యోగో చిన్న వుద్యోగం చూసుకున్నాడు. కాస్సేపవీ, యివీ, అప్లయ్ చేసుకున్నవీ చెప్పుకున్న తర్వాత నిరుద్యోగి చిరుద్యోగితో—

'ఈ కొత్తగా కట్టిన డాబాలోకొచ్చిన ఆఫీసర్‌గారు నీకు తెల్సా?' అన్నాడు నిరుద్యోగి. చిరుద్యోగి నవ్వాడు.

'ఏందుకా చిరునవ్వు నవ్వుతావ్ ?' అన్నాడు నిరుద్యోగి.

'చిరునవ్వేం కాదు...పెద్దగానే నవ్వాను. ఈ వుద్యోగంలో చేరిం తర్వాత రోజా గొంతులోతు ఫైళ్ళల్లో కూర్చోటంవల్ల నవ్వు సరిగా రాటంల్లేదు. గొంతులోంచొచ్చి నట్టుంటోంది. నేనింకా నయం. మా ఆఫీసులో యింకోడున్నాడు. వాణ్ణిచూస్తే మాటి


తలనొప్పిగా వుందా?
కాస్పిన్ మీకు వెంటనే ఉపశమనమిచ్చును



కాస్పిన్

మీకు తలనొప్పిగా వుంటే మీరు దిగాలుగా, చిరాకుగా, పనిమీద శ్రద్ధ లేకుండా వుంటారు. కాస్పిన్ వెంటనే మీ తలనొప్పి, అలసట తొలగించును. మీరు ఉత్సాహంగా, పనిచేయ తయారుగా వుండగలరు. ఇది పడిశమునకు, శరీర నొప్పులకు, పంటి నొప్పికి, చలిజ్వరానికి చాలా మంచిది. కాస్పిన్ మీ వద్ద యెప్పుడూ వుంచుకొనండి.

బెంగాల్ కెమికల్

కలకత్తా * బొంబాయి * కాన్పూరు • ఢిల్లీ



ఓం । తత్ । సత్ ।



సుఖ జీవిత సేవ
"సిద్ధవైద్యమహిమ"
సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము
కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి
'మేల్ మాయిల్ మందు'
(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్లు, గజ్జి (చర్మసంబంధము) పొడలు గల చోట్లలో తిమురు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పవడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతివ్రేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదములందు వెల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు పొట్టవడుట, చూచుటకు నిసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 11/- తపాల ఖర్చు రు. 2-50
8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు.5/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధడాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)

లోంచి నవ్వొచ్చినట్టుంటుంది. గాయిరతి కూడా వేసు ఫెళఫెళా నవ్వెందెందుకంటె 'ఆ ఆఫీసరు నాకు తెల్సా ?' అని నువ్వడిగితే నాకు పెద్దగా నవ్వొచ్చింది. 'తెల్సా ?' అని అడుగుతావేమిటి? వాకాయ వైత్రియుక పోతే ఈ సైకిల్నిట్టా నడిపించుకు రావటం ఎందుకు ? వ్రేద్రోజూ ఉంగా బజారు మొదట్లోకి రాంగానే సైకిలు దిగి నడిపిస్తాను. అప్పుడాయన్ని చూస్తే సైకిలొది లేసో లేదా దానికి స్టాండేసో దభాల్న దండం పెట్టొచ్చు; లేదా వాళ్ళబ్బాయి


**ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్**


లైసెన్సు అక్కరలేదు. అమెరికన్ మోడల్. దొంగలు, క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు,యాత్రలు,నాటకాలకు ప్రశస్తమైనది.




ఆటోమేటిక్ 50 షాట్లు ఏర్పాటుగలదు. తేలికైనది. ఇందు నుండి వెలువడు విద్యుత్ రవ్వలు మిమ్ము కాపాడును. ధర: 50 షాట్లు నెం.33 రు.13/50. జర్మన్ మోడల్ నెం. 99 రు. 15/50. వి.పి.పి. చార్జీలు రు. 2/50. లెదర్ కేస్ రు.7/-అదనపుషాట్లు 100కి రు. 5/-

GEM ARTS (WAPM-15)
P. Box 1325, Delhi-6

**రు. 20/-లకు ట్రాన్సిస్టర్**



మా కో ఆపరేటివ్ పద్ధతిపైన రు. 20/— లకే రు. 330/-విలువ గల ఆల్ వరల్డ్ 3 బ్యాండ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరును పొందండి. మీఆర్డరు నేడే వ్రాయండి.

CEYLON TRADERS
(WAP-22)
Post Box 1257, DELHI-6.

**రు. 2790 సంపాదించండి**

మా కో ఆపరేటివ్ స్కీము ప్రకారము 3 నెలలలో పెట్టుబడిలేకుండా రు. 2790/— సంపాదించండి. మెంబర్‌షిప్ పొందుటకు చందా రు. 6/— ప్రతి పట్టణము మరియు నగరమునందు జీతము మరియు కమిషన్ పద్ధతిపై ఏజెంట్లు కూడా కావలెను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.

M. M. C. SCHEME (WAP)
5-A, Ansari Road, Delhi 6.


# గురుద్యోగ పర్వం

కనిపిస్తే 'ఏం, నాన్నా !... సైకి లెక్కుతావా?' అని సైకిలుమీదో, నెత్తిమీదో ఎక్కించుకోవచ్చు. అందుకని నడిచేవస్తాను. ఇంతకూ చెప్పేందీ, చెప్పొచ్చేదీ ఏమిటంటె ఆయన మా ఆఫీసు మేనేజరు. చాలా మంచివాడు. ఆడపిల్లలున్నారు కదూ ? అందుకని యింకా మంచివాడిగా కనిపిస్తాడు ...సరే, ఏమన్నా పనుందా ఆయన్తో' అంటూ నిరుద్యోగొంక చూశాడు.. చిరుద్యోగి ఉద్యోగంలో చేరిన మొదట్లో తన గోడ వేమిటో, తన గొడుగేమిటో తప్ప యింకేమీ పట్టేవి కావు. యిప్పుడాఫీసులో అన్నీ నేర్చుకుని గొడుక్కుతోడు సైకిలు కూడా కొనుక్కున్నాడు. ఈ గురుద్యోగిని మంచి చేసుకుని ఎప్పుడూ అతడి దృష్టిలోనే వుంటాడు. 'సృష్టిలో మీరు తప్ప నాకింకెవరున్నారు ?' అంటూ డతగాడ్దగ్గరికెళ్ళి. గురుద్యోగి బోల్డుసేపు సంతోష పడిపోయి తర్వాత కాస్సేపాయాక పడిపోతాడు. అతగాడి గుండె కాస్త జబ్బుంది. అది గ్రహించిన చిరుద్యోగి ఓ డాక్టరు స్నేహితుడి దగ్గరకో, లేకపోతే ఓ స్నేహితుడి డాక్టరు దగ్గరకో వెళ్ళి 'గుండె— దానికొచ్చు జబ్బులు' అన్న ఒక 'బుక్‌లెట్' తీసుకుని కంఠతా పట్టి గురుద్యోగి దగ్గరకొచ్చి అది గడ గడ చెప్పేవాడు. గురుద్యోగి కందుకనే యితగాడంటె అభిమానం జాస్తి.

'అసలు గుండె జబ్బు ప్రేమించేవాళ్ళకొస్తుందిటండీ...గుండె గాయపట్టం అంటె అదే' అన్నాడొకసారి చిరుద్యోగి గురుద్యోగితో. గురుద్యోగికిలాంటి మాటలంటె సరదా. వయస్సు తరుముకొస్తుంటె దాన్ని వెనక్కి తరిమికొట్టాలని యితగాడి తాపత్రయం. అది సాధ్యపడకపోయేటప్పటికి తనే వెనక్కెళ్ళి ఆనాటి జ్ఞాపకాలు చిరుద్యోగితో చెప్తకుంటూ వుంటాడు. ...అలాంటి సమయాల్లో తన కూతుళ్ళ పెళ్ళిళ్ళగురించి చెప్పకనేవాడు. ఇలాంటి విషయాల్లో కూడా గురుద్యోగి అభిమానం సంపాదించాలని చూసేవాడు చిరుద్యోగి.

'నిరుద్యోగీ ! నువ్వోసారి గురుద్యోగిని చూడు. నీకు తప్పకుండా వుద్యోగం వస్తుంది: లేకా కిజివాళ్ళ ప్రస్తుతానికి నెలకో రెండొందలొస్తే చాలుగదా. వెయ్యి రూపాయ లెత్తుకునేవాడు ఓ రెండొం దుద్యోగం చూపించగల్డు' అని సలహా యిచ్చాడు. సలహా తీసుకుని చిరుద్యోగిని సైకి లెక్కించాడు నిరుద్యోగి.

'ఎట్లా వెళ్ళి పల్కరించాలా?' అని ఆ రాత్రల్లా ఆలోచించాడు నిరుద్యోగి. నిద్రపోయేముందు చాలాసేపాలోచించాడు. దేనికన్నా చందా వెయ్యమని వెడితే బావుంటుందనుకున్నాడు. నిరుద్యోగి చందా అడిగితే అందరూ అనుమానిస్తారనే అనుమానం వొచ్చినా చివరికదే మంచిదని నిర్ణయించుకున్నాడు. మర్రోజు పొద్దున్నే వెళ్ళి,

'నమస్కారం' అన్నాడు గురుద్యోగెదట నిలబడి. గురుద్యోగి పేపర్లోంచి తల పైకెత్తి ఎదురు నమస్కారంచేసి ఎదురుగా వున్న కుర్చీ చూపించాడు. నిరుద్యోగి కూర్చుంటూ—

'అయ్యా ! నే నీ బజారు వాణ్ణి. ప్రస్తుతం అన్ని బజార్లు తిరుగుతున్నాను. అంటె నిరుడు ఎం. కాం పేసయ్యాను. ప్రస్తుతం నిరుద్యోగిని. కాని యిప్పుడొచ్చిందుద్యోగంకోసంకాదు. దానికి రేపొస్తాను. ప్రస్తుతం యింకోపనిమీదొచ్చాను. రేపొచ్చే శ్రీరామనవమికి మన బజార్లో పందిరి వేయించి కల్యాణం బ్రహ్మాండంగా చేయిస్తాం.. అందుకు మీకు తోచిన చందా యిస్తే సంతోషిస్తాం. ఉంగా మూలున్న మూడిళ్ళల్లో కలెక్టు చేసే బాధ్యత నా కప్పగించారు' అని కూర్చున్నవాడల్లా లేచి,

'యిదిగో సీతారాముల కళ్యాణ శుభలేఖ' అంటూ యిచ్చాడు. గురుద్యోగి చదవటం మొదలెట్టాడు. గురుద్యోగి వెనకాలున్న కిటికీలోంచి మూడు నాలుగు తలకాయలు తొంగిచూస్తున్నాయ్. వాళ్ళు గురుద్యోగి పుత్రికా రత్నాలు. అందులో ఒకమ్మాయ్ పూచలా వుండి కిటికీ వూచల మధ్యనుండి దూరిపోయేలా వుంది. నిరుద్యోగి మెల్లగా నవ్వి క్రాపు సవరించుకున్నాడు...గురుద్యోగి చదవటం పూర్తి చేసి కళ్ళు తుడ్చుకున్నాడు. సీతారామ కల్యాణం అని వినంగానే అతగాడికి కూతుళ్ళ పెళ్ళి గుర్తుకొచ్చింది. దాంతో

కొరకొరా చిరచిరలాడింది: శుభలేఖ చూడగానే ఏడుపొచ్చింది. రెణ్ణెల్లనించీ పెళ్ళాం 'రేపు శ్రీరామనవ మెళ్ళాక, జ్యేష్ఠ మాసంలో లగ్గాలున్నయ్‌ట...ఈ ఏడాది పెద్దది పెళ్ళన్నా చెయ్యొద్దా? ఏడాది కిద్దర్నొప్పుచెప్పేస్తే మన పిల్లల పెళ్ళిళ్ళయ్యేసరికి మూడేళ్ళు పడుతుంది... యిప్పణ్ణించే సంబంధాలు వెతకండి' అంది. 'వెతకటానికి సంబంగా లెవరైనా పారేసుకుంటార్టే. దగ్గర సంబంధాలన్నీ ప్రతి వాళ్ళా కలుపుకుంటూనే వుంటారు. యింకా మనదాకా ఏం వొస్తయ్?' అనే వాడు. 'మీరు గురుద్యోగులే కానీ లోక జ్ఞానం కొంచెం కూడా లేదు. మీ దగ్గర కెవరన్నా వుద్యోగాలు వెతుక్కోటానికి రారుటండీ! వాళ్ళల్లో బాగావున్న వో కుర్రాణ్ణి వెతుక్కుంటె సరిపోయె...' అనేది. గురుద్యోగికా సలహా అప్పుడు నచ్చింది; యిప్పుడు గుర్తుకొచ్చింది. వెంటనే నవ్వుతూ—

'ఆఁ నీ పేరేంటన్నావ్? ... ఏకవచనంతో పిలుస్తున్నందుకేం అనుకోకు. మనం మనం ఏకం కావల్సినవాళ్ళం... ఒకే బజార్లో వుంటున్నాం' అని పేరు దగ్గర మొదలెట్టి అన్నీ అడిగి మళ్ళీ మొదటికొచ్చి పేరడిగి—

'దుర్గా! కాఫీ పట్రామ్మా' అన్నాడు. దుర్గ అనే అమ్మాయి కాఫీ టేబిలుమీద పెట్టి, టేబిలుమీదున్న పేపర్తీసుకుని అక్కడే చదవటం మొదలెట్టింది.

'యిది మా అమ్మాయ్...దుర్గ' అన్నాడు. నిరుద్యోగి 'అలాగా' అని 'నాకు తెల్సండీ .. నేను ఎం. కాం చదివేటప్పుడు వాల్తేరు కాన్వొకేషను కొచ్చాను కదండి...అప్పుడు మీరు కూడా వచ్చారు' అన్నాడు నిరుద్యోగి...ఆ అమ్మాయి కాస్సేపు నిలబడి నమస్కారం పెట్టి లోపలి కెళ్ళిపోయింది. ఆ నాటికి చందా మాత్రం తీసుకుని యింటి మొహం పట్టాడు నిరుద్యోగి. కొన్నాళ్ళ తర్వాత మళ్ళీ వెడితే మళ్ళీ కాఫీ ఇచ్చి—'మా బ్రాంచొకటి గుంటూర్లో పెడుతున్నాం. వచ్చేనెల్లో మాకో ఎకౌంటెంటు కావాలి. అప్ప్లయ్ చెయ్య కూడదూ?' అన్నాడు గురుద్యోగి.

'ఎందు కప్లయ్ చెయ్యను సార్.. నా వుద్యోగంవే అది' అన్నాడు నిరుద్యోగి. 'నా సర్టిఫికెట్లు తీసుకొచ్చి మీ కిప్పుడే చూపిస్తాను' అన్నాడు నిరుద్యోగి మళ్ళీ.

'సర్టిఫికెట్లెందుగ్గానీ, మీ నాన్నగార్నడిగి నీ జాతకం పట్రా...లేకపోతే నేనే వొస్తాను మీ యింటికి...సరేనా?' అన్నాడు గురుద్యోగి. నిరుద్యోగికి భయం వేసింది. యిన్నాళ్ళా తనే యితగాణ్ణి పడుతున్నాననుకున్నాడు. యిప్పుడది ఎదురు తిరిగింది. నిరుద్యోగికి గురుద్యోగయ్యే దాకా పెళ్ళి చేసుకోవాలనిలేదు...అందుకని—

'మీ కెందుకుసార్ శ్రమ...నేనే రేపు తీసుకొస్తాను' అని వెళ్ళిపోయాడు.

రెండ్రోజుల్తర్వాత నిరుద్యోగి కనిపించి 'ఏం...ఏం జరిగింది?' అన్నాడు.


'ఏముంది? ఆయన వ్యవహారం చూస్తే వుద్యోగం వక్కటే యిచ్చేట్టు లేదు. ముందు కూతుర్నీ, తరవాత వుద్యోగం యిస్తాన్లావుంది. నా కిప్పుడప్పుడే పెళ్ళక్కర్లేదు. యింకా కొన్నేళ్ళు రోడ్ల వెంట తిరిగినా ఫర్వాలేదుగానీ, పెళ్ళి మాత్రం...బాబోయ్, వద్దు' అన్నాడు నిరుద్యోగి. నిరుద్యోగి నిట్టూర్చాడు...

ఓ రోజు గురుద్యోగి రాత్రి ఎనిమిదింటి దాకా 'గో డౌన్'లో ఏదో చెక్ చేసుకుని యింటికొస్తున్నాడు. దార్లో స్నేహితుడొకడు కల్సాడు. స్నేహితుడు కూడా గురుద్యోగే. గురుద్యోగి కాబట్టి స్నేహితుడయ్యాడో, లేకపోతే గురుద్యోగి స్నేహితుడు కాబట్టి గురుద్యోగయ్యాడో తెలియదు. ఈ గురుద్యోగొక బాంకులో ఏజంటుగా వుంటున్నాడు. యింతకాలం ఈ గురుద్యోగిల్లు పైనా, బాంకు కిందా వుండేవి. యిప్పుడా పైన కూడా యింకో ఆఫీసు రావటంతో గురుద్యోగి నింకోయిల్లు తీసుకోమన్నారు. ఈ గురుద్యోగెప్పుడూ రాత్రి ఎనిమిదింటికి చేరాడు. యితగాడి కింద మన్న క్లర్కులందరూ అయిదయ్యాక అయిదు నిమిషాలు కూడా వుండరు. ఆ బాంకులోనే 'శేషగిరి' అని ఓ క్లర్కున్నాడు. శేషగిరెప్పుడూ పని సొంతంగా చెయ్యడు. పన్లో ఎంతో కొంత శేషం వుంచుతూనే వుంటాడు. 'ఈ పనే కాదు, ఏ పనైనా సరే – చివరికి నా పనైనా సరే కొంచెం

# మహీధరోక్తులు

మహీధర నళినీమోహన్‌రావు

శాస్త్రపరిచయంపు చాయలైననులేని
ఘనులకేల శాస్త్ర గ్రంథ రచన?
గుడ్డి యెద్దు చేని కడ్డ
బడ్డట్లయ్య!
హృదయవర్తి ఈ మహీధరోక్తి.



# గురుద్యోగ పర్వం

శేషం పురమతాను. అది నా కలవాటం టాడింకా పైగా. ఏజంటుగా రంతగా మాట్లాడ్డు. ఏవన్నా మాట్లాడ్తే రేపు 'యూనియన్'తో గొడవ. తీసేస్తాని కంత కన్నా పవర్లు లేవు ఒకవేళ తీసినా మళ్లీ వేసుకోవాల్సిందే లేకపోతే 'యూని యన్' వూరుకోదు. కింద క్లర్కులేవన్నా గొడవలు లేవదీస్తే పైవాళ్లొచ్చి కూడా తననే అంటారు. కింద వాళ్లందరూ రూల్సు ప్రకారం పన్చేస్తారు. ఈ శేషగిరి రూళ్ల పుస్తకం ఒకటి కొనుక్కుని దాన్నిండా రూల్సన్నీ రాసుకున్నాడు. అం




“పనామా” బ్లేడ్లతో క్షవరం చేసికొనడం ఆనంద దాయకం.
ఆ సుఖం అనన్యమైనది. ఉత్సాహ కరమైన క్షవరానికి ఉత్తమ మైనది “పనామా”


దులో మొదటి రూలు 'ఆఫీసు కెన్నింటికి పోవాలి; యింటికెప్పు డెళ్లిపోవాలి;' అన్నది. ఓ రోజున ఎందుకో పది నిమిషాలు ముం దొచ్చాడు. ఆ పది నిమిషాలూ వాకిట్లో పచార్లు చేస్తూనే కూర్చున్నాడు వెళ్లే టప్పుడూ అంతే; అయిదవంగానే పని అయిందనిపించి లేస్తాడు. ఓ రోజు ఏజంటు ఓ పదిహేనంకెల అంకె యిచ్చి అలాంటిదో యింకో అంకెని 'పైదాం ట్లోంచి తీసేసి శేషం ఎంతో చెప్పు శేష గిరీ !' అన్నాడు. అప్పుడు అయిదుకి అయిదు నిమిషాలు టైం వుంది. శేషగిరి యీ అయిదు నిమిషాలూ లెక్క చేస్తూ కూర్చోకుండా చేస్తున్నట్టు కూర్చున్నాడు. అయిదవ్వంగానే లేచి వెళ్లబోతుంటే — 'శేషగిరీ ! శేషం మాటేమిటి ?' అన్నాడు ఏజంటు.

'అయిదు' అన్నాడు శేషగిరి.

'ఏమిటి ?...అయిదు రూపాయలేనా?' అన్నాడు ఏజంటు కంగారుగా.

'అది గాదండీ ... అయిదు రూపాయలు గాదు; టైం అయిదయ్యింది. అది చెయ్యాలంటే యింకో అరగంట పడ్తుంది. ఎక్స్ట్రా టైంగా ట్రీట్‌చేసి డబ్బిస్తారా?' అన్నాడు శేషగిరి.

'నాయనా శేషగిరీ!...అప్పుడయినా నువ్వు ఎంతో కొంత శేషం వుంచుతావ్‌గా' ఆ భాగ్యానికి ఎక్స్ట్రా టైం ఎందుకులే. యిప్పటికే 'మా బ్రాంచిలో యింత ఎక్కువ వోవర్‌టైం పేమెంట్సుంటున్న య్యేమిట'ని పైవాళ్లు రాస్తున్నారు. ఆ లెక్క నేం చేసుకుంటా గానీ నువ్వెళ్లిరా' అన్నాడు ఏజంటు...ఆ బ్యాంకిలో శేషగిరిలాంటివాళ్లు బోల్డుమందున్నారు. అసల్టయిములో చెయ్యాల్సినపనిలో శేషం వుంచటం, దాన్ని ఓవర్‌టైంలో చెయ్యటం; లేదా ఏజంటు నెత్తిమీదికి తొయ్యటం; యిదీ పని. యిలా అందరు తమ బరు వంతా యితగాణ్నెత్తిన వెయ్యటంతో ఏజంటు కొంచెం కుంగాడు. పొట్టివా డయ్యాడు.

'యిదేమిటి? మీ ఏజంటింత పొట్టిగా వుంటాడా?' అని ఎవరన్నా అంటే, అత గాడా మాట విని అవతలివాణ్ని లోపలికి పిల్చి, ఏదో ఎకౌంటు వ్యవహారాల్ని మాట్లాడి మాటల్లో మాటగా—

'నేని వుద్యోగంలో చేరకముందు అయిదడుగుల ఏడంగుళాలుండేవాణ్ణి. యీ పదేళ్లల్లో అయిదంగుళాలు తగ్గాను. ఉద్యోగం అన్న తర్వాత నెత్తిమీద బోల్డు బరువుంటుంది కదండీ. అందుకని కుంగిపోతాం. అది లేనప్పుడు, నేను ఎస్సెల్సీ చదివేటప్పుడు చాలా బారుగా వుండేవాణ్ణి. కావాలంటే ఎస్సెస్సీ రిజిస్టర్చూస్తారా? యిక్కడేవుంది' అంటూ డ్రాయర్లోంచి దాన్ని బయటకి లాగి చూపించేవాడు. అట్టా చూపిస్తానికని ఆ రిజిష్టర్నెప్పుడూ ఆఫీసులో పక్కనే పెట్టుకునేవాడు. .రిజిష్టరుచూపించి 'చూశారుగా.. యింకెప్పుడూ అట్లా అవకండి' అని పంపించేవాడు.

పెళ్ళాంతో కల్సి బయటకెళ్లాల్సొచ్చినప్పుడు కూడా రిజిష్టర్తీసి జేబులో పెట్టుకుని బయల్దేరేవాడు. అతగాడి పెళ్ళాం అతగాడికంటె మూడంగుళాలు పొడుగూ, అరవైపౌన్ల బరువూను. అందుకని పెళ్ళాంతో కల్సివెళ్ళేటప్పుడు కొందరే కాకుండా అందరూ— 'ఏవిటి?... యింత పొట్టివాడు అంతావిణ్ణి చేసుకున్నాడు?' అనేవాళ్లు. యితగాడికోపంవచ్చి అట్టా అన్న వాణ్ణల్లా లాక్కొచ్చి యస్సెల్సీ రిజిష్టర్తీసి—

'నా కెస్సెల్సీలో పెళ్ళయింది అప్పటికి నా ఎత్తు అయిదూ ఏడు. మా ఆవిడ అయిదూ నాలుగుండేది. నేనిప్పుడయిదంగుళాల్తగ్గాను. అంతేగానీ పెళ్లివేళ్టికి మా ఆవిడ నాకంటె చాలా పొట్టి. తెల్సిందా? యిహానించెప్పుడన్నా కనిపిస్తే అట్టాఅనకు' అని చూపించి, పంపించేవాడు...

యీ గురుద్యోగిని గోడౌన్ దగ్గర్నుంచొచ్చే గురుద్యోగి కల్సుకున్నాడు; 'ఏవిటి ఖబుర్లు?' అన్నాడు.

'ఏవున్నయ్? ... బెజవాళ్లో ఎండలు మండిపోతున్నయ్. వడగాలి దవడ బద్దలు కొడ్తోంది' అని అగాడు ఏజంటు

'అయితే మరి కూల్డ్రింక్ షాపులోకి పోదాంవా?' అని యిద్దరూ హిమాలయా కూల్డ్రింక్సులోకి వెళ్లారు.

'నాకేవిటో జీవితం అంటె విరక్తి పుడ్తోందోయ్. వెధవది 'గురుద్యోగులం' అనిపేరు . ఎప్పటికప్పుడు బోల్డు బాధలు. ఏదో అంటారే 'యింట్లో ఈగలమోత, బయట పల్లకీమోత' అని అట్టావుంది. అద్సరే యీమధ్య యింట్లో యీగ లెక్కువయినయ్యోయ్. మీ యింట్లో కూడానా?' అన్నాడు కూల్డ్రింకు తాగుతూ ఏజంటు.


'సీతాపతీ! అందరిళ్లల్లోనూ ఈగల మోతే గాని...మా పిల్లలకి సంబంధాల్చూడాలి. యీ వేసంకాలంలో చెయ్యమని చంపుతోంది మా ఆవిడ ... నీ ఎరికలో ఏవన్నా సంబంధాలుంటె చెప్పు' అన్నాడు గురుద్యోగి.

'సరే నన్నే అడుగు... మా అమ్మాయి తెలివిగలది కాబట్టి, నా కష్టాలు కనిపెట్టి నాలుగు తడవల్నించి యస్సెస్సె తప్పుతోంది కాబట్టి 'యిది యస్సెల్సీ పూర్తి చేస్తే కాని పెళ్లి చెయ్యనం'టూ నెట్టుకొస్తున్నాను. ప్రస్తుతం యీ ఒక్కదానికీ పెళ్లి చెయ్యలేని నన్నడుగు సంబంధాల్సంగతి. .అందుకే హాయిగా ఉద్యోగాలకోసం వూరూరా తిరుగుతున్న ఆ రోజులే యిప్పటికన్న వెయ్యిరెట్లు నయం. యిప్పుడు వూరొదిలెడ్తానికి వీల్లేదు. ఎప్పుడున్నా వూరెల్దామంటె శలవు దొరకదు. అది దొరికితే యింకేవో యింట్లో యిబ్బందులు... అసల్నన్నడిగితే యీ నిరుద్యోగున్నాడే... వాడు అదృష్టవంతుడు. మా బజార్లో ఓ నిరుద్యోగున్నాడే ఎమ్మెస్సీ కాశీలో చదివాడు దాంతో కాశీయాత్రపూర్తయిందికదా. యిప్పుడుయీయింటర్వ్యూ,ఆయింటర్వ్యూ అంటూ దేశం అంతా తిరుగుతున్నాడు... తర్వాత ఖర్మం చా(కా)లి ఓ వుద్యోగం దొరికి, శలవు దొరక్కపోయినా అతగాడికేం లోటు?. అవునంటావా?' అంటూ ఖాళీ గ్లాసు బల్లమీద పెట్టాడు సీతాపతి.. యిద్దరూ లేచి బయటకొచ్చారు. ఏజంటు మళ్లీ మొదలెట్టాడు:

'యీ చిరుద్యోగి సంగతే చూడు యితగాడికేం లోటు? ఉన్న యిద్దరు పిల్లలు చిన్నపిల్లలు. వాళ్ల బాధింకా వో పది పదిహేనేళ్లదాకా లేదుకదా. యీ పది హేనేళ్లు హాయిగా అనుభవిస్తాడు.. ప్చ్, ఎటు తిరిగి బాధలన్నీ మనకే' అంటూ రుమాల్తీసి మొహం తుడ్చుకుని రెండు రిక్షాలు పిల్చి ఒక దాంట్లో తనెక్కి, యింకో దాంట్లో గురుద్యోగి నెక్కించి 'వస్తా. .గుడ్ నైట్' అంటూ వెళ్లిపోయాడు . . అప్పుడే అటువేపునుంచి యింటికి తిరిగొస్తున్న నిరుద్యోగి క్రాపు సవరించుకుంటూ, 'ప్చ్.. వాళ్ళ అదృష్టవంతులు అనుకున్నాడు గురుద్యోగులిద్దర్నీ చూసుకుంటూ అటువేపునుంచే కూరగాయల్నించి మోసుకొస్తూ, 'యింకేవన్నా తేవడం మర్చిపోయానా' అని ఆలోచించుకుంటూవస్తున్న చిరుద్యోగి—

'యీ బాధలన్నీ చిరుద్యోగులకేగా? ... గురుద్యోగులకేం నిక్షేపంలా రిక్షా లెక్కిపోతారు' అని తల గోక్కున్నాడు. గోక్కుంటె బట్టతల గీరుకుపోయి నెప్పి పుట్టింది.

(ఇంకావుంది)



పెద్దకథ




# కేకాసురుడు

## గురుద్యోగపర్వం

వేళ్ళపల్లి వెంకటలక్ష్మీనారాయణ...

**3**

గురుద్యోగి తనింటిముందు గదిలో కూర్చుని స్టెనోకి ఒక రిపోర్టు డిక్టేట్ చేస్తున్నాడు. మర్రోజు సోమవారం. ఆరోజేదో కాంపుకెళ్ళాలి... యింతలో గురుద్యోగింటిముందొక రిక్షా ఆగింది. దాంట్లోంచొక మనిషి చేత్తో సూటుకేసుతో సహా దిగాడు. రిక్షావాణ్ణి పంపించి యింట్లోకి జొరబడ్డాడు. యితగాడు గురుద్యోగికి దూరపుచుట్టం. కానీ చూట్టానికి దగ్గిర చుట్టంలా వుంటాడు. చూట్టానికెప్పుడూ వస్తాడు. పేరు ముక్తేశ్వర్రావు. ముక్తిమార్గాలంటే నమ్మకం లేదుగానీ విముక్తిమార్గాలు మాత్రం బోల్డు తెల్సు.

ఇతగాడికి పట్టువిడుపు తెల్సు. ఆ విద్య చిన్నప్పణ్ణించి తెల్సు. చిన్నప్పుడేది కావాల్సొచ్చినా 'ఏడుపు' అనే సాధనాన్ని పట్టుకునేవాడు. పెద్దవాళ్ళొక్కొక్కప్పుడు అతిగా ఏడిస్తే అడిగింది పెట్టకుండా నాలుక్కొట్టేవాళ్ళు. అందుకని ఏడుపునంతగా పట్టుకోకుండా మోతాదు మించుతోందనగానే విడిచిపెట్టేవాడు. పెద్దయ్యాక్కూడా మనుషుల్ని పట్టుకోవడంలో 'పట్టు—విడుపు' ప్రదర్శించటం నేర్చుకున్నాడు. రైలు ప్రయాణాల్లో మొదలైన యీ 'పట్టూ—విడుపూ' సూత్రం అతగాడి జీవిత ప్రయాణంలో కూడా ఓ ఆదర్శ సూత్రంగా నిలబడిపోయింది. రైళ్ళల్లో తిరగాల్సొచ్చినప్పుడు ప్లాట్‌ఫారంమీద కూర్చున్నంతసేపూ చుట్టూతా వున్న ప్రయాణీకుల్నందర్నీ పలకరించి అందరిచేత తన సామాన్లు కాపలా కాయించుకునేవాడు. ప్లాట్‌ఫారం స్నేహానికి ప్రాతిపదికగా 'రైళ్ళు—అవి ఆలశ్యముగ నే వచ్చును' అన్న దానిమీద ప్రసంగించేవాడు. ఎప్పుడూ ఏవో జోకయినా చుట్టూతా వున్నవాళ్ళు కట్టకట్టుకుని కిలకిలా నవ్వేవాళ్ళు. ఆ నవ్వేటప్పుడు కొందరు మొహమాటం కోసం మొహం ఎర్రబడేటట్లు మాటిమాటికీ నవ్వేవాళ్ళు. ఇలా నవ్వినవాళ్ళని గట్టిగా పట్టుకునేవాడు. వాళ్ళు మొహమాటానికి పడి చచ్చేవాళ్ళని రూఢిచేసుకున్న తర్వాత వాళ్ళనా సామాన్ల దగ్గిర కాపలా పెట్టి యితగాడు ప్లాటుఫారాలన్నీ తిరిగేవాడు. ఆ మొహమాటస్తులెంతటివాళ్ళంటె యితగాడు ప్లాట్‌ఫారాల మీద తిరుగుతుంటె వాళ్ళకి కాఫీ తాగాలనిపించి పక్కనేవున్న స్టాల్‌దగ్గిరికెళ్ళి తాగుతూండగా దూరానితగాడొస్తున్నట్టు కనిపిస్తే కాఫీ ఓ గుక్కలో తాగేసి బుద్ధిమంతుళ్ళమాదిరొచ్చి సామానుల దగ్గిర కూర్చుంటారు. లేకపోతే అతగాడొచ్చి 'అయ్యో ... అట్టా సామానొదిలి వెళ్ళొచ్చునా? దొంగలుంటారు' అని ఓ వంద దొంగతనాల గురించి లెక్చెరిచ్చి మెల్లగా మందలిస్తాడు. రైలొచ్చేంతవరకిట్టా

వీళ్ళ వాకట్టేసి 'సామాన్లు కాపలా కాయించుకుని రైలొచ్చేముందు తన సామాన్లు పుచ్చుకుని జనంలో కల్సిపోయేవాడు. కల్సిపోతూ పోతూ, 'మీరెక్కే పెట్టెలో ఖాళీగావుంటె కొంచెం వచ్చి చెప్పండి' అనేవాడు. ఖాళీ గనక వుండేటట్లయితే మొహమాటస్తులితగాడి మొహం వెతుక్కుంటూవచ్చి చెప్పేవాళ్ళు అట్లా కాకుండా యితగాడికి సీటుదొరికి మొహమాటస్తులకి దొరక్కపోతే యితగాడు వాళ్ళవేపే చూసేవాడుకాదు. విండో తలుపు మూసో, ఏవిడో సంచివో పక్కన పెట్టుకునో, 'అబ్బే.. యిక్కడ సామాను దాచుకున్నాం...... తలదాచుకునేందుకు చోట్లేదు. మీరు కూడా ఏం బాధపడ్తారు. ఆముందు పెట్టెల్లోకి వెళ్ళండి' అని వాళ్ళొంక చూడకుండా పేపర్తీసేవాడు. యిలా ఎక్కడికక్కడ మనుషుల్ని పట్టటంలోనూ విడిచిపెట్టటంలోనూ యితగాడికి చిన్నప్పట్నుంచీ తర్ఫీదు దొరికింది. వీళ్ళవంశంలోనే పట్టుకునే పట్టుబడుంది. యితగాడికో బాబాయుండేవాడు. అతగాడి చేతులెప్పుడూ రోజుకోవంద మందిని పట్టుకునేవి అలా ఓ వెయ్యి మందిని పట్టుకుని అతగాడు వాళ్ళ చిరునామాల్ని తీసుకుని పెద్ద పుస్తకం నిండా రాసుకుని జేబులో పెట్టుకునేవాడు. కొన్నివందల పెద్దతలకాయలతగాడి జేబులో వుండేవాళ్ళు. ఒక చిన్న జాబురాస్తే ఎంతపనయినా చేసిపారేసి, వుత్తరం రాసిపారేసినా రితగాడికి అట్టా డైరీ తీసుకుని వుత్తరం రాసి పన్లు చేయించుకుని పైకెక్కేశాడు. డైరీలో వున్నవాళ్ళందర్నీ ఏడాదికోసారి పలకరించి మర్చిపోవద్దని చెప్పేవాడు. ఆ రెండు పార్లలో మొదటి సంవత్సరం మొదట్లో లిఖితపూర్వకంగా జరిగేది. 'నూతనసంవత్సర శుభాకాంక్ష' లని పంపేవాడు. తర్వాత ఏడాది చివర్లో తనకున్న శలవంతా ఒకసారి తీసుకుని జేబులో మిత్రుల్ని ముఖాముఖీ పలకరించేవాడు. కానీ అతగాడు మిత్రుల్ని పట్టటంవే నేర్చున్నాడు గానీ వాళ్ళని వదిలించుకోటం విదిలించుకోటం నేర్చుకోలేదు. 'పట్టు—విడుపు' అలవాటు అతగాడికి లేకపోవటంతో అతిగాడు పైకెళ్తుంటె కిందున్న మిత్రులంతా అతగాణ్ణి పట్టుకుని పన్లు చేయించుకోవాలని చూసేవారు. దాంతో యీ పట్టుకునే పని అతగాడికి బాగా శ్రమతో కూడిందిగా పరిణమించింది. అభిమన్యుడికి పద్మవ్యూహం లోపలికెళ్ళటంవేగాని రావటం తెలియనట్టు యితగాడికి పట్టుకోవటంవే కాని వదిలించుకోవటం తెలియలేదు. బాబాయి అనుభవాన్ని ఆసరాగా తీసుకుని ముక్తేశ్వర్రావ్ 'విడుపు' అనే సూత్రాన్ని కూడా జత చేసుకున్నాడు. మిత్రుల్నిట్టా పట్టుకుని వాళ్ళల్లో తనకన్నా కిందున్న వాళ్ళని వదిలించుకునేవాడు. వాళ్ళట్టా వదలకపోతే విదిలించుకునేవాడు. దాంతో అతగాడు పట్టుకున్న వాళ్ళంతా అతగాడి కుపయోగించే వాళ్ళే కానీ అతగాణ్ణుపయోగించుకునే వాళ్ళు లేరు. యిలా పైనున్నవాళ్ళనీ, పనికొచ్చే వాళ్ళనీ పట్టుకుంటూ తన దగ్గిరకి పనికొచ్చేవాళ్ళని పెట్టుకుంటూ యితగాడు నిచ్చెనెక్కేశాడు. యితగాడికి హోదాలో వున్న వాళ్ళల్లో పనికిరాని వాడులేదు. యితగాడు పన్చేసేదో ప్రయివేటుకంపెనీలో. రైల్లో కంపెనీ ఖర్చుల్తో ఫస్టుక్లాసులో తిరుగుతూ ఫస్టుక్లాసులో వున్న అందరి అడ్రసుల్లూ తీసుకుంటాడు. యిందులో ఆర్మీ ఆఫీసర్ల దగ్గర్నుంచి, కార్మికసంఘ కార్యదర్శులదాకా వుంటారు. 'థర్డు క్లాసులో ప్రజలెందుకు ప్రయాణాలేస్తారో అర్థంకాదు' అని ఓ కామెంటు పారేస్తే పక్కనున్న యింకో ఆయన తనాఫీసు కెళ్ళంగానే మొదటిగాచేసే పని టి. ఎ బిల్ సబ్మిట్ చెయ్యటంవే కాబట్టి, అది పూర్తిచేసుకుంటున్నవాడల్లా తలెత్తి 'అవునండీ!...నాకీ ప్రపంచంలో అర్థంకాని విషయం అదొక్కటే' అని ఓ నవ్వు పారేసి ఆ బిల్లు బేగ్‌లో పారేస్తాడు. ఆ పక్కనే కూర్చున్న యింకో రైల్వే వుద్యోగి 'నాకీ థర్డుక్లాసులో ప్రయాణం చెయ్యటం అంటే పరమ అసహ్యం.. నేనెప్పుడూ ఫస్టుక్లాసులోనే చేస్తాను' అంటాడు. పరువుకోసం పట్టుబట్టి ఫస్టుక్లాసు టిక్కెట్టు కొనుక్కుని 'యింతెందుకు ఖర్చుపెట్టానా ?' అని మథనపడ్తున్న ఓ ప్రొఫెసరుగారు ఎంతెక్కువ ఖర్చుపెట్టాడో లెక్కేసుకునేందుకు రైల్వే గైడ్ చివరిపేజీల్చూస్తూ—

'అవునండీ...ఆ క్లాసులో ఎలా నిలబడి ప్రయాణం చేస్తారో తెలీదు...అయినా వాళ్ళు మాత్రం ఏం చేస్తార్లెండి. యీ రేట్లు చూడండి—యీ చివరి పేజీలో యిచ్చారు. కొన్నేళ్ళక్రితం బెంగుళూర్నుంచి ఫస్టుక్లాసు టిక్కెట్టు యిప్పుడున్న దాంట్లో మూడొంతు లుండేది. నానాటికీ రైళ్ళేమో ముసలమ్మలాగ్గా నడుస్తుంటె రేట్లేమో మిస్సైల్సులా దూసుకుపోతున్నయ్ పైకి...' అంటూ నవ్వేశాడు. పక్కనున్న వాళ్ళంతా ఫెళఫెళా నవ్వారు. ముక్తేశ్వర్రావు మరీ మరీ నవ్వి—

'రైళ్ళ నడకమీద పరిశోత్త జోకేశారు, మీరు ప్రొఫెసర్‌గారే అయ్యుంటారు. అవునా ? లేకపోతే అందరికీ యీ హారిజినాల్టి వస్తుందా' అంటూ అతగాడడ్రసు తీసుకున్నాడు... యిలా ఓ గ్రూపుని చేర్చి వాళ్ళతో బాతాఖానీకొట్టి వాళ్ళ అడ్రసులు పట్టుకుని జేబులో పెట్టుకునేవాడు. యితగాడి తండ్రిక్కూడా 'పట్టు—విడుపు' పట్టుబడింది. అతగాడికి చిన్నప్పట్నుంచే డబ్బు సంపాదించాలనే ధ్యాసుండేది. 'చదువుకోరా, పైకొస్తావ్' అని ఎవరైనా అంటే—

'ఫలానా వరహాలు చదువుకున్నాడా ? అయినా అతగాడు పైకొచ్చాడా లేదా ? ప్రస్తుతం మూడో అంతస్థులో కూర్చుంటున్నాడు. రేపి నాలుగో అంతస్థు పూర్తవ్వంగానే పైకెళ్ళి దాంట్లో కూర్చుంటాడుగదా ... అతగాడి కింది భాగాల్లో యిద్దరు ముగ్గురు లెక్చరర్లు అద్దెకుంటున్నారు. వాళ్ళింకా కిందేఉంటున్నారు గదా ? మరి వరహాలేమో పైకొస్తూనే వున్నాడు గదా' అని చెప్పుకుపోయేవాడు. యితగాడు చెప్పేవన్నీ యిలాంటి వుదాహరణలే. రోజూ స్కూలు కెడ్తూ యిలాంటి మనుషుల్నే చూసేవాడు. కిళ్ళీకొట్టు పెట్టుకున్న రౌడీ రంగడి టెర్లిన్‌షర్టు దాని జేబులోంచి కనిపించే పదిరూపాయల నోట్లు, వాడి మెళ్ళో కనిపించే బంగారం గొలుసు ఎన్నోసార్లు చూసేవాడు. 'లోపలున్నదంతా పైక్కనిపించేట్టు టెర్లిన్ షర్టేసుకున్నాడు, యితగాడెంతపైకొచ్చాడో గందా' అనుకొని—

'రౌడీ రంగడుగారూ ! మీరేం చదువుకున్నారు' అనడిగేడొకసారి పిప్పరమెంటు బిళ్ళ కొనుక్కుంటూ, రౌడీ రంగడు

# గురుద్యోగ పర్వం

అర్నాగేశ్వరరావులా భయపెట్టేట్టు నవ్వి—

'చదువేందిరా నవ్నాపీ... పైకొచ్చేచదువు బళ్ళల్లో వున్న పంతుళ్ళు చెబితే ఆళ్ళట్టా ఎందుకుంటార్రా ఎర్రిమొగవా' అన్నాడు.

'వీడ్నంపతెగా వీడెంత పైకొచ్చేశాడు? లేకపోతే 'రౌడీ రంగడుగారూ' అనిపిలిస్తే యిన్ని తడవలు 'ఏరా' అని ఎలా పిలవగల్డు. బళ్ళో మేష్టరు కూడా అన్నిసార్లన్నేడు. కాబట్టి వీడు మేష్టర్లకంటె పైకొచ్చేశాడన్న మాట' అని అనుకొని చదువుకీ పైకొస్తానికీ ఏం సంబంధం లేదు అని నిర్ణయించుకున్నాడు...


అతగాడందుకుని ధర్డుఫారం ఓసారి తప్పంగానే 'యిక్కడింకో ఏడాది కూర్చుని మళ్ళీ వేస్టుచేసేబదులు యీ ఏడాదిలో నలుగుర్ని పట్టుకోవచ్చు. ఆ తర్వాత వాళ్ళదగ్గర నోట్లు రాసి రూపాయినోట్లు పుచ్చుకోవచ్చు డబ్బు సామాన్యంగా చదువురాని, చదువులేనివాళ్ళ దగ్గరుంటోందిట. నాకు నోట్లు రాసే చదువొచ్చుగందా. అందుకని యిచ్చేవాడికీ, పుచ్చుకునే నాకూ తప్ప చూసేవాడెవరికీ తెలియకుండా నోట్లు రాసి డబ్బు తెచ్చుకుంటాను దానికీ చదువు చాల్లే' అని డబ్బున్నవాళ్ళ చుట్టూ తిరిగి వాళ్ళని పట్టుకోటం మొదలెట్టాడు. యితగాడికి చిన్నప్పణ్ణుంచి డబ్బు తాపత్రయం ఎక్కువ. సంపాదించటం మానవధర్మం. చదువుకోకుండా సంపాదిస్తే యింకా గొప్ప. అదీగాక చదువుకుంటె సంపాదించటం జరగదు కూడాను. అందుకని మనం చదువుకోకుండా సంపాదించాలని ఆలోచించేవాడు. యితగాడి అమ్మా, నాన్న యితగాడికి అన్నప్రాసవ్వేసి యితగాడికి అన్నంరుచి చూపించి, అభిరుచి దేంట్లోవుందో చూస్తానికని ఎదురుగా పీటమీద పుస్తకాలన్నీ అమర్చారు. యితగాడి తండ్రికి చదువుపిచ్చి. కొడుకు లెక్కల్తోసుకు చదువుతాడా, యింజనీరింగు చదువుతాడా, బిజినెస్ మేనేజిమెంటు చదువుతాడా అని ఆ పుస్తకాలన్నీ తెచ్చి ఎదురుగా పెట్టాడు ముక్తేశ్వర్రావు తండ్రి, తల్లీవొడిలో పడుకుని వాటొంక రెండుసార్లుచూసి మొహం చిట్లించాడు. పసివెధవ వాట్నసలు చూళ్ళేదేమో నని వాటిమీద మోగించారు. ఆ మోతవిని అటువేపు తిరిగి నవ్వాడితగాడు. 'ఆ పుస్తకాల్లో ఏంవుంది వాటి న్నమ్మికుంటె పైకొచ్చినట్టే' అని ఓనవ్వు నవ్వాడు

చివరి కిలాకాదని యితగాడి మేనమామొచ్చి యితగాణ్ణెత్తుకుని చేతుల్నిపట్టుకు లాగి ఆ పుస్తకాలదగ్గరుంచాడు. మేనమామవట్లా లాగుతుంటె యితగాడు గిలగిల్లాడి పోయాడు.

'నన్నేం చక్కగా దర్జాగా బతకనివ్వరా? యీ చదువు లంటగట్టి నన్నొక సంపాదనలేని చవట వ్వెద్దామనుకున్నారా?' అని అరవలేక పోయాడు కానీ చేతులు యివతలికి లాక్కున్నాడు. పెద్దపెట్టున ఏడ్చాడు. తనంతట తను పుస్తకాలు ముట్టుకునేట్టు లేడని మేనమామ యితగాడి చేతులు పట్టుకుని కళ్ళుమూసుకుని 'అక్కయ్యా ... మీరీ పుస్తకాలు అటూ యిటూ మార్చండి నేను కళ్ళుమూసుకుని వీడిచెయ్యి తాకిస్తాను. అప్పుడు తెలుస్తుంది' అన్నాడు. మేనమామ చంకలో వున్న యితగాడు విలవిల్లాడిపోయి అమ్మో, నాకేది దారి? నా చేతికి బలవంతంగా యీ చదువు నంటగట్తున్నారు. మొదటిగా ఏది ముట్టుకుంటే అదే జీవితాంతం ముట్టుకోవాల్సొస్తుందిట నాకేదిగతి' అనుకొని ఏడుస్తూ ఆలోచించటం మొదలెట్టాడు. అప్పుడితగాడికి కళ్ళు మూసుకున్న మేనమామ జేబులోని పదిరూపాయల కాగితం కనిపించింది దాన్ని లాక్కుని గట్టిగా పట్టుకున్నాడు.

యిట్టా డబ్బుమీ దాపేక్ష పుట్టేటప్పణ్ణుంచే వుంచుకుని, దాన్ని పెంచుకుని నోట్లురాసి డబ్బు సంపాదించాడు. సంపాదనంతా పెళ్ళాంపేరరాసి ఓ రాత్రికాకుండా పగలు గుటుక్కున చచ్చిపోయాడు. అతగాడు 'డబ్బుకి పడిచస్తాడు' అనే వాళ్ళందరూ. దాంట్లో నిజంవెంతో సరిగాతెలీదు గాని ఒక సంగతిమాత్రం నిజం. అతగాడు మేడమీంచిదూకి చచ్చాడు అదెట్టా జరిగిందంటె – ఎవడో మాటామాటా చెప్ప 'ఆ మేడమీంచి దూకితే అయిదొంద లిస్తా' నన్నాట్ట' యితగాడు 'అయితే యిటివ్వు' అని అవి తీసుకుని మేడెక్కి కిందకి దూకబోయి బోర్లాపడి చచ్చిపోయాడు. అప్పణ్ణుంచీ అతగాణ్ణి 'డబ్బుకిపడి చచ్చాడు' అనేవాళ్ళు.

అలాంటి ఆస్తికి వారసుడిగా వచ్చిన ముక్తేశ్వర్రావ్ సంపాదన స్ట్రేటజీ కొంచెమ్మార్చాడు. సంపాదనే కాకుండా కొంచెం హోదా కూడా వుండాలనుకునేవాడు. చిన్నప్పుడు ముక్తేశ్వర్రావుతండ్రి ముక్తేశ్వ



రావుని నోట్లురాసే వ్యాపారంలోకి దింపుదామనుకున్నాడు. అందుకని అన్నప్రాసనప్పుడు యితగాడిముందు తెల్ల కాగితాల మీద వంద, రెండొందలు, మూడొందలు... యిట్లా అంకెలు వేసివుంచాడు. కొడుకెంత పెద్ద నోట్లురాసి పెద్దవాడవుతాడో చూద్దామనుకున్నాడు, యివన్నీ ముక్తేశ్వర్రావు ముందుంచి—

'మా నాన్నవికాదూ.. యిందులో ఏదో ఒకటి తీసుకో' అన్నాడు. యితగాడా నోట్లవంక చూసి — 'నాన్నా! ఏవిటి నీ వుద్దేశ్యం? ... యీ నోట్లు నేను ముట్టుకుంటె నువ్వురాసిన నోట్లు నేను తీర్చాలనా నీ వుద్దేశ్యం' అన్నాడు. యితగాడికి మనుష్యుల్ని, ఎంత దగ్గరవాళ్లనయినా నమ్మకూడదనే సద్బుద్ధి అప్పట్నుంచే వుంది. యిందాక గురుద్యోగింట్లోకొచ్చేటప్పుడుకూడా రిక్షావాడి దగ్గర చిల్లర తీసుకున్న తర్వాతనే రూపాయి కాగితం అతగాడ్చేతిలో పెట్టాడు... యీ మాటలువిన్న ముక్తేశ్వర్రావు తండ్రి—

'అదేం కాదురా చంటోడా! నువ్వెంత పెద్దనోట్లురాసి ఎంత తొందర్లో పైకొస్తావో చూట్టానికి అద్సరే ... నోట్లు తీర్చటం అంటున్నావేవిటి? నేనే తీర్చదల్చుకోలేదు, నీకేం ఖర్మ తీర్చటానికి? 'నోట్లు తీర్చటం' అంటూ ఆలోచిస్తున్నావ్; నీక్కూడా ఆనోట్లు రాయించుకున్న వాళ్లలా పిచ్చేవన్నా పట్టిందా?... అదేంకాదు గానీ...మా అమ్మవికదూ ... వీట్లో ఏదో ఒకటి తీసుకో' అన్నాడు.

ముక్తేశ్వర్రావు తండ్రొంక చూసి—

'నాన్నా! నీ మాటల్నమ్మను. యిందాక 'మా నాన్నవికదూ' అన్నావ్; యిప్పుడేమో 'మా అమ్మవికదూ' అంటున్నావ్. అప్పుడే ప్లేటు ఫిరాయించేశావ్. యిప్పుడు నేనా నోట్లు ముట్టుకుంటె తీర్చాలని అర్థం కాదు అంటున్నావ్; రేపు తీర్చమనచ్చు. అందుకని నేనవి ముట్టుకోను... అయినా నువ్వు నోట్లు తీర్చనంటున్నావ్ గందా ... పైగా ఆమాట నిజం అనికూడా అంటున్నావ్. సరే కాస్సేపు నిజం అనే అనుకుందాం. నువ్వు నోట్లు తీర్చకుండా రూపాయినోట్లన్నీ నా పేరేరాసి పోతావనుకుందాం ... కానీ నువ్వు నోట్లు తీర్చకపోతే నాచేత మళ్లీ నోటెవరు రాయించు



కుంటాడు? ... అందుకని నేను నోట్ల వ్యాపారం జోలికేపోను; యిప్పుడీ నోట్ల దాపుకీ పోను నే నింకోవ్యాపారం చేస్తాను' అంటూ ఆ మూలకి పొకెళ్లి, ఓ డైరీ, ఓ పెన్నూ పట్టుకొచ్చాడు.

'ఏంటే యీగాడనేది?...చదువుకుంటానంటాడా ఏం ఖర్మ' అని తల బాదుకున్నాడు తండ్రి ముక్తేశ్వర్రావ్ నవ్వి — 'నేనంత తెలివి తక్కువ్వాణ్ని గాన్నాన్నా. తక్కువగా చదువుకుని ఎక్కువ సంపాదిస్తాను. ఎత్తునున్నవాళ్లని పట్టుకుని పైకెక్కుతాను. పైనున్నవాళ్ల అడ్రసు తీసుకుని డైరీలో రాసుకుని, డైరీతో బాటు వాళనికూడా జేబులో పెట్టుకుని వాళ్ల నడ్డంపెట్టుకుని, వాళ్ల చేత నిచ్చెన్ను పట్టించుకుని నిచ్చెనెక్కేస్తాను' అని కిలకిలా నవ్వాడు ముక్తేశ్వర్రావ్. యితగాడి మాటల్లో తండ్రికి నమ్మకం కుదిరింది. డైరీ పుచ్చుకోవటం చదువుకోటానిక్కాదని నమ్మాడు; ఎందుకంటె చిన్నపణ్నుంచి ముక్తేశ్వర్రావుకి తండ్రి మాదిరి డబ్బుమీదే దృష్టి. యింత డబ్బాపేక్ష నెవ్వడూ చదువుకోడని తండ్రికి తెల్సు. అందులో ముక్తేశ్వర్రావుకి డబ్బంటే బోల్డభిమానం. ఆ సంగతి అతగాడు పుట్టంగానే తెల్సింది. పుడ్తూనే ముక్తేశ్వర్రావు 'కేరు కేరు' అనకుండా 'కారు కారు' అన్నాడు. కార్లెక్కాలని చిన్నప్పట్నించే కోరిక. అసలు పుడ్తూనే కార్లో కూర్చున్నాడు. యితగాడి తండ్రి 'హాస్పిటల్ కెందుకు? డబ్బు ఖర్చు' అని అనుకుని పదిమందితో మాత్రం 'హాస్పిటల్ నాకు నచ్చదండీ. డాక్టరమ్మనింటికే తెస్తా'నన్న పెద్దమనిషి పెళ్లాం నెప్పులు పడ్తుంటె వరండాలో తిరుగుతూ కూర్చున్నాడు. కాస్సేపు తిరుగుతూ కాస్సేపు కూర్చుంటున్నాడు.

'ఏవిటయ్యా! వెళ్లి డాక్టరమ్మని తీసుకురాక' అని పక్కింటి పరంధామయ్య కసురుకుంటె—

'ఏం చెయ్యనండీ! కాళ్లాట్టంలేదు' అంటూ కుర్చీలో కూర్చున్నాడు.

'కాళ్లాట్టంలేదా? అయితే వుండు' అని పరంధామయ్యగారో టాక్సీని పిల్చి 'కాళ్లాట్టల్లేదన్నావ్‌గా. .యిదిగో యీ టాక్సీలో వెళ్లి డాక్టరమ్మన్తీసుకురా' అన్నాడు... పక్కింటి పరంధామయ్యగారు పక్కవాళ్లకి మాత్రం బాగా ఖర్చయ్యే మార్గాల్చెప్తాడు. తనెవ్వరికీ కార్డు కూడా రాయడు. కానీ పక్కవాళ్లతో మాత్రం 'ఏవుందండీ ...ఓ నాలుగురూపాయలు పారేసి ట్రంక్ కాల్చేస్తే సరి' అంటాడు. రిక్షా కూడా ఎక్కని పరంధామయ్య పక్కవాళ్లతో 'ఏవిటయ్యా.. దీనికింత పెద్ద బ్రహ్మాండం చేస్తారు. ఓ టాక్సీ పట్టుకొస్తే పోలా' అంటాడు. పరంధామయ్య డ్రాఫ్ట్స్‌మన్‌గా చేసి రిటయిరయ్యాడు. తను పూరింట్లో వుంటూ కూడా పెద్ద పెద్ద యిళ్లకి ప్లాన్లేశాడు. అదే పద్ధతి రిటయిరయ్యాక కూడా చేస్తున్నాడు... యిప్పుడో టాక్సీన్తీసుకొచ్చి వాకిలిముందు నిలబెట్టాడు.

టాక్సీ మాట వినగానే కడుపులో వున్న ముక్తేశ్వర్రావుకి వుత్సాహం ఎక్కువైంది. పెళ్లాం పక్కనే వున్న పనిమనిషి—

'అయ్యగారూ! అమ్మగారికి నెప్పులెక్కువయినై' అనగానే 'యిదిగో వెడ్తున్నా'నంటూ బయటికి పోబోతున్న అతగాణ్ని జబ్బ పట్టుకులాగి కొట్టొచ్చేట్టు చూసి, కొట్టినంత పనిచేసి—

'ఏం మనిషివయ్యా నువ్వు. ఆవిడకి నెప్పులెక్కువైతే యిప్పుడెళ్లి ఎప్పటికొస్తావ్? ఆవిణ్ని కూడా తీసుకెళ్లు హాస్పిటల్‌కి' అని పరంధామయ్య పనిమనిషి నిచ్చి ఆవిణ్ని కూడా ఎక్కించాడు టాక్సీలోకి...టాక్సీలో కొంతదూరం వెళ్లంగానే

## 18 క్లూలకు తెలుగు అనువాదం

1. ఎక్కడ ఎక్కువ సామర్థ్యం/అవసరం వుంటుందో అక్కడ సామాన్యంగా అధిక మహత్వాకాంక్ష వుంటుంది. ఎక్కడ అధిక మహత్వాకాంక్ష వుంటుందో అక్కడ ఉద్యమానికి, అభివృద్ధికి ప్రేరేపణ వుంటుంది.

2. సమమైన ధర అంతస్థును నిలకడగా వుంచే కీలకం వ్యవసాయ/పరిశ్రమారంగం ఆధీనంలోవుంది

3. ద్వేషంవల్ల యుద్ధాలు జరుగుతాయి అధర్మం / అజ్ఞానం మరియు అపరిచయంనుండి ద్వేషం ఉత్పన్న మవుతుంది.

4. వ్యవహార విషయాలు సవ్యంగా జరిగిపోతున్నప్పుడు దాతృత్వము / ఐక్యత మరియు అవగాహన గురించి ప్రసంగించుట సులభం. బహిరంగ వైరుధ్యంతో హింస, ద్వేషం పెరిగినప్పుడు నిజమైన పరీక్ష ఐయల్పడుతుంది.

5. పూర్వ కీర్తి మనకు ఆత్మవిశ్వాసమును కలిగించ వలెను. కాని అది మనలో ఏ విధమైన సంతృప్తిని / అహంకారమును సృష్టింపరాదు.

6. సాంస్కృతిక / ఆధ్యాత్మిక ఆకాంక్షలు మరియు మానవతా రచనాత్మక ప్రేరణలను పోషించి సంపాదించే నిమిత్తం ఆర్థిక మూలము తగినంత దృఢంగా నుండవలెను.

7. భారతదేశపు ఒకవైపునుండి మరియొక తుది ప్రాంతం వరకు విశ్వాసాలు, వ్యవహారాలు మరియు సామాజిక రీతి రివాజులలో అనేకత / ఐక్యత గలదు అని దర్శింప వచ్చిన వారికెవరికైనా విదితం.

8. అనిత్య మైన దేదైనా సందిగ్ధం / దుఃఖ పూర్ణం.

9. భావనాత్మక/ రాష్ట్రీయ ఏకీకరణ నిమిత్తం మంచి చట్టముల నియామకంకంటె మంచి అవగాహన మంచి అలవాట్లు, మంచి నైతిక ప్రమాణములు నియమించుట చాలా ముఖ్యం.

10. విశ్వాసం / సత్యం ఆధ్యాత్మిక యాత్రా పూర్ణంవల్ల లభించును, బౌద్ధిక వితర్కం వల్లకాదు.

11. తన కృతియందు కళాకారుని శుద్ధత / పూర్ణత దృష్టియొక్క ఉనికి కళయొక్క కృతి నిరంతర ఆకర్షణీయమై వుంటుంది.

12. ముద్రాస్ఫీతి / మందం తరుచుగా అర్థతంత్రమందు బునిమాది రచనా, సంబంధంలో కుప్రబంధాన్ని ప్రకటించుచున్నది.

13. తర్క పూర్ణ / నైతిక విచారణ శక్తి జ్ఞానం యొక్క అన్ని శాఖలకు ఆదర్శమై యున్నది.

14. ఆధ్యాత్మిక మరియు భౌతిక / సామాజిక జీవనం రెండింటా అభివృద్ధికి రహస్యం స్వాతంత్ర్యం.

15. తన అంతరాత్మను అర్పించకుండా ఏ దేశం / ధర్మం అయినా ఏదైనా విదేశ సాంస్కృతిని సంపూర్తిగా అవలంబింప నేరదు.

16. నియతి / విజ్ఞానం స్వయం ఒక చమత్కారం మరియు ఒక రహస్యం.

17. మానవులకు నిజంగా జ్ఞానాభ్యాసంలో వ్యత్యాసంగలదు. కాని అభ్యసించే శక్తిలో సమానులే. వివేకం / ధర్మం ఉపదేశంవల్ల సదాచార ప్రాప్తిని పొందజాలని జాతి యుండదు.

18. కార్యం ఎంత పెద్దదో జవాబుదారి / సఫలత అంత గొప్పది.

## No. 32: 18 CLUES

1. Where there is more **Ability / Opportunity** there is usually more ambition, and where there is more ambition there is an incentive to effort and improvement.
2. For ensuring a stable price level the **Agricultural / Industrial** sector holds the key.
3. Wars arise from hatred and hatred is born out of **Arrogance / Ignorance** and unfamiliarity
4. It is easy to speak of **Charity / Unity** and understanding when things go well The real test comes when violence and hatred erupt in open conflict.
5. The glories of the past must given us confidence, but they must not breed in us any kind of **Complacency / Conceit.**
6. The economic root should be strong enough to nourish and nurture the **Cultural / Spiritual** urges and creative aspirations of humanity.
7. There is a **Diversity / Unity** of beliefs and practices and social customs from one end of India to another which strikes even a casual visitor.
8. Whatever is transitory is **Doubtful / Painful**
9. For **Emotional / National** integration it is more important to form good understanding and good habits and moral standards than to frame good laws.
10. **Faith / Truth** comes at the end of the spiritual pilgrimage, and is not the subject of intellectual discussion.
11. The presence of the vision of **Godliness / Wholeness** of the artist in his work is the perennial charm of a work of art
12. **Inflation / Recession** often indicates basic structural maladjustments in the economy.
13. **Logical / Moral** thinking is the ideal of all branches of knowledge.
14. Freedom is the secret of progress both in **Spiritual and Material / Social** life.
15. No **Nation / Religion** can adopt a foreign culture wholesale without losing its soul
16. **Providence / Science** itself is a marvel and a mystery.
17. Men indeed differ in learning but are equal in the capacity for learning, there is no race which under the guidance of **Reason / Religion** cannot attain to virtue.
18. The bigger the task, the greater the **Responsibility / Victory.**

గమనిక. పై క్లూలు భారతీయ గ్రంథకర్తల, పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తోపాటు లిటక్విడ్ వీక్లీలో ప్రచురించబడును. రు. 6,75,000లు పైగా పంచబడినది.

## గురుద్యోగ పర్వం

ముక్తేశ్వరావు పుట్టాడు. పుట్టగానే 'కారు, కారు' అంటూ రోడ్డుపొడుగునా అరిచాడు.

'నాన్నా...యిది కారే చూడు' అన్నాడు తండ్రి. 'అబద్ధం...యిది టాక్సీ' అన్నాడు ముక్తేశ్వరావ్...

యిలా చిన్నప్పణ్ణించే కారు కావాలంటున్నాడు కాబట్టి యితగాడు డైరీ పట్టున్నది చదువుకువేందు కొడు. యింకేదో గొప్పపవ్వేసానికేనని నమ్మాడు తండ్రి...

అలాంటి ముక్తేశ్వరావ్ బి. ఎ. దాకా చదివి చదవటం ఆపేశాడు. 'డబ్బులొచ్చే వుద్యోగాలకి బి. ఎ చాలు. డబ్బులాని లెక్చరర్లకే ఎం. ఎ కావాలి. పై సంపాదనలేని వుద్యోగం నా కొద్దుగదా. కాబట్టి నాకి బి. ఎ చాలు' అని చదువాపేసి ఓ వుద్యోగం దొరకటంతో పనయిపోయినట్టు కాళ్లు ముడుచుకూర్చోకుండా డైరీ తెరుచుకూర్చుని పెద్దవాళ్ల లిస్టులు తయార్చేసుకుని వాళ్ల యిళ్లల్లో పాక డయ్యేమార్గాలు ఆలోచించటం మొదలెట్టాడు... యితగాడు ముందో అయిదొందల వుద్యోగంలో చేరాడు. దాంట్లో చేరే ముందో పెద్ద తతంగం చేశాడు. యింటర్వ్యూకో రెండు రోజుల ముందే ఆ యింటర్వ్యూ జరిగే వూరెళ్లాడు. యితగాడు రైల్లో అందరి అడ్రసులిస్తుకుంటూండగా యింకోడు కల్పాడు. 'హౌటు సక్సీడ్ యిన్‌ఏన్ యింటర్వ్యూ' అన్న పుస్తకం చదువుతున్నాడతగాడు. 'ఏ యింటర్వ్యూ'కి వడిగాడు ముక్తేశ్వరావు? 'ఫలానా' దాని కన్నా డవతలివాడు. వాడిగా ఉంగా యింటర్వ్యూకే వస్తున్నాట్ట. రెండురోజుల ముందుగా వెళ్లి ఆఫీసు పరిసరాలు అవీ చూసుకుని, రెండురోజులూ యింకా ఏవో పుస్తకాలు చదువుదామనే వుద్దేశ్యంతో బయల్దేరొస్తున్నాట్ట. అదీగాక యితగాడు యింటర్వ్యూ చేసే ఆఫీసుని ఓ రెండ్రోజులు చూడకపోతే కొత్తగా ఫీలయ్యి యింటర్వ్యూ పాడ్చేస్తాట్ట. అదివరకట్లా జరిగిందిట. అందుకని యిప్పుడు ముందే బయల్దేరొస్తున్నాట్ట. ఎం. ఎ. చదివాట్ట. ముక్తేశ్వరావ్ ఖంగారు పడ్డాడు. ఖంగారు పడిందతగాడు

ఎం. ఏ. చదివాడవి కాదు. 'రెండ్రోజులు ముందొచ్చి ఆఫీసు పరిసరాల్లోనే వుండకుంటాడా లేకపోతే ఓ పదిమం దాఫీసర్లని పట్టుకుంటాడేమో' అని ఖంగారుపడ్డాడు. తను ముందు బయల్దేరిందందుకే. వీడూ అలాంటిదానికే బయల్దేరాడా?' అని అనుమానం వచ్చి—'మీరేం పట్టుకొస్తున్నారు? ఏవన్నా రికమండేషను లెటర్లు తెచ్చుకుంటున్నారా? ఎవర్నన్నా పట్టుకున్నారా? ఎవర్నన్నా వెంట బెట్టుకొస్తున్నారా?' అని అడిగాడు ముక్తేశ్వర్రావ్.

అతగాడు—'ఏం పట్టుకొస్తున్నాను?... ఓ పదిపుస్తకాలు పట్టుకొస్తున్నాను. మా తమ్ముడు హైద్రాబాదు చూస్తానంటూ వెంట బడ్డాడుగానీ వెంట పెట్టుకు రాలేదు' అన్నాడు యింకో రెండు పుస్తకాలు హైద్రాబాదులో కొని చదవాలని కూడా అన్నాడు. అతగాడిదగ్గరున్న పది పుస్తకాల్లో అడ్రసులున్న డైరీ లేదని హాయిగా గాలి పీల్చాడు ముక్తేశ్వర్రావు. అతగాడ్తో సంబంధం అంతటితో విడిచిపెట్టేసి పక్కనున్నాయన్ని పట్టుకున్నాడు.

ముక్తేశ్వర్రావు యిలా రెండ్రోజుల ముందే హైద్రాబాదుచేరి ఓ పదిమం దాఫీసర్లని పట్టుకుని అందరిచేతా 'విష్యూ గుడ్‌లక్' అనిపించుకున్నాడు. యిలా యింటర్వ్యూకిముందే ఆఫీసర్లని చూట్టం మంచిదని ముక్తేశ్వర్రావుకి తెల్సు 'ముక్కూ మొహం తెలియని వాళ్లకెవరిస్తారుద్యోగం. అందుకని యింటర్వ్యూకి ముందే ముక్కూ మొహం చూపించాలం'టాడు ముక్తేశ్వర్రావు. అలా యింటర్వ్యూకి ముందే అందర్నీ కల్సుకున్నాడు. వాళ్ళ చేతిలో చెయ్యివేసి షేక్ హేండిచ్చి 'ఒట్టు, ఉద్యోగం నీకే యిస్తాం' అన్నారు... యింటర్వ్యూ రూంలో కెళ్లి అక్కడున్నవాళ్లని ముందే చూసినట్టు మొహం పెట్టకుండా విష్ చేశాడు. వాళ్ళు కూడా యితగాణ్ణి మామూలుగా చూసి—

'వాటీజ్ యువర్ నేమ్?' అన్నారు.

'ఫలానా' అన్నాడు ముక్తేశ్వర్రావు. అందులో వొకాయన క్రితం రోజు ముక్తేశ్వర్రావుతో ఓ గంట కబుర్లు చెప్పినాయన—

# గురుద్యోగ పర్వం

'ఏవిటి నీ పేరు?' అని మళ్లీ అడిగాడు. యీ సెలక్షన్ విషయంలో యితగాడికెక్కువ పవరుంది. ఎలాగో సెలక్టు చేస్తాడు కాబట్టి ముక్తేశ్వర్రావు గురించి తనకేవీ యింతకుముందు తెలియదని అందర్నీ నమ్మించాలని పేరు దగ్గర్నించీ రెండుసార్లడిగి—

'చూశారా...యితగాడ్సంగతేవీ తెలియదు నాకు. యింకో తడవడిగితెగానీ పేరు కూడా తెలియలేదు. పేరు కొత్తగా వుంది కదూ' అని నవ్వాడు చుట్టూతావున్న వాళ్లొంక చూసి...

చివరికా వుద్యోగం ముక్తేశ్వర్రావుకే యిచ్చారు. ఉద్యోగంలో చేరింతర్వాతితగాడో పద్ధతి అమల్లో పెట్టుకున్నాడు. యీ సంవత్సరం యొక్క జాతీయ ఆదాయంలో కొంత శాతం పెట్టుబడి పెడితే తప్ప వచ్చే ఏడాదికూడా యింత ఆదాయం రాదు. అంతకంటె ఎక్కువ పెడితే యింకా ఎక్కువ ఆదాయం వస్తుందన్నది ఆర్థిక శాస్త్రంలో ఒక నియమం. అట్లాగే మనిషి కూడా తను పైకెళ్లాలంటె తన కొచ్చే ఆదాయంలో కొంత తనపైనున్న వాళ్లపైన ఖర్చు పెట్టేందుకు కేటాయించాలి యీ సూత్రం ముక్తేశ్వర్రావుకి ముఖ్య సూత్రం. అందుకే పై వాళ్లందర్నీ పిల్చి పక్షానికో పార్టీ, నెలకో డిన్నరూ యిచ్చేవాడు. పక్షానికో పార్టీ తీసుకున్న ప్రతివాడూ యితగాడి పక్షం చేరేవాడు. నెలనెలా ఓ వంద ఖర్చెట్టటం పై ఏడాదికల్లా జీతంలో రెండొంద లెక్కువ చేయించుకోవటం; యిదీ యితగాడి లక్ష్యం. పైనున్న ప్రతి ఆఫీసరుకీ పార్టీ యిచ్చి తన పన్లు చేయించుకునేవాడు. పై ఆఫీసర్లుండగా వాళ్లనిపట్టి పైకెళ్లక వూరికే కూర్చోటం ఏం నీతి. పై ఆఫీర్లంటె వైకుంఠపాళీలో నిచ్చెన్లలాంటివాళ్లు. వైకుంఠపాళీలో నిచ్చెన్లెక్కి పండటం తప్పా? తప్పు కాదుగదా! మరిక్కడా అంతే' అనే వాడు. చిన్నప్పుడు వైకుంఠపాళీ ఆడేటప్పుడు ఒక్క నిచ్చెనకూడా వదలకుండా ఎక్కి మొట్టమొదటిగా పండేవాడు. అట్లానే యిప్పుడుకూడా ఒక్క పై ఆఫీసర్నికూడా వదలకుండా వుపయోగించుకుంటూ పైకొచ్చేశాడు. యిప్పుడు పదిహేనొందల జీతం...

ముక్తేశ్వర్రావ్ చరిత్ర అంతా విన్న పార్వతి 'చాలా గట్టివాడేనే' అంది. పరమేశ్వరుడు నవ్వి—

'మరేవి టనుకున్నావ్? ముక్తేశ్వర్రావ్ కాకాసుర సంతతివాడు. పూర్వకాలంలో కాకాసురు డొకరోజున అడవుల్లో కొంపలేవీ లేక ఆ కంపనా యీ కంపనా తిరుగుతున్నాడు. కందమూలాలేగాని కంటికింపైన పళ్లేవీ కనిపించలేదు. చివరికా అరణ్యంలో కూర్చున్న సీతాదేవి కాలిబొటన వ్రేలు పండినపండులా కన్పించింది. పండు దొరికిందిగదా అని కొరుక్కుతింటం మొదలెట్టాడు కాకాసురుడు. రాముడికి నిద్రాభంగం అవుతుందని సీత కాకాసురుణ్ణి 'ఆయ్' అని అదిలించకపోవటంవేకాకుండా 'అమ్మా' అని అరవనుకూడా అరవలేదు. కొంతసేపటికి రాముడులేచి కళ్లు నలుపుకుని చూసి కాకాసురుడికన్ను పోగొట్టాడు. దాంతో కాకాసురుడి కోపాతం అబ్బింది. 'మన క్కావల్సినవి మనకి రావాలంటె పైవాడికి నొప్పి పుట్టించకూడదు. అతగాణ్ణి మెప్పించి నొప్పించాలి' అదే విశ్వయించుకున్నా రతగాడి సంతతికూడా వాళ్లే యీ కలియుగంలో మానవులుగాపుట్టి 'కాకా' పడ్తున్నారు అని ఆగాడు పరమేశ్వరుడు...

ముక్తేశ్వర్రావు గురుద్యోగి పక్కనున్న కుర్చీలో కూర్చున్నాడు కూర్చుని చెప్పటం మొదలెట్టాడు: 'గురుద్యోగీ! నువ్వీ ఆఫీసుకి పైనుంచొచ్చావ్ కానీ ప్రమోదరావు కిందున్నావ్. ప్రమోదరావు ప్రవర్తన ప్రతివాడికీ తెల్సిందే నువ్వు తెల్సుకునేందుకు ప్రయత్నం చెయ్యలేదు. అతగాణ్ణి కల్సుకుంటూ వుండాలనే నీకు తోచలేదు. ఫైళ్లు వాటి యిదేతప్ప నీకిదేవీ పట్టలేదు. ఆదివారం కూడా యీ ఆఫీసు భాగోతం ఎందుగ్గానీ ఆ గదిలోవున్న ప్యూనోని పంపించెయ్యి...నీకు ప్రమోదరావు కథ చెబుతాను' అన్నాడు.

గురుద్యోగి ప్యూనోని పంపించాడు. కానీ 'ప్రమోదరావుకథ' చెప్పమని అడక్కుండా.

'ముందు భోజనం కానిద్దాం.. లే' అన్నాడు గురుద్యోగి. యిద్దరూ లోపలికెళ్లారు.

(ఇంకా వుంది)

పెద్దకథ

# విముక్తి



## గురుద్యోగపర్వం

వేళ్ళపల్లి వెంకటలక్ష్మీనారాయణ

### 4

ముక్తేశ్వర్రావు ప్రారంభోత్సవంచేశాడు.

ఏదన్నా జ్ఞానోపదేశం చేసే ముందు ముక్తేశ్వర్రావు మూలుగుతాడు. కాస్సేపు సకిలిస్తాడు. తర్వాత 'హఁ' అంటాడు. 'అవును...అదే రివాజు' అంటాడు. యిలాగె యింకా కొన్నంటాడు. అనుకుంటాడు. అవతలివాడు 'ఏం కథ? ... కథేమన్నా చెప్పబోతున్నావా?' అనేవరకూ మూలుగుతూనే వుంటాడు; తల తిప్పుతూనే వుంటాడు. యిప్పుడు కూడా గురుద్యోగి—'ముక్తేశ్వర్రావ్! ముక్త సరిగా మూడు ముక్కల్లో కథ చెపితేసరే ... కిందటిసారొచ్చినప్పుడు కూడా బోల్డు కథల్చెప్పావ్. యిచ్చినమాట తప్పావ్...ఎందుకొచ్చిన కథలు! ఓ నీతుందా నియమంవుందా' అన్నాడు.

ముక్తేశ్వర్రావందుకుని 'నీతి నియమా లేవిటి? నే నెప్పుడూ కూటి కొచ్చే కథలు, గుడ్డ నిచ్చే కథలే చెపుతాను' అన్నాడు. 'యింతకంటె నీతులేఁవుంటయ్' అన్నాడింకా పైగా.

'సరే, త్వరగా మొదలెట్టి త్వరగా తేల్చు' అన్నాడు గురుద్యోగి. ముక్తేశ్వర్రావు గురుద్యోగొంక చూసి కథ చెప్పటం మొదలెట్టాడు:

'గురుద్యోగీ! నీకు పైవాడ్తో కబుర్లు చెప్పటం రాదు. కథలు వింటం అంతకన్నా రాదు. అందుకే పైవాణ్ణి మంచి చేసుకోలేక తలొంచుకుని పని చేసుకుంటున్నావ్. పైవాడేఁవన్నా అంటె తల బాదుకుంటున్నావ్. అందుకే నీ బట్ట తలట్టా వుంది. ఏఁవిటా బట్ట తలచుట్టూ పిట్ట గోడమాదిరి ఎత్తుగావుంది? బొప్పి కట్టిందా? ... తల బాదుకుంటున్నావ్ కదూ?...నేను కిందటితడ వొచ్చినప్పుడా వెనకాల నేపంత అధ్వాన్నంగాలేదు. యిప్పుడక్కడకూడా బొప్పి కట్టింది. కట్టకేం చేస్తుంది రోజూ నెత్తిమీద మొట్టుకుంటుంటె? ... అందుకని నీకే కథ సొంతం చెపుతాను. ముక్త సరిగాకాకుండా నీకు విముక్తిమార్గం దొరికేదాకా చెపుతాను...అట్టా కూర్చో'

'నీపైనున్న ఆఫీసరున్నాడే ... ప్రమోద రావు...వాడు నాకు చిన్నప్పణ్ణించీ తెల్సు. చిన్నప్పుడు బళ్ళో కెళ్ళేటప్పుడు మేఁవందరం గోడలమీద బొమ్మల్చూస్తూ నడుస్తూపోతుంటే వీడికళ్ళెప్పుడూ నేలమీదేవుండేవి. అదివర కెప్పుడో కింద చూస్తూ నడుస్తుంటె డబ్బులో్దొరికినయ్‌ట. డబ్బంటె ఆతగాడికి బోల్డాపేక్ష. అందుకని అప్పట్నించీ—వాడికి కిందిచూపే. యిప్పుడు పెద్దయ్యి పై పోస్టులోకెళ్ళాక్కూడా అతగాడు కింది పీట్ల వేపే చూస్తున్నాడు కింది పీట్లల్లో ఎంత డబ్బొస్తుందో అతగాడికి బాగా తెల్సు. డబ్బంటె అతగాడి కెంతాపేక్షో యీ సంగతి చెబితే నీకే తెల్సిపోతుంది. ప్రమోదరావు పెద్దవాడు. వాళ్ళకి పెద్దగా ఆస్తి లేదు. వాళ్ళ బజార్లోనే పిల్లల్లేని ఒక మొగుడూ పెళ్ళాం వుండేవాళ్ళు. వాళ్ళకి

బోల్డాస్థి. అది కనిపెట్టిన ప్రమోదరావు ఆ యింటిచుట్టూ తిరిగి, అవిణ్ణిచుట్టుకుని, ఆయన్ని పట్టుకున్నాడు. ప్రమోదరావు 'పార్కిన్సన్' కన్నా ఓ మెట్టుపై కెళ్ళినవాడు. పార్కిన్సన్ 'నీ తండ్రిని నువ్వు సెలెక్టు చేసుకోలేవు; కానీ నీ మామని నువ్వు సెలక్టు చేసుకోవచ్చు' అన్నాడు. ప్రమోదరావు 'తండ్రినిమాత్రం ఎందుకు సెలక్టు చేసుకోలేం' అని నెల తిరిగేలోగా వాళ్ళింటికి పెంపకాని కెళ్ళిపోయాడు. 'నేను పెంపకానికెడ్తా'నని ప్రమోదరావు పట్టుబట్టి ఏడుస్తుంటె, తండ్రి ఏడుస్తూ—'నాయనా! నువ్వు పెద్దవాడివి. దత్తు యివ్వన్నా' అని ఎత్తుకున్నాడు. ప్రమోదరావు కిందికి దిగి—

'నాన్నా! యిదే నిన్నిట్లా ఆఖరిసారి పిలవటం. నేను పెంపకానికెళ్ళేది ఖాయం. నిన్ను నమ్ముకుంటె మిగిలేది అస్థికలేగా? వాళ్ళ నమ్ముకుంటె బోల్డాస్థి మిగిల్చిపోతారు' అని సంచీలో గుడ్డలు పెట్టుకుని వాళ్ళింటి కెళ్ళిపోయాడు..

అలాంటి ప్రమోదరావు • డబ్బుకోసం నిన్ను పీడిస్తున్నాడంటె ఆశ్చర్యంలేదు ప్రమోదరావుకి ప్రమోదం కల్గించావంటె నువ్వేంచేసినా ఆమోదిస్తాడు; ఏం చెయ్యకపోయినా ఆమోదిస్తాడు, ప్రమోషన్ను కూడా తెప్పిస్తాడు అలా కాకపోతే ప్రమోదరావుతో చాలా ప్రమాదం. అదే గుర్తుంచుకో...అయినా నువ్వు మాత్రం యిదేం పని! నీ సీటు బంగారంలాంటి సీటు. ఎంతో పట్టచ్చు; నువ్వెంత తినిపెట్టినా వాడికేగాక నాలాటివాళ్ళకో నలుగురికి పెట్టొచ్చు. అలాంటిది నువ్వు తినవ్; యింకోణ్ణి తిన్నివ్వవ్ ... అసల్నా అనుమానం నీకీ సీటు మహిమ్మ తెలియదేమోనని. అందుకే గుడ్డివాడిచేతిలో దీపంలా యిట్లావుంది యీ సీటు మహత్యం చెపుతాను విను: పదేళ్ళనాడు పెద్దయ్య యీ సీట్లో రిటయిరయ్యాడు. పెద్దబజార్లో మూడంతస్తుల మేడుందే అది యీ సీట్లోకొచ్చాకే కట్టాడు. మార్కండేయు'లని మొన్ననే రిటయిరయ్యాడు. యింకో రెండేళ్ళకి రిటయిరవుతాడనగా యీ సీట్లోంచి పై సీట్లోకి ప్రమోషనిచ్చారు. ప్రమోషనొచ్చిందని మార్కండేయు లెగిరి గంతెయ్యలేదు.

# గురుద్యోగ పర్వం

ప్రమోషనొద్దన్నాడని తనని చూసి కళ్లల్లో నిప్పులు పోసుకుని తన నోట్లో దుమ్ముకొట్టారని, తన జేబుకొట్టేశారని వాపోయాడు. వెంటనే మర్రోజు పైకెళ్ళి మరోఅయిదొందలు ఖర్చుపెట్టి ప్రమోషనురద్దు చేయించుకొచ్చాడు. అట్లా మార్కండేయులు — రిటయిరయ్యేదాకా యీ సీటుని భక్తమార్కండేయుడు శివ లింగాన్ని కరుచుకూర్చున్నట్టు కూర్చున్నాడు. ప్రమోషనొచ్చినా ఎందుకొదులుకున్నాడు? పైకెడితే మహా అయితే ఓ వందెక్కువొచ్చేను. కానీ అతగాడికి పెళ్ళి చెయ్యాల్సిన యిద్దరు కూతుళ్ళున్నారు. యీ సీట్లోవుంటె యీ



రెండేళ్ళల్లో వాళ్ళిద్దరికీ మంచి సంబంధాలే వచ్చు అట్లానే తెచ్చాడు కూడాను. లేకపోతే కాళ్ళరిగి పోయేట్టు విరిగి పోయేట్టు తిరగాల్సొచ్చేది సంబంధాల కోసం. కాళ్ళరిగిపోలేదు కాబట్టి యిప్పుడా సెంటర్లో కట్టుకున్న యింట్లో కాలుమీద కాలేసుక్కూర్చుంటున్నాడు; , వేడుకుంటున్నాడు కూడా...అలాంటి సీట్లో కూర్చుని నువ్వు ప్రమోదరావునిట్లా ఏడిపిస్తుంటె అతగాడికి కోపంరాదూ? అందులోనూ సీటు విలువ తెల్సున్నవాడు; ఎట్టా నిలవగల్డు చెప్పు? ఆపని యిప్పుడతగాడు చెయ్యలేడు గందా మరి? ఎందుకంటె యిప్పుడతగాడి రూంలో కెవ్వడూ వెళ్ళడుగదా? గాలికూడా వెళ్ళటానికి వీల్లేని 'ఎయిర్ కండిషన్డు రూం'లోకూర్చుంటాడుగదా మరి. అయినా యీ సీటు మహిమ తెల్సినవాడు కాబట్టి నువ్విట్టా వేస్టుచేస్తుంటె ఎయిర్ కండిషన్డ్ గదిలో కూర్చుని కూడా వేడెక్కిపోతున్నాడు. ప్రమోషనొచ్చేముందు ప్రమోదరావీ సీట్లోనే వుండేవాడు. ప్రమోషనొచ్చిపై సీట్లో కెళ్ళేటప్పుడు కిందివాళ్ళు పార్టీయిచ్చి, 'ఓ రెండు ముక్కలు మాట్లాడండి' అన్నారు. 'రెండు కాదు, ఒక్కముక్క కూడా రావటల్లే'దన్నాడు ప్రమోదరావు, అలా అంటునే కాకుండా భోరుమని ఏడ్చాడు. యీ సీట్లన్నిటినీ, మిమ్మల్ని, , ముఖ్యంగా బంగారం లాంటి యీ సీటుని వొదిలి వెళ్ళాలంటె ఏడుపొస్తోందన్నాడు. ఆ సీట్లో ఎన్నో ఏళ్ళుగా వున్నానన్నాడు. ఎన్నోవేలు తిన్నానన్నాడు. యింకెన్నోవేలు తిందామనుకున్నానన్నాడు. కానీ ఏమో, దైవం వకటే తల్చినా పైవాళ్ళు వేరొకటి తల్చారన్నాడు. అని మళ్ళీ భోరుమని ఏడ్చాడు. యిలా మాటి మాటికీ భోరుమంటుంటె పక్కవాళ్ళలోంచొకడొచ్చి, 'ఏమిటీ భోరు? ఎందుకలా బెంబేలుపడిపోతారు? ఏం బెంగెట్టుకోకండి మీకొచ్చిన లోటేంలేదు. యిక్కడ మేం వున్నాం; యిక్కడి విషయాలు మేంచూసుకుంటాం; మా కొదిలెయ్యండి, అంటె వచ్చేదంతా మా కొదలమనికాదు. మేం వేటాడ్తా మీ వాటామీకిస్తాం. అలాంటివన్నీ మనం మనం చూసుకుందాం. మీరలా ఏడవకండి, సీటుకే అపశకునం మీరు సంతోషంగా పైసీటు కెళ్ళండి' అన్నాడు. ప్రమోదరావు సీటొదిలెడ్తానికి భోరు, భోరుమనేడుస్తుంటె యితగాడెప్పుడెప్పుడా సీట్లో కూర్చునేది అని 'ఆవురావు'రుమంటున్నాడు. యితగాడా మర్రోజు పొద్దున్నే ఆఫీసుకొచ్చి ఆ సీట్లో కూర్చుని—

'ఏడి? ఎవడూ రాడేం? ఏం తేడేం? .. ఎప్పుడు? యింకెప్పుడు?' అని ఆఫీసు ప్యూన్ని గదమాయించటం మొదలెట్టాడు.

'అయ్యా! యిప్పుడెనిమిది కూడా కాలేదు, ఆఫీసు పదిగంటలకి కానీ తియ్యంగదా' లన్నాడు ప్యూను.

'ఆహానా' అని మర్రోజునుంచి తను మాత్రం ఆఫీసుకేడింటికే వస్తానని అందర్తోనూ చెప్పాడు. ఆఫీసుకి పనిమీ

దొచ్చేవాళ్ళందరికి చెప్పించాడు. యిలా ముందుగా రాషటం యితగాడికి రెండు విధాల కలిసొచ్చింది. పైవాళ్ళు 'ఎంత సిన్సియారిటీ' అనుకున్నారు. పనికొచ్చే వాళ్ళల్లో పనికొచ్చే వాళ్ళతో—

'చూడండయ్యా...మీ కోసం యిప్పుడొచ్చి చేస్తున్నాను. బ్యాంక్‌లాంటి వాటిల్లో ఎక్స్ట్రావర్కు చేస్తే ఎక్కువిస్తారు. మా కదీలేదు...చూస్తారేం; పర్సులిత్తియ్యండయ్యా' అనే వాడితగాడు. అలా రెండు చేతులా సంపాదించేవాడు. ఫస్టుకోసం ఎదురుచూసేవాడుకాదు ... అసలీ సీటుల్లో కూర్చున్న వాడెవ్వడూ, నువ్వు తప్ప, ఫస్టుకోసం చూసేవాడుకాదు అట్లాచేసి, అట్లాచూస్తే సీటుకే అప్రదిష్ఠ.. యితగాడికి ముఫ్ఫయ్యోతారీఖుకీ ఫస్టుకీతేడావేలేదు. మరి నువ్వూ వున్నావ్? పైగా అదే సీటుల్లో వుంటున్నావ్? ఏం లాభం? నీ మొహం చూసివ్వాళేం తారీఖో చెప్పొచ్చు. నీజేబు కూడా చూడక్కర్లేదు. యీ బజార్లో వాళ్ళకి కేలండర్లే అక్కర్లేదుట. కేలండర్లమ్మేవాడొస్తే తన్ని బజార్చివర్దాకా తరిమొస్తున్నార్ట, ఎందుకని? నువ్వున్నావ్‌గా! నీ మొహంమీద కేలండరు వేళ్ళాడ్తోంది...కాబట్టి మీ అయిదారొందల్రాంగానే అయిపోయిందనుకోకు. ముందున్నది ముసళ్ళ పండగా, విసుర్ల పండగాను. ముసలివాడి వయ్యేటప్పటికో గూడు కట్టుక్కూర్చుంటె ఎవరి గోడూ లేకుండా పోతుంది. లేకపోతే విసుక్కోటాలూ. విసురు కోటాలూ, కసురు కోటాలూ తప్పవ్....'

'యికపోతే ప్రమోదరావుకి ప్రమోదం కల్గించే పన్లు చెపుతాను విను. ఒక్క డబ్బివ్వటంవే కాదు. లంచంలో వాటా యిస్తే నీ జేబులోంచిచ్చినట్లు కాదుగదా. అందుకని అతగాడి వాటా అతగాడి కిస్తూ నీ జేబులోంచి కూడా కొంచెం రాల్చాలి. ప్రమోదరావు సినిమాలెక్కువగా చూస్తాడు. చూసేవి తెలుగు సినిమాలు కాదు. అట్లా అంటే హిందీ సినిమాల్చూస్తాడని కాదు అసలు యిండియన్ పిక్చర్సేవి చూడ్డు. చూసేవన్నీ అమెరికానుంచొచ్చినయింగ్లీషు పిక్చర్లే. తెలుగు సినిమా చూస్తే అవమానం అంటాడు. ఒక భక్తుడొకసారి—

'ప్రమోదరావుగారూ! తెలుగు సినిమా కొత్తదొకటొచ్చింది. తీసుకెడ్తాను వస్తారా?' అన్నాట్ట ప్రమోదరావు ఫెళ ఫెళా నవ్వి—

'ఏవిటి? తెలుగు సినిమానా?!...యీ జన్మలో కాదు ... లంచాలు మానమన్నా మాన్తాను కానీ తెలుగు సినిమా మాత్రం చూడన్నాడు. 'నిజంగా లంచాలు మానేస్తాననుకొనేరు...ఆ మాట మాటవరసకన్నాను. కానీ తెలుగు సినిమా చూడనన్నదిమాత్రం ఖాయం' అన్నాడు. మళ్ళీ అంతెక్కువగా డబ్బులుంటె యిటివ్వు...తెలుగు సినిమాకి మాత్రం పెట్టకు' అని ఆ డబ్బులాక్కు




కుటికురా
ఆయింట్ మెంట్
మీ చర్మాన్ని గురించి
మంచిశ్రద్ధ వహిస్తుంది

కుటికురా ఆయింట్‌మెంట్ మొటిమలు, సూరేడుకాయలు మరియు పొక్కులను తొలగించేందుకు మీ చర్మంలో చాలా లోతుకు వెడుతుంది. కాలుట, ఒరసిన లేక పొడి చర్మము, కందిన చర్మము, కోసుకొనుట, పురుగు కాట్లు, గజ్జి మొదలైన చర్మ వ్యాధులకు ఉపశమనము కలిగిస్తుంది. బడలిన శరీరాన్ని ఉత్తేజపరచి మృదువుగా నున్నగా వుండేలా వుంచుతుంది.

**కుటికురా ఆయింట్‌మెంట్**

చర్మ రక్షణకు ప్రపంచమంతా ప్రఖ్యాతి పొందింది.




2 సైజులలో
లభిస్తోంది

NAS 110R

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరములనుండి
ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు 17

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5-50.
(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS,
(WAT-7) Beat No. 13, Aligarh.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్

రు. 320/- విలువగల ప్రపంచ ప్రఖ్యాతిగల 'ఎస్కార్ట్' 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్

ట్రాన్సిస్టర్ నెలకు రు 10/- వంతున వాయిదాలపై చెల్లించి పొందండి. ఇండియాలోని ప్రతి పట్టణం & పల్లెలకు పంపెదము. వ్రాయండి.
JAPAN AGENCIES, (AP 10)
Post Box 1194, Delhi-6.

భద్రతకు, రక్షణకు ఫోల్డింగ్ 50 షాట్ల పిస్టల్ లైసెన్సు అక్కర్లేదు. అమెరికన్ మోడల్. దొంగలు, క్రూరమృగాలనుండి రక్షించుకోండి. పిక్నిక్ ప్రయాణములు, నాటకాలకు ఉపయోగకరమైనది. ఆటోమెటిక్ 50 షాట్ల

ఏర్పాటుగలదు తేలికైనది. నిప్పురవ్వలు మిమ్ము అపాయంనుండి రక్షిస్తుంది. జర్మన్ మోడల్ నెం.99 50 షాట్లతో ధర: రు.15.50 వి.పి.పి చార్జీలు రు2.50 తో లైసెన్ రు3-50 అదనం షాట్సు వందకి రు5 మిల్ట్రీ జవాన్లకు ఆఫీసర్లకు ప్రత్యేక తగ్గింపు.
ATLAS CO ( -16)
P. O. Box 1329 Delhi-6

# గురుద్యోగ పర్వం

న్నాట్ట. యితగాడికి యిండియాలో వేపీ పవితిరావు. వాటి పేర్చెబితే 'ఛీ' అంటాడు.

'అయ్యా! విశ్వనాథసత్యనారాయణగారి రచనలు చదివారా? ఎంత గొప్పగా వుంటయ్యో తెల్సా?' అంటే ఏఁవిటో నవ్వుతాడు. 'అయ్యా! అలా నవ్వకండి.. పోనీ ముళ్ళపూడి వెంకట్రఁవణగారి హ్యూమర్ ఎట్టా వుంటుందో తెల్సా?' అంటె మళ్ళీ నవ్వాడు.

'అయ్యా! 'ముళ్ళపూడి' అనంగానే మళ్ళీ మళ్ళీ నవ్వుతున్నారు...మీరు చదివే వుంటారు...అవునా?' అంటె

'నా కవేం తెలియదయ్యా ... అయినా తెలుగులో ... ఒక తెలుగులో ఏఁవిటి? యిండియన్ లాంగ్వేజెస్‌లో ఏం మంచి లిటరేచర్ వుంది? మామ్, మొరేవియా, వుడ్‌హౌస్-వీళ్ళ గురించడగండి' అంటాడు. అతగాడి అలమర్లో వెదికితే ఒక్క తెలుగు పుస్తకం కనిపించదు. అతగాడొకసారెవరో తెలుగు సినిమాకి లాక్కెడితే తప్పు చేసిన వాడిలా తలొంచుకూర్చుని బయటకొచ్చాక 'ఎంత తలొంపుల పన్చేశాను' అని పదే పదే అన్నాట్ట—అలాంటివాడు ప్రమోదరావు. కానీ ఆ మధ్య మనవాళ్ళే వాళ్ళా వీళ్ళా కల్సిక యింగ్లీషు పిక్చర్ తీశార్సూశావ్? దానికి వెళ్ళాట్ట ప్రమోదరావు. కాబట్టి అతగాడు ప్రాముఖ్యం యిచ్చేది భాషకేగానీ, మనుషులకి కాదు; వాళ్ళెట్టా ఏక్టు చేశారని కాదు; 'మరి మనవాళ్ళే వేసిన, తీసిన ఆ సినిమా కెందుకెళ్ళావ్?' అని ఎవరో అడిగితే ఏం మాట్టాళ్ళేదు ప్రమోదరావు ...అతగాడలా ఎందుకున్నాడన్నది మన కనవసరం...అదో బానిసత్వం. యింతకాలం తెల్లవాడికిందున్నాడు. యిప్పుడు వాడి అలవాట్లకిందుంటున్నాడు. అసల్నా అనుమానం యితగాణ్ణి సృష్టించి ఏ అమెరికాలోనో పడేసిరమ్మని బ్రహ్మ చెబితే సేవకులిస్తుకొచ్చి యిండియాలో పడేశారు. ఆ లంచం తీసుకునే గుణం తప్పించి అతగాడికున్నవన్నీ ఫారిన్ లక్షణాలే. కాబట్టే అతగాణ్ణి బాగా మంచిచేసుకోవాలంటె లంచం పక్కెట్టే కాకుండా ఆగా మిగతా వాట్నికూడా చూడాలి...ఆ మధ్య అతగాడి కిందో ఆఫీసరుండేవాడు, ఆఫీసరు కుర్రాడు. ఆ సుభవేళ తక్కినవాళ్ళంతా లంచం పట్టే ప్రమోదరావు కివ్వాలన్చెప్పితే అలాగే చేశాడు. కాని ప్రమోదరావు కింకా ప్రై వాలేదనీ; రాళ్ళేదనీ గుర్రుగా వుంది. అందుకని కుర్రాడు కనిపించినప్పుడల్లా 'ఛర్' మని లేచేవాడు. కుర్రాడి కిదేం అంతుపట్టలేదు. కుర్రవాడిది తెల్లనివన్నీపాలు, నల్లనివన్నీ నీళ్ళు అనుకునే మనస్తత్వం. పాలవాడు రోజూ వుగ్గు గిన్నెడు పాలల్లో గిన్నెడు నీళ్ళు కలిపిపోస్తుంటె కొత్తగా కాపరాని కొచ్చిన పెళ్ళాం లేచి—

'యిదేఁవిటండీ! ... నీళ్ళు పోస్తున్నాడు మనకి వీడు' అంటె

'భలే దానివేలే... నీళ్ళేఁవిటి ... చూడు తెల్లగా వున్నాయి. తెల్లగా వున్నయ్ కనుక పాలే' అనే వాడు. యితగాడు ప్రతి విషయంలోనూ అవతలివాడెంత చెబితే అంతే ననుకునేవాడు. అర్ధరూపాయిచ్చే చోట రూపాయిచ్చి యింటికొచ్చేవాడు.

కొత్తలో పెళ్ళాం 'ఎంతండీ' అంటే 'యింత' అని యిచ్చింది చెప్పేవాడు. కొత్తగా కాపరానికొచ్చిన పెళ్ళాం నవ్వుతూ మెత్తగా చివాట్లుపెట్టి 'యిట్లా అయితే బేరాల భారాన్ని నా కొదిలెయ్యండి' అనేది. అందు కొప్పుకోకుండా ఆ మర్నాట్నుంచి కొనుక్కొచ్చి 'ఎంతయ్యిందండీ?' అని అడిగితే 'ఎంతవుతుందో చెప్పు' అని ఎదురు ప్రశ్న వేసేవాడు. పెళ్ళాం వాళ్ళమ్మమ్మ కాలంలోవున్న ధరలకో అయిదు పైసలు కలిపి చెపితే 'భలేగా కనుక్కున్నావే' అనేవాడు. యింకా పైగా 'యింత కరెక్టుగా ఎలా చెప్పావ్?' అనేవాడు. కానీ అతగాడిచ్చొచ్చింది కరక్టుగా అన్నదానికి కరక్టుగా మూడ్రెట్లుండేది. అలాంటి అమాయకుడు ప్రమోదరావుని నగఁవే అర్థం చేసుకుని మిగతా సగం సంగతొదిలేస్తే ప్రమోదరావతగాణ్ణి పూర్తిగా ముంచేశాడు. కాబట్టే మువ్వీ రెండు విధాలా ప్రమోదరావుని మంచి చేసుకో... ముందుగా లంచం తీసుకోవటం మొదలెట్టు...రేపట్నుంచీ ఆ పన్చెయ్యి' అని లేచి కూర్చున్నాడు ముక్తేశ్వర్రావ్. కూర్చున్న గురుద్యోగి లేచి ముక్తేశ్వర్రావొంక చుర చురా చూసి—

'ఆ మాట చెప్పటానికి సిగ్గుగాలేదూ? లంచం తీసుకోవాల్టా. లంచం...ఛా' అన్నాడు.

ముక్తేశ్వర్రావ్ ఫెళ ఫెళా నవ్వేడు.

'ఎందుకు సిగ్గుగాలేదు?.. దీన్నిగురించి యింతగా చెప్పాల్సొస్తున్నందుకు సిగ్గుగానే వుంది. ఎవడన్నా యిట్టా ఓ ముక్క చెపితే అట్టా అందుకుపోతాడు. మర్నాట్నుంచీ బోల్డు లంచం అందుకుంటాడు. నువ్వే యిట్టా వున్నావ్ ?...నీకో సంగతి చెప్పనా? ప్రమోదరావులాంటి వాళ్ళతో స్నేహం ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకుంటె వృద్ధి కాదు ఒకే లంచం తింటే వృద్ధవుతుంది...

'ఈ లంచం తింటం అనేదేదో పంచ మహాపాతకాల్లో ఒకటిగా అంచనా వేస్తున్నావ్‌లా వుంది. అదేం కాదు. యీ లంచం అనేదొక లాంఛనంగా పూర్వకాలం నించీ వస్తోంది. యీ కలికాలంలో దీనికి మరీ యింత అప్రతిష్టొచ్చి పడింది గానీ, పూర్వకాలంలో లంచం ఎంతిచ్చుకుంటె అంత గొప్ప; ఎంత పుచ్చుకుంటె అంత కీర్తి. 'ఫలానా మహారాజు సామంతరాజు ల్దగ్గర్నించంత పుచ్చుకున్నాడు; వాళ్ళింత యిచ్చుకున్నారు' అని పబ్లిగ్గా చెప్పుకునే వాళ్ళు కాలం మరీ పాడైపోయి యిప్పుడిలా కవర్లల్లోనూ, కాగితాల్లోనూ తీసుకోవాల్సొస్తోంది గాని పూర్వం బ్రహ్మాండంగా పళ్ళాల్లో పెట్టి, ఊరేగించి, నలుగురికీ చూపించి యిచ్చేవాళ్ళు. 'యింత పుచ్చుకున్నాం' అని కొందరు రాళ్ళమీద చెక్కించారు కూడా; ఎందుకంటె ఎంత పుచ్చుకుంటె అంత గొప్ప...'


'దేవుడ్దగ్గరి కెళ్ళినా అంతే చేతు లూపుకుంట్లూ పోకూడదు భక్తున్నా లేకపోయినా శక్తికొద్దీ ఏదో ఒకటి తీసుకెళ్ళాలి లేకపోతే అపచారం. ప్రతి గుళ్ళోనూ 'హుండీ' వుంటోంది. దాన్ని దేవుడికి ముందుగా కాక అంతకు ముందే వుంచుతారు. దాంట్లో వేసినొద్దన్నిపట్టి పుణ్యం వస్తుంది. మనం కూడా అంతే. వాళ్ళ పని చేస్తున్నాం; వాళ్ళ మనీ తీసుకుంటున్నాం. దీంట్లో తప్పేవుంది ? దేవుడేం చేస్తున్నాడో మనం అదే చేస్తున్నాం. దేవుడు చేస్తున్నది తప్పంటావా? తప్పు, అట్టా అనబోకు. పూర్వం శ్రీకృష్ణుడేం చేశాడు ? నీకా సంగతైలీదులే...'శ్రీకృష్ణుడి కింత సిరుంది; నాకొస్తిస్తాడేమో' నని కుచేలుడు వెళ్ళాట్ట. వెళ్ళి 'నా సంగతి నీకు తెల్సుగా? నాకేవన్నా యివ్వు' అన్నాట్ట. శ్రీకృష్ణుడు నవ్వి—

'మరి నాకేం యిస్తావ్? ఏం తెచ్చావ్? ఏది? అదేది' అని కుచేలుడు బట్టలన్నీ వెతకసాగాట్ట .... మనం యింకా నయం జేబులు వెతకటల్లేదు...కుచేలుడు 'నాదగ్గరేంలేదు' అన్నాట్ట. కానీ కుచేలుడి దగ్గర అటుకులున్నయ్. తిరిగెళ్ళేప్పుడు తింటాని కుంటయ్ గదా అని 'ఏం లేవు' అనుంటాడు కుచేలుడు దాంతో కృష్ణుడు 'ఏవీ లేకపోవటవేవిటి ? అవి బయటకు తియ్యి' అని ఆ మూట లాక్కుని తిన్నాట్ట. అలా శ్రీకృష్ణుడు అడుక్కు తింటున్న కుచేలుడి అటుకులు లాక్కుని తింటుంటె తప్పని ఎవరన్నారు ? ఎవ్వరూ అన్లేదు. దీన్నిబట్టి మేం నేర్చుకుందీ, నువ్వు నేర్చుకోందీ, ఏవిటో తెల్సా ? 'ఆఫీసు విషయాల్లో ఎంత స్నేహితుడైనా సరే అంతో యింతో లాక్కుని గాని పని చెయ్యకూడదు. అట్టా చెయ్యకపోతే 'లంచ వీయుల' వంశానికే అగౌరవం.'

'యీ లంచం అనే విధానం ప్రకృతిలోనే వుంది నదేం చేస్తోంది? చిన్న చిన్న వాన చినుకుల్ని పట్టుకుని వాట్నన్నిటినీ తీసుకెళ్ళి సముద్రానికిస్తోంది. చిన్నవాళ్ళని కొట్టి పెద్దవాళ్ళకివ్వటం అనేది ప్రకృతి ధర్మం. అదేపని మనంకూడా చెయ్యాలి యీ ప్రపంచంలో ప్రతి విషయం 'గివ్ అండ్ టేక్' అనే సిద్ధాంతంమీద నడుస్తోంది. అలా నడిస్తేనే మంచిదని బోల్డు మంది చెప్పారు. 'గివ్ అండ్ టేక్' సిద్ధాంతం అంటే ఏవిటో తెల్సా? 'పై వాడికిచ్చుకో, కింది వాడ్దగ్గర్నించి పుచ్చుకో' అనే దీ నర్థం. యీ పరమార్థం గ్రహించు'

'యీ లంచం పుట్టుకగురించి చెపితె అడేలాంటిదో నీ కర్థం అయ్యి దాని మీదున్న అపోహలు, దురభిప్రాయాలూ పోతయ్. జాగ్రత్తగా విను: ... పూర్వ కాలంలోని మనుష్యులు వాళ్ళు చేసేపన్లం డబ్బులు పుచ్చుకునేవాళ్ళు కాదుట. 'మనకి చెయ్యాల్సిన పన్లు ఏదో శేషం వుంటేనే మళ్ళీ మనకి జన్మ యిచ్చి అది తీర్చుకురా జీవుడా అని బ్రహ్మ పంపిస్తున్నాడీ లోకం లోకి. 'మనం చెయ్యాల్సిన ఆ పని చేసేందుకు డబ్బు పుచ్చుకోవటం ఏవిటి?' అని అదో బాధ్యతలా డబ్బుల్లేకుండా చేసే వాళ్ళుట. కానీ ఆ సిస్టమ్‌లో కొందరు పనిచేసేవాళ్ళు కాదు. అందుకని యిన్సెంటివ్ కోసం యీ జీతా లిచ్చేపద్ధతి బ్రహ్మ ప్రవేశపెట్టాడు.

'యిదేవిటి? మన బాధ్యత నిర్వర్తించేందుకు డబ్బు తీసుకోవటవా?' అని ముక్కుమీద వేలేసుకున్నార్ట కొందరు. వాళ్ళంతా నీలాంటివాళ్ళే. నువ్విపుడు లంచం పేర్చెప్పితేనే ఆశ్చర్యపడి కోప్పడి పోటల్లేదూ? అప్పుడు జీతాలు పుచ్చు



కున్నా అలాగే అనుకున్నారు కొందరు. 'వాడు జీతం మింగుతున్నాట్ట' అనేవాళ్లు జీతం తీసుకునేవాణ్ణి చూపించి. జీతాలు పుచ్చుకున్నవాళ్ళని అదోలా చూసేవాళ్ళట. కొంతకాలం జరిగాక ముక్కుమీద వేలు తీసేశారు. జీతాలు పుచ్చుకున్నవాళ్లని వెలి వెయ్యటం మానుకున్నారు. అంతా జీతాలు పుచ్చుకోటం మొదలెట్టారు. 'మనం జీతాలు మింగుతున్నాం...బాగా పనిచెయ్యాల'ని కొంతకాలంవరకూ బాగానే పని చేశారు. కానీ తర్వాత మళ్ళీ పని మందగించింది. బ్రహ్మ ఆలోచించాడు. కానీ ఏ వుపాయం తోచలేదు. అప్పుడు విశ్వామిత్రుడొచ్చి—

'బ్రహ్మ! నీ సృష్టి ఎప్పుడు బాగుండేడ్చింది గనక? ఎప్పుడూ యిలాగే తగలడింది. యీ జీతాలొస్తే వాళ్ళకి యిన్సెంటివ్ వస్తుందనుకున్నావా? నేను 'లంచం' అనేదాన్ని సృష్టిస్తున్నాను దాన్ని ప్రపంచంలో వదిలావంటె అదే యీ ప్రపంచాన్ని నడిపిస్తుంది. నువ్వా పక్కకెళ్ళకుండా ముక్కు మూసుకూర్చున్నా ఫరవాలేదు. అసలు దాన్నిముందే సృష్టిద్దామనుకున్నాను. కానీ నువ్వెక్కడ? యీ జీతాలంటూ సృష్టించావ్. అవేనన్నా సరిగా పనిచేస్తున్నయ్ గనకనా? పనిచెయిస్తున్నయ్ గనకనా?' అని లంచాన్ని సృష్టించాడు యీ లంచం విశ్వామిత్ర సృష్టి. యిది తప్పెంకాదు యీ సృష్టిలో బ్రహ్మ సృష్టి, విశ్వామిత్ర సృష్టి—రెండూ వుండాల్సిందే ... యింకో సంగతి చూడు. బ్రహ్మ తొందరపడి జీతాల్ని సృష్టించాడుగానీ లేకపోతే విశ్వామిత్రుడు ముందే యీ లంచాన్ని సృష్టించుండేవాడు; అప్పుడు లోకంలో జీతాలనేవే వుండేవికావు; మన జీవితాలే యిట్లా వుండేవికావు. అంతేకాదు అప్పుడు 'జీతాలు మింగుతున్నాట్ట' అని అనుకునేవాళ్ళు. కాబట్టి జీతం, లంచం కొంచెం ముందూ వెనకగా రావటంవల్ల యిదంతా జరిగింది. యిదంతా ఎందుకు జరిగింది? బ్రహ్మ తొందరపడటంవల్ల కాదూ? అందుకే 'తొందర పనికిరాదు. దానివల్ల మనపని కాదు' అంటారు. కానీ యిక్కడ తొందరపడింది మనం కాదు బ్రహ్మ పడ్డాడు. పడ్డవాడే దాని

# గురుద్యోగ పర్వం

ఫలితం అనుభవించాలి. అందుకని మనం లంచమే పడ్డాం. యిదేం తప్పు కాదు. జీతాల పద్ధతి మొదటిగా వచ్చినప్పుడు కూడా 'జీతాలు తింటున్నాట్ట' అని అనుకునేవాళ్ళట. తర్వాతట్లా అంటం మానేశారు. యిప్పుడు జీతాలకోసం బహిరంగంగా సమ్మెలుకూడా చేస్తున్నారు. అట్లానే కొన్నాళ్ళు 'అతగాడు లంచం తింటున్నాట్ట' అనుకుని మానేస్తారు. యిప్పుడెవరూ పెద్దగా పట్టించుకోటంల్లా. 'అవును...అతగాడు విశ్వామిత్ర అనుయాయుడు. యిది డెమోక్రసీ. కనీసం రెండు పక్షాలన్నా వుండొద్దూ. ఒకటి జీతాలు




పుచ్చుకునేపక్షం, యింకోటి లంచాలుకూడా పుచ్చుకునే పక్షం' అని అంటున్నారు. కొన్నాళ్ళు పతే యీ యీ ఆఫీసుల్లో లంచం రేట్లు పెంచాలి అని సమ్మెలు కూడా చేస్తారు. కాబట్టి లంచం అవేదొక తప్పు కాదు...' అని ఆగాడు ముక్తేశ్వరావు.

గురుద్యోగి కాస్సేపు ముక్తేశ్వరావు ముఖంలోకి చూశాడు. కాస్సేపాగి—

'అయితే ... అన్నాఫీసుల్లోనూ యిదే పద్ధతా ?' అన్నాడు. ముక్తేశ్వరావు ముందు కొంగి—

'నీకేమన్నా పిచ్చా? యిది ప్రపంచ రీతి; అందులోవున్న మనుష్యుల కుండాల్సిన నీతి ...నీ కొక కథ చెపుతా పట్టు...

పూర్వం ఓ రాజాగారి కేదో జబ్బు చేసింది. కాని వాళ్ళు లేని పోనివన్నీ సృష్టించి 'లంచా లెక్కువగా తింటం వల్లొచ్చిందా జబ్బు' అన్నారు. అయిన వాళ్ళదేం కాదన్నారు. ముందెన్నో మందులు పోశారు. కానీ వ్యాధి ఏం తగ్గలేదు. చివరికి 'లంచం పుచ్చుకోని మనిషొచ్చి రాజాగారి మంచం పక్కన ఓ పది నిమిషాలుంటె అతగాడి జబ్బు నయం అవుతుందని శాస్త్రజ్ఞులు చెప్పారు. రాజా మహామంత్రిని పిల్చి 'మంత్రిగారూ! మీరొచ్చి నా పక్కనో పది నిమిషాలు కూర్చోండి' అన్నాడు. మంత్రిగారు తలొంచుకుని 'రాజాగారూ! పది నిమిషాలేం ఖర్మ ? పది రోజుల్నుంచి యిక్కడే కూర్చున్నాగా?' అన్నాట్ట. రాజభవనంలోని వాళ్ళూ, రాజనగరు వాళ్ళూ రోజూ వచ్చి చూసిపోతూంటారు కాబట్టి వాళ్ళల్లో లంచం తీసుకోని వాడెవరూ లేడని తెల్సిపోయింది. అందుకని రాజ్యంలో చాటింపు వేశారు. యీ చాటింపు విని అందరూ—

'సంజీవి తెమ్మనటంలో అర్థం వుంది కానీ, యిలాంటివాణ్ణి తెమ్మంటె ఎక్కణ్ణుంచి తెస్తాం' అన్నారు ... ఎవ్వరూ రాలేదు. రాజాగారు చచ్చిపోయాడు.' అని ఆగాడు ముక్తేశ్వరావ్.

'అయ్యో, చచ్చిపోయాడా ?' అన్నాడు గురుద్యోగి.

'అవును; చావకేం చేస్తాడు. యిదేమన్నా అంత తేలిక విషయమా? నువ్వప్పటికి పుట్టలేదాయిరి...కాబట్టి ఓ గురుద్యోగీ! యీ కథ యీనాడూ జరుగుతున్నదే. యీ ప్రపంచంలో లంచం పుచ్చుకోనివాడూ, యిచ్చుకోనివాడూ లేడు. కనీసం ఓ పండన్నా లంచంగా పుచ్చుకుని, ఓ పావలా ఏ ఆఫీసు ప్యూన్‌కో యిచ్చుకొమంటాడు...కాబట్టి నువ్వు కూడా పుచ్చుకో; ప్రమోదాని కిచ్చుకుని ప్రమాదం తప్పించుకో' అని ఆగాడు ముక్తేశ్వరావ్....

ముక్తేశ్వరావ్ మళ్ళీ మొదలెట్టాడు:

'యింకో సంగతి యీ రోజుల్లో అందరూ లంచం యిచ్చుకోవాల్సొచ్చిందనే వాళ్ళే కానీ వాళ్ళు పుచ్చుకున్నది మాత్రం చెప్పరు. ఆ మాటలు విని నువ్వు ఎవరూ లంచం పుచ్చుకోటల్లేదనుకుంటున్నావ్. ఆ మాటల్లో ఎంత నిజం వుందో యీ కథ వింటె తెలుస్తుంది...'

'రాజుగారు చచ్చిపోయాక యువరాజు సింహాసనానెక్కి 'ఏమిటి? యీ రాజ్యం యింత లంచమయంగా వుందా?' అని రాజ్యంలో వాళ్ళందర్నీ పిలిపించి ఎవరెంత పుచ్చుకున్నదీ, ఎవరెంత యిచ్చుకున్నదీ చీటీలమీద రాసి డబ్బాలో పడెయ్యమన్నాడు. ఆ చీట్లన్నీ చూస్తే అంతా యిచ్చుకున్నట్టే రాశారు గానీ పుచ్చుకున్నట్టు రాయలేదు.. గురుద్యోగీ! నువ్వే చెప్పు. అందరూ లంచం యిచ్చుకున్న వాళ్ళే అయితే లంచం పుచ్చుకున్నవాడెవడు? చెప్పు.. యిప్పుడు కూడా ప్రతివాడూ యిచ్చుకున్నానంటాడు కానీ పుచ్చుకున్న సంగతి చెప్పడు.


కాబట్టి ముందే మేలుకుని దీపంవుండగానే యిల్లు చక్కపెట్టుకో ఉద్యోగం వుండగానే యిల్లు కట్టుకో. యీ ప్రపంచంలోని పరమార్థం నీ అంతట నువ్వే ఏనాటికైనా తెల్సుకుంటావ్. నేర్చుకుంటావ్ కూడాను -నేర్చుకోకేంచేస్తావు? నీ చుట్టూ వున్న ప్రపంచం అలాంటిది. సిగరెట్లు కాల్చేవాళ్ళ మధ్యుంటె సిగరెట్టు కాల్చటం అలవాటవుతుంది తాగే వాళ్ళమధ్యుంటె తాగటం అలవాటవుతుంది. అట్లా అలవాటయితే ఆ తప్పు మనదా? కానే కాదు ... 'కంపెనీ కోసం కాల్చండి' అని ఓ సిగరెట్టిస్తే తాగితే తప్పా? తాగకపోతే తప్పు. అట్లానే 'కంపెనీకోసం కొంచెం లంచం పట్టుకోండి' అంటే పట్టుకోకపోతే చాలా పాపం పైవాడికి కోపం కూడా వొస్తుంది. అలా చెయ్యకపోతే తప్పు. ఒక్కొక్కప్పుడు ముప్పు కూడాను. కాబట్టి నువ్వే ఎప్పటికయినా నేర్చుకుంటావ్. కానీ నే చెప్పేదేవిటంటె కొంచెం తొందరగా నేర్చుకోమని. ఉద్యోగాన్ని పట్టుకునున్నప్పుడే నాలుగు డబ్బులు రాబట్టుకోవాలి చేతులు కాలిం తర్వాత ఆకులు పట్టుకునేం లాభం? అట్లానే వుద్యోగం వూడాక నలుగుర్నీ పట్టుకుని ఏం లాభం?...యింకో సంగతి. యిహనించి పీటిమీద కొన్ని కొత్త నిబంధనలురావచ్చు, యిప్పటికే చూడ్డాదూ? కొన్ని గుళ్ళల్లో హుండీలో డబ్బు లేస్తారని కాబోలు చొక్కా లేసుకుని లోపలికి రానివ్వరు. చొక్కాల్తీసి గుడి బయట పెట్టిస్తారు. అట్లానే ఆఫీసులకి పనికోసం వచ్చే వాళ్ళ మనీ పర్సులూ, చొక్కాలూ తీసి గేటుదగ్గరే పెట్టిలోపలికి వెళ్ళాలనే నిబంధన వొచ్చిందనుకో! అప్పుడు నీకు లంచం తీసుకోవాలనే సద్బుద్ధి పుట్టినా డబ్బు మాత్రం పుట్టదు. జాగ్రత్తపడు అందుకే తొందరగా మేలుకో, ఆ సీట్లో కూర్చుని యిష్ట రాజ్యంగా ఏలుకో, యీ బీదరికాన్నుంచి కోలుకో. యింకో విషయం. ప్రపంచంలో లంచం తీసుకోనివాడు లేడని యిది వరకే చెప్పాను. ఎవడన్నా వున్నాడూ అంటే వాడికా లంచంపట్టే అవకాశం లేదనే లెక్క. అవకాశంలేనివాడు 'తీసుకోకపోతేవాడు నిష్కంగావున్నట్టు లెక్కకాదు. బలహీనుడి అహింసావాదం లాంటిది... అందుకని తొందరగా వెళ్ళి లంచాలు పుచ్చుకో. లే' అని గురుద్యోగి రెక్క పుచ్చుకుని లేవ దీశాడు ముక్తేశ్వర్రావు,

అలా రెక్కపుచ్చుక లేపుతుంటె గురుద్యోగి విదిలించుకోలేదు, అట్లాగని ముక్తేశ్వర్రావుని కౌగిలించుకోనూ లేదు, తటస్థంగా వున్నాడు. మంచికీ, చెడుకీ తటస్థం ఏమిటి? తటస్థంగా వున్నాడంటె చెడువేపుకి మొగ్గుతున్నట్టే లెక్క అని అనుకున్న ముక్తేశ్వర్రావు సంతోషించాడు:. గురుద్యోగి రెక్క విదుల్చుకోకుండా—

'మనం యిక్కడ తప్పించుకున్నా పైనున్న దేవుడు మనల్ని క్షమిస్తాడా?... నరకానికి పోవూ?' అన్నాడు.

ముక్తేశ్వర్రావ్ యథాప్రకారం ఫెళ ఫెళా నవ్వాడు, గురుద్యోగీ ప్రశ్న అడగంగానే ముక్తేశ్వర్రావుకి వుత్సాహం వొచ్చింది. యిక్కడి గొడవల్లోదిలేసి ఎక్కడోవున్న దాన్సంగతడుగుతున్నాడంటె అదేదో వూరికే లాంఛనంగా అడిగాడనే అర్థం. అదేం పెద్ద పట్టింపుగాదని తెల్సు, అయినా ఆ మాత్రం అనుమానం మాత్రం ఎందుకుంచాలని ముక్తేశ్వర్రావు మొదలెట్టాడు.

'గురుద్యోగీ! ... ఆ లోకం అంటూ ఒకటున్నదని నమ్ముతున్నావా? నరకం స్వర్గం అవి ఎక్కడో లేవు యిక్కడే వున్నయ్. లంచాలు పట్టలేక నీలాటి వాళ్ళను భవిస్తున్నారే ... ఆ బాధే నరకం. ప్రమోదరావులాంటి వాళ్ళు గడిపే జీవితమే స్వర్గం...వప్పుకోవా? సరే, నువ్వాలోచించినట్లే స్వర్గ నరకాలున్నయ్యనుకుందాం. అనుకోవటం ఏమిటిలే; వున్నయ్. మరయితే జీతాలు పుచ్చుకున్నవాళ్ళు స్వర్గానికెడితే, లంచాలు పుచ్చుకున్న



దర్బార్ చాంద్ (కుంకుం) & కాజల్ తయారు చేయువారు
రాంబీర్ కంపెనీ, బొంబాయి-4 (ఇండియా)

వాళ్లెక్కడ కెళ్లాలి!?...ఆఁ. యిప్పుడే గుర్తొచ్చింది నాకు. స్వర్గంవుంది; ఒక స్వర్గంకాదు; రెండు స్వర్గాలున్నాయ్; జీతాలు పుచ్చుకునేవాళ్లకొక స్వర్గం; లంచాలుకూడా పుచ్చుకునేవాళ్ల కింకొక స్వర్గం. అవి రెండున్నమాటేకానీ, సదుపాయాలూ, సౌకర్యాలు విషయంలో ఆ రెండిటికీ భేదంలేదు రైళ్లలోని ఫస్టుక్లాసుకీ, థర్డుక్లాసుకీ వున్నంత భేదం వుందనుకోకు ఆ భేదం స్వర్గానికీ, నరకానికీవుంది. అసలి రెండో స్వర్గం కథేవిటో చెపుతాను విను:'

'మొదటిగా లంచం పుచ్చుకున్న పెద్దమనిషి చచ్చి స్వర్గానికెళ్లాట్ట. స్వర్గం దగ్గిర కాపలావాళ్లు లోపలికి రానివ్వలేదుట. వాళ్లు వెళ్లొద్దంటుంటె ఆయన ఓనవ్వు నవ్వి 'అదా సంగతి... నాకు తెల్సులే' అని వాళ్లచేతిలో రెండు రూపాయలు పెట్టి లోపలి కెడ్తుంటె వాళ్లారూపాయలు పారేసి ఆయన్ని పట్టుకుని 'వెళ్లకూడదు...నువ్వు లంచం పుచ్చుకున్నావ్' అన్నారు. అంటె యితగాడు విన్లేదు.

'అవును...లంచం మింగాను. తప్పా?' అన్నాట్ట. అతగాడికి లోపలి కెళ్లగూడ్దని చెప్పేసరికి కాకుండా చెప్పటానికే బ్రహ్మదేవుడు దిగొచ్చాడు. దిగొచ్చి—

'నాయనా! విశ్వామిత్ర అనుయాయుడా! నీకు దీంట్లో ప్రవేశంలేదు. యిది జీతం ఒక్కటే మాత్రం తీసుకున్నవాళ్లకేగాని, జీతం బత్తెం తీసుకున్న నీలాటివాళ్లక్కాదు' అని 'ఛీ' అని ఓ తన్నుతన్నాడు

# గుమాస్తోద్యోగ పర్వం

అతగాడు క్రిందపడిపోతూ 'హా! విశ్వామిత్రా!' అని ఓ పొలికేక పెట్టాడు. ఒకూరి పొలిమేరకి దూరంగా తపస్సు చేసుకుంటున్న విశ్వామిత్రుడ్నాపి, జరిగిందంతా గ్రహించి—

'వత్సా! లంచం తీసుకున్నాడని ఆ స్వర్గంలోకి రానివ్వలేదూ కదూ? బ్రహ్మ. నీకేం తక్కువయింది? లక్షణంగా అక్కడే వుండు' అని అతగాణ్ణక్కడే నిలబెట్టి అతగాడి చుట్టూ 'త్రిశంక స్వర్గం' కట్టించి అతగాణ్ణక్కడ కూర్చోబెట్టాడు. ఆనాటినుంచి లంచం పుచ్చుకున్నవాళ్లు యిక్కడ స్వర్గం అనుభవించి త్రిశంక స్వర్గంవేపుకీ, జీతం మాత్రం పుచ్చుకున్న వాళ్లు యిక్కడ నరకం అనుభవించి అక్కడ స్వర్గానికీ వెడుతున్నారు...

'కాబట్టి రేపట్నుంచే మొదలెట్టు. రేపేవిటి? శుక్రవారం ... యింకేం? దివ్యంగా వుంది. నువ్వు చేసేపని దివ్యదృష్టి వున్నవాడు కూడా కనుక్కోలేడు. యికలే...' అంటూ లేచాడు ముక్తేశ్వరావ్. గురుద్యోగి ఆలోచిస్తూ

'సరే...చూద్దాంలే' అన్నాడు

'చూద్దాం అంటే కాదు. మళ్లీ ఏడెనిమిది నెలల్లోనే వొస్తాను అప్పటికో స్కూటరు నాకు చూపించాలి ఆ తర్వాత మళ్లీ వచ్చేవేళ్టికి కారు కొనాలి; స్కూటరు నా కివ్వాలి తెల్సిందా?' అన్నాడు ముక్తేశ్వర్రావు. అని నవ్వాడు...గురుద్యోగి నవ్వాడు ... ముక్తేశ్వర్రావా పాయంకాలం వెళ్లిపోతూ,

'నీ యిల్లు బంగారంగాను ... వస్తానోయ్' అంటూ వెళ్లిపోయాడు.

గురుద్యోగా రాత్రంతా ఆలోచించాడు. బోల్డు కలలొచ్చినయ్. కలలో సోఫాలు, కుర్చీలు, ఫేన్లు, కార్లు ... ఏవేవేవిటో కనిపించినయ్. లేచిచూస్తే చుట్టూ పాత గోడలూ, పాత మంచాలూ కనిపించినై.

'యిది కలా?!' అనుకున్నాడు.

'కాదు...యిది కలకాకూడదు. యిదే నిజంకావాలి' అని అనుకుంటూ లేచి తొందరగా ఆఫీసు కెళ్లిపోయాడు.

...ఏడాది గడిచింది ఏడాదిలోపలే గురుద్యోగి యింటి ముందొక గేరేజి కట్టించాడు.

'గేరేజి కట్టించారుగానీ కా రెప్పుడు వొచ్చేది?' అంది పెళ్లాం.

గురుద్యోగి విలాసంగా నవ్వుతూ—

'నీరుపోసిన దేవుడు నారుపొయ్యక పోతాడా? గేరేజి కట్టించినవాడు కారియ్యక పోతాడా?...చూద్దాం' అన్నాడు...

...గురుద్యోగి బజార్లో వాళ్లందరూ కేలెండర్లు కొనుక్కున్నారు. యిప్పుడు గురుద్యోగి మొహం చూస్తే ఎప్పుడూ ఫస్టుతారీఖే కనిపిస్తోంది పైగా నిలువు బొట్టు కూడా పెట్టుకుంటున్నాడు. గురుద్యోగింటికి ప్రమోదరావు కారేసుకు వొస్తున్నాడు. 'వచ్చే ఏడు కారు కొనెయ్యవయ్యా' అని గురుద్యోగిని వొత్తిడి చేస్తున్నాడు...గురుద్యోగి కారు కొన్నాడు.

ఓ రోజు కార్లో షికారు కెడ్తూ పక్కనున్న పెళ్లాంతో— 'జీతం-బత్తెం'— రెండిట్లో ఏది లేకపోయినా కష్టమే... అందులో రెండోది లేకపోతే మరీ నష్టం అందుకే మనవాళ్లు జీతం బత్తెంలేనుద్యోగాలు చెయ్యొద్దంటారు' అని నవ్వాడు గురుద్యోగి.

'అవును' అంది పెళ్లాం రవ్వలదుద్దుల్లో పడిన జుట్టు సవరించుకుంటూ.

(ఇంకావుంది)




కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

"మేల్ మాయిల్ మందు"

నల్లరంగు, యెర్రరంగు పొడలు, దద్దుర్లు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు పుండ్లు పుట్టించు రణములు మొదలగు

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

— వివరములకు —

పెద్ద డాక్టర్ కే టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.



# ఉద్యోగ విరమణ
# గురుద్రోహపర్వం

వేళ్ళపల్లి వెంకటలక్ష్మీనారాయణ

౧

విహంగరావు కుర్చీలో పడుకుని పేపర్చదువుతున్నాడు పక్కనేవున్న గదిలో చిన్న పిల్లాడొక డేడుస్తున్నాడు అతగాడు విహంగరావు మనవడు

'ఎవరక్కడ? . వాడలా గోల్చేస్తుంటె పట్టించుకోరేం? . వాడట్టా ఏడుస్తుంటె యిక్కడ కూర్చున్న వాళ్ళకి తోచద్దూ?' అంటూ అరిచి కళ్ళజోడు తీసి సిల్కులాల్చీ చివరల్తో తుడుచాడు విహంగరావు లోపల్నుంచి కోడలుపిల్ల గబాగబావచ్చి మెల్లగా పిల్లాణ్నెత్తుకుని లోపలికెళ్ళింది విహంగరా వయిదేళ్ళ క్రితం గవర్నమెంటు సర్వీసులో రిటరయి, తర్వాత నాలుగేళ్ళేదో ప్రయివేటు కంపెనీలో మేనేజరుగాచేసి, వో ఏడాది క్రితం అదొదిలేసి ప్రస్తుతం ఉద్యోగం ప్రమేయం లేకుండా విశ్రాంతి తీసుకుంటున్నాడు ఉద్యోగం చేసేటప్పుడు అడ్డమైన గడ్డికరచి, కొందర్ని నిజంగానే కరిచి, మరికొందరి పీపులు చరిచి పైకొచ్చాడు. బాగా సంపాదించి ఒక పెద్ద యిల్లూ, వో కారు, నాలు గెకరాల మావిడితోట, యింకేవో పొలాలు కొనుక్కుని యిప్పుడు పేపర్చదువుతూ కూర్చున్నాడు. దానికి తోడితగాడి కొక్కడే కొడుకు. కానీ వాడికి చిన్నప్పట్నించీ దేంట్లోనూ అభిరుచి లేదు బజార్ల వెంట తిరగటం, సినిమాల్చూట్టం అంటె ఎక్కళ్ళేని సరదా ఎట్టాగో వాణ్ణి నెట్టుకెళ్ళి బి ఎ దాకా లాక్కొచ్చాడు వాడు బి ఎ. పరీక్ష్రాసి, దాని ఫలితం రాకముందే వాడి పెళ్ళి చేశాడు కోడలో ఏభై వేల కట్నం తీసుకొచ్చింది బి ఏ పరీక్ష్రాసిన వేసంగిలో పెళ్ళయితే యితగాడు కొడుకు పుట్టిన మూడో ఏటికి బి ఎ అయిందని పించాడు విహంగరావు తన పరపతి నుపయోగించి కొడుకు నా వూళ్ళోనే వున్న వో బ్యాంకులో ప్రొబేషనరీ ఆఫీసరుగా వేయించాడు

కొడుకు ఆఫీసుకు బయల్దేరి వెడుతూ, మెల్లగా తండ్రి దగ్గర కొచ్చి—

'నాన్నా! కారేసుకెళ్ళనా?' అంటే విహంగరావు పేపర్లోంచి తల తియ్యకుండానే—

'వద్దురా నే నివ్వాళ ప్రమోదరా వింటికెళ్ళాలి వాడు చావు బతుకుల మీదున్నాట్ట అందుక నా కారుంచు పై దాకా నడిచి వెడితే రిక్షా ల్దొరుకుతయ్ రిక్షాలో పో నే నీ రిక్షాలు వెతుక్కుంటూ కూర్చోలేను అద్సరే అదేదో కారమ్మకాని కొచ్చిందన్నావ్ దాన్సంగతేవిటయ్యింది?' అన్నాడు

'వాడింకా ఏ విషయం తేల్చి చెప్పడల్లేదు' అన్నాడు కొడుకు నెమ్మదిగా

'నీ మొహం చూస్తే ఎవ్వరూ ఏదీ తేల్చిచెప్పరు కానీ , వాణ్నోకసారి మనింటికి తీసుకురా తేల్చేస్తా నా విషయం' అన్నాడు కొడుకు 'సరే' నంటూ బయట కెళ్ళిపోయాడు

ఆ రోజుల్లో ప్రమోదరావుది, విహంగరావుది ఒకే ఆఫీసుకాదు అయినా యిద్దరూ ఒకరి ప్రతిభ ఒకరు విన్నారు యిద్దరూ అకస్మాత్తుగా ఒకసారి క్లబ్లో కల్సు కున్నారు

'మీ గురించి విన్నాను కానీ యిప్పుడే చూస్తున్నాను యిహనించి తరచు చూసుకుంటూవుందాం' అన్నాడు విహంగరావు

'ఏవిటండోయ్ మా ఆఫీసు పేరుకూడా వస్తున్నారా ఏం కొంప తవ్వి' అన్నాడు ప్రమోదరావు అని నవ్వాడు విహంగరావూ నవ్వాడు ప్రమోదరావుకి కొంపలెత్తియ్యటంతో నిద్దర పట్టదు కొంపల్తవ్వుతాడు మళ్ళీ ప్రమోదరావే మొదలు పెట్టాడు

'మా ఆఫీసులో ఏవన్నా పనుందా మీకు? పనున్నా మీకేం? మీరు పైనుంచే కట్టుకు రాగల్రు పునాది లేకుండా పైనంతా గట్టిగా కడ్తార్టగదా మీరు విన్నాన్లెండి' అన్నాడు ప్రమోదరావు నవ్వుతూ

'దాంట్లో అబద్ధ వేం లేదు లెండి బోల్డు నిజం వుంది అయినా మీరే ముఖాముఖి కనిపిస్తే యింకా ఎందుకు?' అన్నాడు విహంగరావు తను కూడా నవ్వేస్తూ . విహంగరావు మొదలెట్టి—

'యింతకూ ఏం లేదు ... చిన్న విషయమే .... మా ఆఫీసునుంచో వెంటడొస్తోంది దాని తాలూకు విషయాలు మీ ఆఫీసు ద్వారా చేయించాలి' అంటూ చెప్పి, యింకేవేవో మాట్లాడుకున్నారు రెణ్ణెల్లల్లో చెరో పదివేలు మిగుల్చుకున్నారని తర్వాతందరూ చాటుగా అనుకున్నారు యిలా స్నేహితులయ్యా రిద్దరూ

విహంగరావు చావు బతుకుల్లో వున్న ప్రమోదరావుని చూసేందుకు వెళ్లాడు ప్రమోదరావో పెద్ద యిల్లు కట్టుకున్నాడా వూళ్లోనే అతగాడికిద్దరు కొడుకులు పెద్దవాడా వూళ్లోనేవున్న కాలేజీలో లెక్చరర్‌గా వుంటున్నాడు చిన్నవాడు పెద్ద ఆఫీసరయ్యి బొంబాయిలో వుంటున్నాడు బొంబాయికి టెలిగ్రాం యిచ్చారుట కానీ యింకా చిన్న కొడుకు రాలేదు పెద్ద కొడుకుని కూడా తన లైన్లో దింపుదామని ప్రమోదరావు విశ్వప్రయత్నం చేశాడు స్నేహితుడైన విశ్వపతిచేత కూడా చెప్పించాడు కానీ అతగాడికివంటె సరిపళ్లేదు

' సరే వాడి కర్మకి మనం కర్తలమా? . కర్త, కర్మ క్రియలనేవేవో వుంటయ్ గదా!' అని వదిలేశాడు ప్రమోదరావు విహంగరావు వెళ్లేసరికి కళ్లు తెరుచుకు చూస్తున్నాడు ప్రమోదరావు మాట మాత్రం పడిపోయింది బొడ్లో ఏదో మూట కట్టుకున్నాడు ఆ మూట మాత్రం జారిపోకుండా పట్టుకున్నాడు పెద్దకొడుకు సదానందం కాలేజీకి శెలవుపెట్టి దగ్గిరే కూర్చుని తులశాకుతో నీళ్లు నోట్లోపోస్తుంటె గొంతు దిగటం లేదు నోట్లోంచి బయట కొచ్చేస్తున్నయ్ నీళ్లు విహంగరావు వెళ్లి కాస్సేపు చూసి, సదానందాన్ని మాత్రం పక్కనుంచుకుని మిగతా వాళ్లని బయటకెళ్లమని—

'మీ నాయనకీ, నాకూ బోల్డు డబ్బాశ యీ ఆస్తంతా ఆట్లానే సంపాదించాడు నీ గురించే దిగులుగా వుంది యిప్పటికీ దిగులు పడ్తూనేవున్నాడు, అట్నాడు' అని ప్రమోదరావొంక చూపిస్తే ప్రమోదరావు 'అవునన్న'ట్లు తలాడించాడు సదానందం తండ్రి వేపు తిరిగి—

'నాన్నా' నా గురించేం దిగులు పడబోకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ స్కేళ్లు యింప్లిమెంటు చేస్తార్ట వచ్చేఏణ్ణించి' అన్నాడు ప్రమోదరావు మూలిగాడు విహంగరావు ఫెళఫెళా నవ్వబోయి, యిప్పుడలా నవ్వగూడదనుకుని, చిన్నగా నవ్వి—

'ఏంస్కేళ్ళూ, ఏం బద్దలూనోయ్ పైసంపాదన్లేకపోతే యీ స్కేళ్ళూ, బద్దలూ ఏంచేస్తయ్ అందుకే నిన్ను గురించి మీ నాన్నకు దిగులు అద్సరే అంత డబ్బాపేక్ష వున్నవాడికి తులశాకుతో నీళ్లుపోస్తే మింగుతాడా ? అంచాలు మింగేవాడి కిట్లానా పోసేది? వో రూపాయి బిళ్ల తీసి దాని మీదుగా నీళ్లుపొయ్యి' అన్నాడు విహంగరావు సదానందం అలమర దగ్గిర కెళ్లి పర్సులోంచి రూపాయి బిళ్లతీసుకుని దానిమీదుగా తండ్రినోట్లో నీళ్ళు పోశాడు కానీ ప్రమోదరావు మింగలేదు, పైగా వుమ్మేశాడు కిందికి

విహంగరావు కాస్సేపాలోచించాడు. వెంటనే

# గురుద్యోగ పర్వం

తన జేబులోని రూపాయి బిళ్లతీసి దానిమీదుగా ప్రమోదరావు గొంతులో నీళ్ళు పోశాడు ప్రమోదరావు నీళ్లు మింగకుండా కళ్లు చిట్లించి విహంగరావు వంక చూశాడు విహంగరావది గ్రహించి—

'అహ యీ రూపాయి నీ కొడుకు సంపాదించినట్లు సంపాదించింది కాదు మన దార్లో వచ్చిందే మొన్న నెవడో వచ్చి వో పై ఆఫీసరుకి రికమెండేషన్ లెటరు రాయించు కెళ్లాడు, ఆ ఆఫీసరు మనవాడేలే ఆ లెటర్రాసిచ్చి పుచ్చుకున్నానీ డబ్బు' అన్నాడు ప్రమోదరావు సంతోషించి నీళ్లు మింగాడు రెండు రోజులుగా నీళ్లు మింగని వాడు రెండుగ్లాసుల నీళ్లు తాగాడు

'చూశావా? అన్ని అంచాలు పట్టిన వాణ్ణి నా గతెట్లా అయ్యిందో చివరికి అంచం మింగలేకపోయినా అంచం డబ్బుల్తో నీళ్లు మింగుదావంటె ఒక్క రూపాయి గతిలేకుండా పోయింది యిలాంటి అప్రయోజకుడు దొరికాడు' అంటూన్నట్టు సదానందం వేపు కొరకొరా చూశాడు ప్రమోదరావు




వట్టి ఆయాసపడకు ఏంచెప్తాం' చెట్టున పూచిన పువ్వులన్నీ కాయలవుతయ్యా అదృష్టవంతులకి మూడు పువ్వులు పూస్తే ఆరే ఆరు కాయలై జీవితం 'మూడు పువ్వులూ— ఆరు కాయ'ల్లా వుంటుంది లేనివాళ్లకి ఆరుపువ్వులూ మూడు కాయలే వారి అయినా నీకేంలే! అరవై కాయల పెట్టు, అరవై మందిని పట్టే, వందల మందిని కొట్టేతినే నీ చిన్నకొడుకు వున్నాడుగా?' అన్నాడు విహంగరావు

ప్రమోదరావు చిన్న కొడుకు పేరు రంగారావు రంగులు మార్చటంలో సిద్ధహస్తుడు. గోడమీది బల్లిలా రంగులు మారుస్తాడు, గోడమీదిపిల్లిలా చెంగున అటో యిటో, ఎటు వీలుంటె అటు దూకుతాడు. ఆఫీసర్నిబట్టి తన రంగు, తన షర్టురంగు మార్చేస్తాడు, అట్లా మార్చేసి ఫైళ్లని పట్తాడు యిప్పుడు బొంబాయిలో ఏదో కంపెనీలో చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్‌గా వుంటున్నాడు

'వాడే నా కొడుకు .. నా పరువు నిలబెట్టేవాడు.... మా వంశం కరువు తీర్చేవాడు' అని ప్రమోదరావు మెచ్చుకుంటాడు సదానందాన్ని తిట్టుకుంటాడు సదానందానికో కోరికంటూ లేదు. ఎప్పుడూ సరిపెట్టుకు పోవటమే అతగా డలవాటు. యింట్లో అన్నీ సరిగా లేకపోయినా సరి పెట్టుకు పోతాడు అంతేగానీ, అది తెచ్చుకుని అనుభవిద్దాం అనే జ్ఞానం లేదు సదానందం పెళ్లాంకూడా అప్పుడప్పుడూ మావగార్తో అనేది—

'ఏవిటోనండీ! . యీయన కసలు పై సంపాదన సంపాదిద్దామనే ధ్యాసే లేదు కాలేజీ వాళ్లంతిస్తే, అంత పుచ్చుకు చక్కా వస్తారు ఆయనకి మారన్నా నేర్పరాదు మావగారూ !' అనేది గుమ్మం దగ్గిర నిలబడి

'అమ్మాయ్ నేర్పటం అంత కష్టంకాదు ... పైన సంపాదించే మార్గాలు బోల్డున్నయ్ . వాటినేం మనం సృష్టించక్కర్నేదు, అందుకే ఆదే వంత బ్రహ్మ విద్యకాదు అసలు మన వాడికి కోరికంటూ వుంటేగా? కోరికంటూ వుంటే నా దగ్గిరో కోటి రూపాయాలున్నయ్, నీ మరిది దగ్గిర కూడా దగ్గిర్దగ్గిర అన్ని రూపాయాలూ వున్నయ్ అసలిక్కడ మొదలే లేదుగదా?! .. మొన్నటికి మొన్ననూ అంతే అదేవిట్రా? అలా పీక్కుపోయిన చొక్కా వేసుకెడ్తున్నావ్? కాలేజీలో పిల్లల్సాశారంటె అది కూడా లాక్కుపోతారు . ఏ వయింది? ష్రింకయిందా?' అంటే

'కాదునాన్నా! యీ నెల్లో ఎనిమిది రూపాయిలే మిగిల్నయ్ పది రూపాయలయితేగానీ పూర్తి చొక్కారాదు అందుకని ఎనిమిది రూపాయల్లోనే కుట్టించు కున్నాను, అందుకని కొంచెం పొట్టిదయింది 'కట్ యువర్ కోట్ ఎకార్డింగ్ టు యువర్ క్లాత్' అన్నారుగా అదీగాక పేషననుకుంటార్లే' అంటాడు ఉయిహ వాడంతే నమ్మా! యీ ముసల్తనంలో పిడిదో పెద్ద బెంగయ్యింది నాకు' అని నెత్తిమీద కొట్టుకునే వాడు ప్రమోదరావు

ఎప్పుడన్నా రంగారావచ్చినప్పుడు వదినగారు అతగాడ్తో కూడా చెప్పేది—

'ఏ విటోనయ్యా! మీ అన్నయ్య ధోరణి నాకేం నచ్చలేదు' అంటూ,

'వదినా! వో వన్నెయ్యి అన్నయ్యవనలే అంతంత మాత్రం కోరికలు అందులో యీ మధ్య కథలు కూడా రాస్తున్నాడాయె యీ రచయితలు కసలు కోరికలుండవ్ ఎందుకో తెల్సా ? వీళ్లు కావల్సినవి, కావాలనుకున్నవీ అన్నీ కథల్లో పాత్రల కిచ్చి, 'ఆహా! కోరిక తీరెనుగా యిక కోరికే లేధుగా!' అని పాడుకుంటూ గడుపుతారు అందుకని అన్నయ్యచేత కథ ల్రాయటం మాన్పించు' అని చెప్పి—

'అయినా యింక అన్నయ్యేం మార్తాడుగానీ . యీ వాసుగాణ్ణి నా దగ్గిరకి పంపించు, లేకపోతే వాణ్ణికూడా చెడగొడ్తాడన్నయ్య నేను వీణ్ణో పెద్ద ఆఫీసర్ని చేసి నీ కప్పగిస్తాను' అనే వాడు రంగారావు

'ఏ వో నాయనా చూడుమరి' అనేది వదినగారు అలాంటి చిన్న కొడుకు రంగారా వొచ్చాడు రంగారావుని చూడంగానే ప్రమోదరావు పొంగిపోయాడు మంచం మీంచి లేవబోయాడు, కానీ పడిపోయాడు.

'నాన్నా! లేవకు' అంటూ రంగారావచ్చి ప్రమోద రావుని పట్టుకున్నాడు ప్రమోదరావు రంగా రావు పొట్టమీద, తర్వాత జేబుమీద చెయ్యివేసి—

'బాగా పెరుగుతోందా?' అన్నట్టు కళ్ళు తిప్పాడు

'ఆవ్ బాగానే వుంది మొన్నడ్డాకా పైవాడు పైనొచ్చే వాటిల్లో మూడొంతులిమ్మనే వాడు యిప్పు డదేంలేదు యిద్దరికీ సగం సగం' అన్నాడు రంగారావు ప్రమోదరావు సంతోషంతో మెరిసి పోయాడు కానీ సదానందాన్ని, అతగాడి జేబున్నీ చూడంగానే కన్న కడుపు తరుక్కుపోయింది సదానందం చెయ్యి రంగారావు చేతిలో పెట్టి—

'జాగ్రత్త' అన్నట్టు తలూపి కళ్ళుమూశాడు కానీ చచ్చిపోలేదు ఆ సాయంత్రానికి కన్ను మూశాడు

విహంగరావింటి ఎదురుగా వో పెంకుటిల్లుంది దాంట్లో అయిదేళ్ళనాడు రిటరయిన వెంకట్రావు గారు కొడుకు పంచన చేరి ముందు వసారాలో మంచం వేసు క్కూర్చుంటాడు వెంకట్రావు గారు వెర్రిబాగులవాడు ప్రతిదీ రూల్సు ప్రకారం చెయ్యాలనే యితగాడి తాపత్రయం ఆఫీసులో పన్చేసేటప్పుడు కూడా అట్లానే చేశాడు యిప్పుడు రిటయిరయ్యాక్కూడా అట్లానే చేస్తున్నాడు రేషన్ షాపు కెళ్ళి, షాపుకి ఫర్లాంగు దూరంవరకూ వున్న క్యూలో నిలబడి నాలుగు తడవలు కళ్ళు తిరిగి పడినా, పడి దెబ్బలుతిన్నా మనిషిలో ఏం మార్పు లేదు క్యూలో నిలబడకుండా బియ్యం తేగలిగే నేర్పులేదు పదింటి కెళ్ళినవాడే వంటి గంటకో తిరిగొస్తే కోడలు విసుక్కునేది, అందులోనూ వోర్పు తక్కువ పిల్ల కావటంతో యితగాడి కేనేర్పూ లేదని విసుక్కునేది

'అవును అసలా నేర్పు లేకపోబట్టేగా యిట్లా ఏడుస్తున్నాం అందరం' అనేది యీ మాట యీవిడ రోజుకో నలభై సార్లంటుంది దీనివెన కాలో కథుంది

అవి వెంకట్రావుగారు ఏదో ఒక ఆఫీసులో సూపరింటెండెంటుగావుండే రోజులు 'ఆ ఆఫీసు లోనా వుద్యోగం యింకేం, ఫరవాలేదు' అన్నా రందరూ కానీ వెంకట్రావు గారెప్పుడూ రిక్షా ఎక్కిన పాపాన పోలేదు అంటె రిక్షా ఎక్కటం పాపం అనికాదు పాపం డబ్బుతో రిక్షా ఎక్కలేదు

'ఏవిటండీ! మీ ఆయన ఆ ఆఫీసులో పన్చేస్తూ కూడా మొహం అట్లా పెట్టుకొస్తాడేం ఆ ఆఫీసులో ఫ్యాన్ కూడా కళకళ్లాడుతూ వుంటాట్ట' అనేవాళ్ళు కొందరీయన పెళ్ళాంతో పెళాం ఏవీ మాట్లాడేది కాదు..

వెంకట్రావుగారికి ముగ్గురు పిల్లలు రెండు చేతులతో సంపాయించలేనివాడు కావటం మూలాన ఒంటి రెక్కతోనే వాళ్ళందరికీ కాలేజీ చదువు చెప్పించాడు పెద్ద కొడుక్కి యింటర్మీడియట్ అవంగానే యింజనీరింగ్ సీటొచ్చింది 'అదృష్టం' అన్నారందరూ కానీ వెంకట్రావుగారు చాలా మధన పడ్డాడు 'తను కొడుక్కి యింజనీరింగు చెప్పించ గలడా?' అని ఆలోచించాడు ఎంతో ఆలోచించి చివరికి—

'అబ్బాయ్. యీ చదువులు మనబోటి వాళ్ళ క్కాదురా. మనం ఎప్పుడూ తాహతుకు మించిన పన్లు తల పెట్ట కూడదు తలబెట్టితే ఆ బరువుతో ఎన్నో అవినీతిపన్లు చెయ్యాల్సొస్తుంది అలాటివి మన కొద్దు' అని అతగాణ్ణి బి ఎ చదివించి తరువాత బి యిడి చెప్పించి మాస్టరుగా చేర్పాడు అందుకని కోడలుపిల్ల ఎప్పుడూ అట్లా సాధిస్తూ వుంటుంది కొడుక్కూడా అట్లానే మాట్లాడ్తాడు యింతమందిచేత చివాట్లు తింటూ కూడా వెంకట్రావుగారు ఒక్క ముక్క కూడా మాటాడ్డు ప్రతి మధ్యాహ్నం నిద్ర పట్టక తన సర్టిఫికెట్లు, యింకేవో కాగితాల కట్టలూ ముందేసు క్కూర్చుని చూస్తూ, వారాని కొకసారి తనకి రావాల్సిన పెన్షన్ డబ్బు పంపమని పైవాళ్ళకి వుత్తరాలు రాస్తూ వుంటాడు యీ అయిదేళ్ళ నించీ వారాని కో వుత్తరం రాస్తూనే వున్నాడు. శనివారం నాడుత్తరం రాసి పైవాళ్ళు మనియార్డరో, వుత్తరం రాస్తారని మళ్ళీ శనివారం దాకా కని పెట్టు కూర్చునేవాడు రోజూ పోస్టుమేన్ని పిల్చి 'నాకేదన్న వుత్తరంగానీ, మనియార్డరు గానీ వుందేమో చూడు' అని శుక్రవారందాకా అడిగేవాడు శనివారం వాడొస్తే 'నా కో మని యార్డరుంది చూడు' అంటె వాడు నిజమేనను




కుని ఫది తడవలు వెదికి లేదన్చెప్పి చక్కాపోయే వాడు వెంకట్రావుగారు వాడి వెనకాల పోస్టాఫీసు కెళ్ళి పై వాళ్ళ కింకో వుత్తరం రాసి డబ్బాలో వేసొచ్చేవాడు యిలా ప్రతి శనివారం దాకా దేని కైతే కనిపెట్టు క్కూర్చుంటున్నాడో ఆ పెన్షను యీ అయిదేళ్ళనించీ రాలేదు ఆదివారం వచ్చిందంటే యీయన కేంతోచదు 'పోస్టు వా డివ్వాళ రాడుగదూ' అనుకుంటూ గడిపేవాడు మిగతా రోజుల్లో, పోస్టుమేన్ రావటం కొంచెం ఆలశ్యం అయితే బజారు చివర్దాకా అతగాడి కెదురెళ్ళి, మరీ వచ్చేవాడు అప్పుడప్పుడూ ఆ పోస్టుమేన్ "మీకేం లేవండి. మీ పక్కిళ్ళల్లో యీ రెండూ యిచ్చెయ్యండ"ని మూడుత్తరా లిచ్చేవాడు

పెన్షనొస్తే కళ్ళద్దాలు మార్పించాలని కలలు కనేవాడు ప్రతి మధ్యాహ్నం ఏం తోచక 'వో తెల్ల కాగితం యివ్వరా' అని మనవడ్దగ్గర్నించొక కాగితం తీసుకుని, పెన్షనొచ్చాక ఏ వేం కొనాలో వో లిస్టు తయారొచేసుకునేవాడు రోజురోజుకీ ఆలిస్టు పెరిగి పోయేది కానీ పెన్షన్ మాత్రం ..

వెంకట్రావు గారింటి పక్కనే సర్వేశ్వరావ నొకాయ నుంటున్నాడు. యితగాడు కూడా రిటయిరయ్యింది చిరుద్యోగిగానే. వో ఆరేళ్ళ క్రితం రిటయిరయ్యాడు .. సర్వేశ్వరావుకి సర్వవిద్యలూ వచ్చు. అతగాడు రిటయిరయ్యింది గుమాస్తాగా "రిటయిరయ్యింది దగ్గర్నించీ సర్వేశ్వర్రా వేంచేస్తున్నాడ"ని ఎవరన్నా అడుగుతే నలుగురూ నాలుగు విధాల చెపుతారు ఆయన డాక్టరంటారు కొందరు మరి కొందరు ప్లీడరు గుమాస్తా అంటారు యింకొందరు ఆయన మాస్టరంటారు. యింకొందరు ఆయన మంత్రాలు వేస్తాడంటారు యిట్లా యింకే వేవిటో అంటారు .

సర్వేశ్వరావు పొద్దున్నే అయిదింటికి లేచి స్నానంచేసి వీధి పంపులో మంచి నీళ్ళపట్టి, కాస్సేపు పూజ్జేసుకుని బయట కొస్తాడు బయటికి రాంగానే నలుగు రయిదుగురు పిల్లలెత్తుకు నిలబడి 'పంతులు గారూ! యీడికి కాలు బెణికిందండీ' 'దీనికి కన్ను ఒణికిందండీ' అని 'మంత్రం వెయ్యండి' అంటారు సర్వేశ్వరావు నాలుగు గడ్డిపోచ లీసుకుని వాటితో కాలిమీదో, కంటిమీదో రాసి, రెండు పూట్లా వేడి నీళ్ళతో కాపు పెట్టండి' అని చెప్పి పంపించేస్తాడు ఆ రెండు గడ్డిపోచలు తీసుకెళ్ళి గుడి దగ్గరున్న పూలచెట్టు మొదట్లో వెయ్యమనేవాడు దేవుడికో దండం పెట్టుకు వెళ్ళమని కూడా చెప్పేవాడు వాళ్ళట్టా వో వారం రోజులు తిరిగి 'పంతులు గారి మంత్రానికి తగ్గిపోతోంది' అని వారం అయ్యాక 'తగ్గిపోయింది' అంటారు కూరా, నారా తీసుకొచ్చిచ్చే వాళ్ళు సర్వేశ్వరావు కూర తీసుకుని 'నారయ్యా నారొద్దోయ్ ఆ నారని కొంచెం పేని తాడు తీసుకురా' అంటే నారయ్య ఆ నార నామరూపాల్లేకుండా పేని తాడుగా తీసుకొచ్చేవాడు

సర్వేశ్వరావుకి బతకటం తెల్సు 'కోటివిద్యలు కూటికొరకే' అన్న సామెతని బాగా అర్థం చేసుకుని కూటికి కోటి విద్యలు కావలెను అని భాష్యం చెప్పుకున్నాడు అందుకే సర్వేశ్వరావు సర్వవిధాలా సంపాదించాలని చూస్తాడు అట్లా పొద్దున్నే అందరికీ 'మంత్రం' వేసి పంపించేసి కాసిని మజ్జిగ తాగి వూరుమీద పడ్తాడు యితగాడు ధర్మామీటరు లేని వాళ్ళందరికీ డాక్టరు సర్వేశ్వరావుని చూడంగానే 'డాక్టరు గారొచ్చా'రంటూ మంచం తీసుకొచ్చి బయట పడేస్తారు సర్వేశ్వరావు మంచం మీద కూర్చుని జేబులోంచొక చిన్న పెట్టె తీస్తాడు ఆ పెట్టె రిస్టువాచీ పెట్టుకునేది కానీ అందులో వున్నది రిస్టువాచీ కాదు ఆ పెట్టె లోంచొక చిన్న తగరం చుట్ట తీసి చుట్టూ వున్న తగరం తీస్తాడు చుట్టూ వున్న వాళ్ళంతో ఆసక్తితోనూ, ఆశతోనూ చూస్తూ వుంటారు తగరం తీశాక యింకో తెల్లకాగితం చుట్ట బయట పడ్తుంది ఆ తెల్ల కాగితాన్ని తొలగించి ?? ధర్మామీటర్ని బయటికి తీస్తాడు దాన్ని చూడంగానే రోగి తాలూకు మనుష్యుల మొహాల్లో 'రిలీఫ్' కనిపిస్తుంది రోగిలో మాత్రం ఏం 'రిలీఫ్' కనిపించదు ధర్మామీటరు రోగి నోట్లోంచి తీసి చూస్తూ సర్వేశ్వరావు కొంచెం సంతోషం చూపించి—

'నిన్నటి కంటె కొంచెం తగ్గింది జ్వరం' అంటాడు. 'అట్లానా' అంటారు వాళ్ళు. అంతే గాని 'నిన్నెంత?' అనీ 'యివ్వాళ్ళెంత?'నీ అడగరు తర్వాత ఏవో మాత్రలిచ్చి బయట కొస్తాడు వారం రోజులు నల్లమాత్రలు, మూడ్రోజులు తెల్ల

## 18 క్లూలకు తెలుగు అనువాదం

1 దేశంలో పేదరికం, ఆకలి, శోషణ, అన్యాయం ప్రబలియున్నంత వరకు ప్రజలకు హింసక ఆందోళన / తిరుగుబాటు యందు ఆకర్షణ వుంటుంది

2 కళ/విజ్ఞానం, సత్యానికి తన దూరవు మరియు ఎడతెగని ప్రయాణంలో వివిధ ఉరవడులతో ప్రవహించు నానావిధభూములందుపొంగిపొరలే నదివంటిది

3 కేవలం నిజమైన విశ్వాసం, నిజమైన జ్ఞానం మరియు నిజమైన కర్మ / విచారణయే ఆత్మకు సంపూర్ణ శుద్ధిని కలిగిస్తుంది

4 అధికారశక్తి కోసం పోటీ లోకతంత్రము / సమాజమునకు చెరుపు

5 మానవుని గుణవిశేషం అతనికృత్యం/ఉనికినిబట్టి నిర్ణయించబడగలదనికాని అతనివాక్చాతురినిబట్టికాదు

6 కవితాసంబంధం సత్యంతో కూడియుంటుంది, భావన/ కల్పనయొక్క ప్రతిభ శోభాయమానంవలెనే

7 విజ్ఞానం యొక్క సంబంధం యదార్థ విషయాలతో గూడినది, అవి తాత్వికతలోనివి, ఇతర విషయాలతో సంబంధ రహితమైనవి, మరియు భావనాత్మక / నైతిక విషయవస్తువులతో పూర్తిగా విరహితం కానివి గనుక

8 ఆర్థికసమానత / స్థిరత వ్యక్తిగత స్వతంత్రం మరియు లోకతంత్రం, ఇవన్నియు మానవకోటి యొక్క భావిఅభ్యుదయానికి అత్యంత ముఖ్య ప్రాముఖ్యాంశములు

9 మానవ సేవ అంత సులభసాధ్యం కాదు, ఎందుకనగా మీరు చిత్తస్థిరత / వినమ్రతను అలవర్చుకోకపోయినట్లయితే శుద్ధత మరియు జ్ఞానం సహితం మిమ్మలను పథభ్రష్టులను గావిస్తుంది

10 పరమ సుఖప్రద భావనయొక్క ఉద్బోధన అనుభూతి మరియు ఉపభోగంకోసం వినయం మరియు ఆత్మసమర్పణ అవసరం

11 బాహ్య / మానసిక శాంతి లేనప్పుడు మానవుడు అంతర్ముఖి అయిపోతాడు

12 మన వికాసం హీనమైనందుచేత మరియు మన శ్రద్ధ / బుద్ధి పైపై బూటకమగుటచేతను జనులలో శాంతి సౌహార్ద్రములను నెలకొల్పే యత్నంలో మనం విఫలులమై పోతున్నాం

13 ప్రేరణ / అంతర్జ్ఞానం నిజంగా సాధారణాంశం కాదు దాని ఉనికియే అరుదు, అభివృద్ధి చేయుటసాధ్యం

14 ఏదైనా శృతిగలది/స్వాభావికమైనది మధురం

15 వ్యక్తులు ఏకాంత వాసమున పనిచేయ గలరు, కాని పూర్తిగా సమాజం కేవలం సమగ్రతలో స్థిరమైన / ఆధ్యాత్మికమైన జీవన సందర్భంలో యోచించగలరు

16 కళాకారుని సృజనాత్మక కృతిని దాని వ్యక్తిత్వ / దర్శన లేక జీవన సంబంధమైన దృష్టి నుండి వేరుపరచడం తప్పు

17 సాధారణ మరియు తరుచుపైకి కనిపించే అర్థ రహిత సంఘటనలలో కవి/యోగి గాఢమైన నీతిసంబంధ సందేశభరితమగు చిహ్నములను చూస్తాడు

18 జాతీయ/ ధార్మిక మతభేద వైషమ్యము లున్ననూ ప్రతి సాంస్కృతికి ప్రాణసారం ఒక్కటే

## No. 33: 18 CLUES

1. People will have an attraction for violent **Agitation / Revolution** so long as there is poverty, hunger, exploitation and injustice in the country
2. **Art / Science** is like a river leaping over a diverse terrain and moving with varying tempo during its long and ceaseless journey to reality
3. Right faith, right knowledge and right **Conduct / Thought** alone will bring about the complete purification of the soul
4. The rivalry for power is the bane of **Democracy / Society.**
5. Man is to be judged by what he **Does / Is** and not by what he professes
6. Poetry deals with truth as coloured by **Emotion / Imagination**
7. Science deals with facts as they are in abstraction, unrelated to other things and altogether devoid of **Emotional / Moral** content
8. Economic **Equality / Stability** and individual liberty and democracy are all values of utmost importance to the future welfare of mankind
9. It is not so easy to serve humanity for even purity and knowledge may lead you astray unless you have acquired **Equanimity / Humility**
10. Humility and self — surrender are essential to the **Evocation / Realization** and enjoyment of blissful feeling
11. When there is no **External / Mental** peace man turns inward
12. It is because our trust is weak, our **Faith / Growth** superficial, that we do not succeed in our attempts to create peace and goodwill among men
13. **Inspiration / Intuition** to be sure is not a common commodity **rare in its existence** it is hardly cultivable
14. Anything **Musical / Natural** is harmonious
15. Individuals can work in solitude, but society as a whole can think of **Normal / Spiritual** life only in plenitude
16. It is wrong to separate the creative work of the artist from his **Personality / Philosophy** or outlook on life
17. In ordinary and often apparently meaningless happenings, the **Poet / Saint** sees symbols full of deep ethical message
18. Despite **Racial / Religious** differences the core of every culture is the same

**గమనిక** పై క్లూలు భారతీయ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తోపాటు లిట్ క్విజ్ నిక్కీలో ప్రచురించబడును

## గురుద్యోగ పర్వం

మాత్రలు యిస్తాడు 'యితగాడిచ్చేతుల్లో నయం కానీ జబ్బంటూ లేదం'టారంతా వీధి వంపుల్దగ్గిర నీళ్ళు పట్టుకుంటూ దీంట్లో నిజమెంతో తెలియదు కానీ ఒకటి మాత్రం నిజం— సర్వేశ్వరావు సీరియస్ జబ్బుల జోలికి పోడు జలుబు, జ్వరం, తలకాయ నొప్పి యిలాంటివే యితగాడ్చూసేది కానీ సర్వేశ్వరావు వో పది రోజులకి జలుబు తగ్గించి—

"నేను ఆపరేషన్లు తప్ప మిగతావన్నీ చేస్తాను. ఈ రేషన్లొచ్చాక బలంపోయి చెయ్యి కొంచెం వణుకుతోంది అందుకని ఆపరేషన్లిప్పుడు చెయ్యటం లేదు" అంటాడు. కానీ యితగాడాపరేషన్లు కాదు గదా, యింజక్షన్లు కూడా చెయ్యలేదని ఆ వీధిలోనే బోర్డు కట్టి 'డిస్పెన్సరీ' అని ఒకటి పెట్టేసిన కృష్ణమూర్తి అంటాడు 'కృష్ణమూర్తి కూడా డాక్టరే! కానీ ఎం బి బి యస్ కాదు యితగాడ్దగ్గిర ధర్మామీటరే కాకుండా, స్టెతస్కోపు కూడా వుంది యింజక్షన్లు కూడా చేస్తానని బోర్డు మీద రాసుకున్నాడు కానీ యితగాడు పెద్ద డాక్టర్లని క్లబ్బులో కల్సుకుని వాళ్లతో మాట్లాడి మర్రోజొచ్చి పేషంటుకు యింజక్షనిస్తాడని ప్రతీతి ప్రతివాడూ అనుకునేమాట యిలాంటి కృష్ణమూర్తి 'సర్వేశ్వరావు కింజక్షన్చెయ్యటమే రాదు స్టెతస్కోపు లేదు' అని చెపుతూవుంటాడు దానికి ప్రతీకారంగా సర్వేశ్వరావు

"యింగ్లీషు మందుల్లో ఏం వుందండీ?! మీకో సంగతి చెప్పనా? మన తెలుగు మందుల్లో తప్ప యింగ్లీషు మందుల్లో జలుబుకి మందే లేదు! ఏ యింగ్లీషు డాక్టర్నైనా జలుబుని తగ్గించమనండి చూద్దాం?!! అట్లా గనక తగ్గిస్తే నా ప్రాక్టీసు వదిలేస్తాను మళ్లీ యీ ధర్మామీటరు ముట్టుకొనే ముట్టుకొను" అనేవాడు అని నవ్వేవాడు పక్క వాళ్లు కూడా నవ్వేవాళ్లు

యిలా పదింటిదాకా వైద్యం చేసి పదిన్నర కల్లా కోర్టు దగ్గిర కెళ్లి ఆ వరండాలో కూర్చుని స్టాంపులూ, అవీ అమ్ముతాడు వో గంట అక్కడమ్మి పన్నెండింటికల్లా తాలుకా ఆఫీసు కొస్తాడు అక్కడ "చలానా" ఫారాలమ్ముతాడు తాలుకా ఆఫీసులో ఎవడన్నా డబ్బు కట్టానికెడితే చలానా ఫారాలివ్వరెందుకనో?! ఏ బ్యాంకులో అన్నా కడితే పూరికెనే యిస్తారు కానీ యీ తాలూకా ఆఫీసులో యివ్వరు "'చలానా ఫారం' ఒకటివ్వండి" అంటె నిద్రపోతున్న క్లర్కు లేచి ఏం మాట్లాడకుండా సర్వేశ్వరావు వేపు చూపిస్తాడు సర్వేశ్వరావయిదు పైసలు పుచ్చుకుని ఒకటిస్తాడు. అతగాణ్ణే అది పూర్తి చెయ్యమంటె పనిమిది పైసలు పుచ్చుకుంటాడు యిలా ఒంటి గంట దాకా అమ్మి యింటి కొచ్చి భోంచేసి మళ్లీ రెండింటికల్లా బయల్దేరి కొన్ని కాఫీ హోటళ్ల కెళ్లి లెక్కలేవో ఎకౌంట్లు రాసి అరింటి కింటి కొస్తాడు. యింటి కొచ్చి స్నానం చేసి మళ్లీ కొందరికి

(63వ పేజీ చూడండి)

# ఉద్యోగ పర్వం

(10-వ పేజీ తరువాయి)

'మంత్రం" వేసి మర్రోజు సాయంత్రం తన కివ్వాలనుంటె— 'రేపొద్దున్నే వచ్చి మంత్రం వేయించుకెళ్ళు..... సాయంత్రం అక్కర్లేదు' అని పంపించేస్తాడు. ఏడవ్వంగానే వో అయిదారుగురు పిల్లలొచ్చి వరండాలో కూర్చుంటారు. వాళ్ళని వచ్చే ఏటికి హైస్కూల్లో చేర్చాల్సిన బాధ్యత సర్వేశ్వర్రావుది. చేర్చుకున్న ప్రతివాడినీ హైస్కూల్లో చేర్చాడు సర్వేశ్వర్రావు. బాగా చదువు చెవుతాడంటూ రందరూ. కొందరు 'అతగా చదువు చెప్పి చేర్పిస్తున్నాడా స్కూళ్ళల్లో? అదేం కాదు. హైస్కూళ్ల వాళ్ళతో చెప్పి చేర్పిస్తున్నాడు' అంటారు. 'ఏవయితే నేం.... మా పిల్లలు స్కూళ్ళల్లో చేరుతున్నారు. మాక్కావల్సిందది' అంటారు పెద్దవాళ్ళు........

యిలాంటి సర్వేశ్వర్రావు వెంకట్రావుగారి కెప్పుడూ సలహా లిస్తూ వుంటాడు: 'వెంకట్రావ్!.. ఆ పెన్షన్ కోసం ఎన్నాళ్లిలా దుర్భాసిస్తావ్? అదే మన్నా వచ్చేదా? చచ్చేదా? దాన్సంగతి మీ మన వడు చూసుకుంటాళ్లెద్దూ!.... దానికోసం కని పెట్టు క్కూర్చుని యిట్లా కోరికల లిస్టు తయారు చేసుకునే బదులు ఏదన్నా నాలుగు రాళ్లొచ్చేపని చెయ్యరాదూ?' అనేవాడు.

'నాకేం వచ్చు సర్వేశ్వర్రావూ!' అనేవాడు వెంకట్రావుగారు.

'ఏఁవీరావూ?!.... కనీసం వైద్యం చెయ్యటం వున్నారాదా?' అనేవాడు సర్వేశ్వర్రావు.... కానీ వెంకట్రావుగారేం చెయ్యడు. అవన్నీ తనకు రావని నమ్మకం. కానీ పెన్షనొస్తుందని మాత్రం నమ్మకం.

పోస్టాఫీసు దార్లో వచారీ కొట్లో ఫాన్ పక్కన కూర్చున్న వరహాల్రావు వెంకట్రావు గార్ని పిల్చాడు. 'ఏం?.... కులాసానా?' అన్నాడు.

'ఏం కులాసాలే' అన్నాడు వెంకట్రావుగారు. వరహాల్రావు నవ్వి—

'యివ్వు డనుకుంటే ఏం లాభం? ఏదో చిన్న వుద్యోగం దొరకంగానే సంబరవడి పోవటం, దాంట్లో చేర్టం..... పోనీ చేరావయ్యా....దాంట్లోనే పై సంపాదన వట్టి నాలుగురాళ్ళు వెనకేసుకోటం లేదు. యిప్పుడ హోరిస్తే ఏం లాభం?... అదిగో అట్పొడు బజార్లో చెట్లన్నిటినించీ ఆకులు తెంపుకుంటూ పోతున్నాడే...... అతగాడి పేరు చలపతి రావు. వుద్యోగంలో ఎవర్నీ పట్టుకోలేదు నీ మాదిరే. పెళ్లాన్ని వంటలకుపయోగిస్తుంది కదా అని మిగతా కొడుకు తీసుకు పోతూ వుంటారు. యితగాడీ వూళ్లో వున్న కొడుకు దగ్గరుందావనుకుంటె కోడలింట్లోకి రానివ్వదు. ఎక్కడో వుడకేసుకుతింటూ చేతులు కాల్చుకుంటున్నాడు. అట్లా చేతులు కాల్చుకుని బయట కొచ్చిట్లా ప్రతిచెట్టు ఆకూ పట్టుకుంటాడు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటె ఏంలాభం చెప్పు?' అన్నాడు వరహాల్రావు..

వరహాల్రావు, వెంకట్రావు చిన్నప్పణ్ణించీ స్నేహితులు. ఎస్సెల్సీ పేసయ్యాక యిద్దరూ వుద్యోగాల కోసం వో ఏడాది తిరిగారు. చివరికి వెంకట్రావు గుమాస్తాగా చేరాడు. కొన్నాళ్లు చూసి వరహాల్రావు యిదేం లాభం లేదనుకుని వో కిళ్లీ కొట్టు పెట్టాడు.

'ఛీ..... యిదేం పనన్నారు కొందరు. అయినా వరహాల్రావేం మాట్లాళ్లేదు...... అట్లా అట్లా వెనకేసి కిళ్లీకొట్టు పక్కనే వో వచారీ కొట్టు పెట్టాడు..... కొన్నాళ్ల తర్వాత దాని పక్కనే హోటలు పెట్టాడు..... యింకొన్నేళ్ళకి ఫ్యాన్సీ షాపు పెట్టాడు. ఆ ప్రాంతంలోనే ఒక డాబా కట్టుకున్నాడు. చుట్టుపక్కలనున్న ఆఫీసర్లందరూ కార్లేసుకొచ్చి కొనుక్కుపోతూ వుంటా రితగాడి కొట్లల్లోంచి........

వరహాల్రావు చెప్పటం మొదలెట్టాడు:

'నేనప్పుడు చెపితే విన్నావూ?.... నువ్వూ వో కిళ్లీ కొట్టు పెట్టుకుంటె యిప్పుడీ పోస్టాఫీస్చుట్టూ తిరగాల్సిన పనుండేది కాదుగా?.....అయినా ఎందు కొచ్చిన చదువులివి?..... పాతికేళ్లదాకా చదువుకోటం.... తర్వాతో అయిదేళ్లు వుద్యోగాల కోసం తిరగటం, పోస్టాఫీస్చుట్టూ తిరగటం..... వుద్యోగం కోసం తిరిగి తిరిగి విసిగిపోయి, దొరికిందిగదా అనుకుని గాలి పీల్చే లోపల రిటయిరవ్వటం.... తర్వాత మళ్లీ పెన్షన్కోసం పోస్టాఫీస్చుట్టూ తిరగటం.... అబ్బెబ్బే.... నిన్ను చూస్తుంటె నాకేమనిపిస్తూ వుంటుందో తెల్సా? మన హిస్టరీ మేష్టారు 'చరిత్ర తిరిగి తిరిగొస్తుందం'టూ చెప్పేవాడు... ఆ సంగతి గుర్తుకొస్తుంది నాకు నిన్ను చూసినప్పుడల్లా. చదువయ్యాక పోస్టుమేన్ చుట్టూ యిట్లానే తిరిగావ్! మళ్లీ రిటయిరయ్యాక్కూడా తిరుగుతున్నావ్..... ప్చ్' అన్నాడు వరహాల్రావు.

'సరే ఏం చేస్తాం?.... నే నట్లా పోస్టాఫీసు కెళ్తొస్తా' నంటూ లేచాడు వెంకట్రావుగారు.

'యిదిగో..... యీ పటిక బెల్లం బుగ్గన పెట్టుకుపో. అసలే ఎండ మండి పోతుంది' అంటూ పటిక బెల్లం ముక్క బయటకుతీశాడు వరహాల్రావు.

'వద్దులే..... యిప్పుడే భోంచేసి బయల్దేరాను'అంటూ నడిచివెళ్లిపోయాడు వెంకట్రావుగారు.

'మనిషి మహా నిక్కచ్చి మనిషి..... చెయ్యి చాచడు. ఆఫీసులో పన్చేసేటప్పుడూ అంతే,. అందుకే యిలా కష్టాలు పడుతున్నాడు. లేకపోతే యీయన తోటి వాళ్లంతా వేలకి వేలు సంపాయించి కాలుమీద కాలేసుకుని కూర్చుంటె యీయన కాళ్లరిగేటట్లు పోస్టాఫీస్చుట్టూ యీ అయిదేళ్లనించీ పెన్షన్కోసం తిరుగుతున్నాడు' అని పక్కనున్న వాడితో అంటున్న వరహాల్రావు మాటలు వెంకట్రావుగారు విన్నాడు. అన్ని కష్టాల్లోనూ ఏఁవిటో కొంచెం సంతోషం వచ్చింది. కాస్సేపు సంతోషించాడు. అదే అతగాడికి మిగిలిన తృప్తి.

....పోస్టుమేన్ సైకిలెక్కి తీసుకుని బయటకొస్తున్నాడు. వెంకట్రావుగారతగాణ్ణి పిల్చి—

'నాకో మనియార్డరుండాలి చూడు'అన్నాడు.

పోస్టుమేన్ కట్టంతా తీసి వెతికి—

'లేదండి' అంటూ సైకిలెక్కి వెళ్లిపోయాడు.

(అయిపోయింది) ●

ఈ 'ఉద్యోగపర్వం'లోని కథలన్నిటినీ వృద్ధులయిన అమ్మకూ,నాన్నకూ అంకితం చేస్తున్నా—

వాళ్ళ చిన్నబ్బాయ్

---

ఆ టలు

# దక్షిణాఫ్రికా బహిష్కరణ

రాబోయే అక్టోబరులో మెక్సికోలో వొలింపిక్స్ ఆటలు జరుగుతాయా లేదా అనే సందేహం తీరిపోయింది.

భారతదేశం పాల్గొనటం కూడా ఖాయం లాగే కనిపిస్తోంది.

అంతర్జాతీయ వొలింపిక్ కమిటీవారు దక్షిణ ఆఫ్రికాని ఆడనివ్వరాదని తీర్మానించారు. అంతకుముందు దక్షిణ ఆఫ్రికాకి పంపిన ఆహ్వానాన్ని రద్దు చెయ్యమని సభ్యులని కోరారు. ఈ ఆహ్వానాన్ని పోయిన ఏడు మూడు వోట్ల మెజారిటీ తీర్పువల్ల ఇచ్చారు. ఇప్పుడు 40 దేశాలు ఈ పిలుపుని రద్దు చెయ్యకపోతే తామూ ఆటలలో పాల్గొనమని చెప్పేశాయి.

దక్షిణఆఫ్రికా జాతివిచక్షణ విధానాలని అవలంబిస్తోంది కాబట్టే ఈ పేచీ వచ్చింది. దక్షిణఆఫ్రికా వారు తమ జట్టులో నల్లవారిని కూడా వేస్తామన్నా లాభం లేకపోయింది.

ఆఫ్రికన్ దేశాలు చాలా, ముఖ్యంగా రష్యా ఈ ఉద్యమానికి నాయకత్వం వహించాయి. భారతదేశం కూడా ఇదే విధానాన్ని అనుసరించింది. అందుకనే వొలింపిక్ సంస్థవారు ఈ ఆహ్వానాన్ని తిరిగి పరిశీలించి, వోటింగు పెట్టి పయిన చెప్పిన నిర్ణయానికి వచ్చారు.

ఇటీవలే జరిగిన డా. మార్టిన్ లూథర్ కింగ్ దారుణ హత్య దక్షిణఆఫ్రికా పేరుని మరింత చెడగొట్టిందనవచ్చు.

రాజకీయాలని ఆటలకి దూరంగా ఉంచాలని నేనే ఇంతకిముందు అన్నాను. అయితే, దక్షిణఆఫ్రికా జాతి—విధానం దారుణంగా ఉంటోంది. అసలు వొలింపిక్ సంస్థ అధికారులు ఆదేశానికి ఆహ్వానాన్ని ఎందుకు ఇచ్చినట్లు? ఇచ్చిన తర్వాత ఎందుకు ఉపసంహరించుకున్నట్లు? ఇదంతా ఎబ్బెట్టుగా ఉంది. దక్షిణఆఫ్రికా దగ్గర 'నల్లవారిని కూడా ఆడనిస్తా'మనిపోమీ తీసుకుంటేపోయేదికదూ?

* * *

భారత జూనియర్ చాంపియన్ (టెన్నిస్) ఆనంద్ అమృతరాజు ఇటీవలే ఎం. సి. సి. టోర్నమెంటులో రెండు బిరుదులు గెలుచుకున్నాడు. సింగిల్స్‌లో బాలసుబ్రమణ్యాన్ని వోడించాడు. అతనితోనే డబుల్స్ ఆడి ఆ బిరుదు గెలుచుకున్నాడు.

మాజీ సినిమా నటి కమలాదేవి ఆడవాళ్ల సింగిల్స్ టయిటిల్ గెలిచింది. లీలారత్నంని వోడించింది.

వెటరన్ డబుల్స్‌లో ఆంధ్రకి చెందిన టి. వీరభద్రరావు, బాబూరావులు గెలిచారు.

• ఇ. సి. ప్రభాకర్ సింగిల్స్‌లో వీరభద్రరావుని వోడించి టయిటిల్ దక్కించుకున్నాడు.

—కె. ఎస్. నరసింహన్